ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

19-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 170 పేజీలు: 12 వెల: 6.50

ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం 2లో

పరీక్ష కేంద్రాల వారీగా నీట్ ఫలితాలు: సుప్రీం కోర్టు 4లో

# ఊళ్లన్నీ చెరువులే



వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోతున్న కారు

**● భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు ● పెదవాగు గేట్లు ఎత్తివేయడంతో ముంపు నీటిలో గ్రామాలు ● హెలికాప్టర్ సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు ● వరద ముంపుతో అన్ని జిల్లాలు అతలాకుతలం ● ప.గోలో ప్రమాదకరస్థితిలో వేలూరుపాడు మండలం ● వరదనీటిలో కొట్టుకుపోయిన కారు, రక్షించిన స్థానికులు ● మరో మూడు రోజులు భారీ వర్ష హెచ్చరికలు**

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు వరదముంపునకు గురయ్యాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం ఆముదాల వలసలో 44.75 మిమీలవర్షపాతం నమోదు అయ్యింది. ఏజెన్సీ ప్రాంతంలో అతిభారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా తెలంగాణలోని అశ్వారావుపేటలోని పెదవాగుకు వరదనీరు పోటెత్తడంతో గేట్లను ఎత్తివేశారు.

మరోపక్క వాగుకు గండి పడటంతో వరదనీరు సమీప గ్రామాలను ముంచెత్తింది. కట్టమైసమ్మ ఆలయానికి సమీపంలో 30 మంది వరద నీటిలో చిక్కుకుపోవడంతో హెలికాప్టర్ సహాయంతో వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. పెద్దవాగు నీరు పశ్చిమగోదావరి జిల్లాలో రెండు మండలాలను ముంచెత్తింది. రోడ్డుపై నుంచి నీరుప్రవహించడంతో జిల్లాలోని వేలూరుపాడు వద్ద కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. కొంతదూరం కొట్టుకుపోయిన కారు చెట్లపొదల్లో ఇరుక్కోవడం గమనించిన స్థానికులు అందులో ఉన్న 5గురిని ప్రాణాలతో రక్షించారు. వేలూరుపాడులోని

>>2



భారీవర్షాలకు ఏలూరు జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు

### పోలవరం పూర్తయ్యేలోగా ఎడమ కాల్వదారా
# ఉత్తరాంధ్రకు నీళ్లు
### - సిఎం చంద్రబాబు



**విజయవాడ, జులై 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం పూర్తయ్యేలోపు ఎడమ కాలువ కింద ఉత్తరాంధ్రలో ఉన్న ఆయకట్టుకు నీరందించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది నుంచి నీళ్ల అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని జలవనరుల శాఖను ఆదేశించినట్లు తెలిపారు. 2025 జూన్ నాటికి యుద్ధప్రాతిపదికన ఇందుకుసంబంధించిన పనులుపూర్తిచేసి ఎత్తిపోతల

>>2



## పట్టాలు తప్పిన రైలు
### ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం
### నలుగురు మృతి, 20 మందికి పైగా తీవ్రగాయాలు

**లక్నో,జులై 18:** చండీగఢ్-డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణీకుల్లో నలుగురు చనిపోయారు. మరో

>>2

# పుంగనూరులో కాల్పులు, ఉద్రిక్తం
### ఎంపి మిధున్‌రెడ్డి వాహనాలపై దాడులు
### రైతులు, కూటమి శ్రేణులు, వైఎస్సార్సీ వర్గాల మధ్య ఘర్షణ

**పుంగనూరు,జులై 18 ప్రభాతవార్త:** రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్పను కలవడానికి రావడంతో గురువారం ఉదయం పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హఠాత్తుగా ఎంపి మిధున్‌రెడ్డి పట్టణంలోనికి రావడంతో గోబ్యాక్ మిధున్‌రెడ్డి అంటూ రైతులు, కూటమి నేతలు నిరసన తెలిపారు. మొత్తానికి మిధున్‌రెడ్డి రాకతో ప్రశాంతంగా ఉన్న పట్టణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

ఈనేపథ్యంలో మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంట్లో ఉన్నట్లు తెలియడంతో ఆందోళనాకారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు, ఊర్లోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ దేశం నాయకులు రెడ్డెప్ప ఇంటి వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో

>>2



తగులబడిన మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం




E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect

MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999. (GAJUWAKA) CALL: 8912599999. (MURALINAGAR) CALL: 8912599999. (SRIKAKULAM) CALL: 8912599999. (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512. (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999. (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000. (ANAKAPALLE) CALL: 8912505000. (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate/rural offer (wherever applicable) on select models/variants and selected states. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st July 2024 or till stocks last. Creative visualization. **The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ***The gearbox image shown is from the Celerio ZXI + AGS variant. Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.



వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోయిన కారునుంచి సురక్షితంగా బయపడిన కుటుంబ సభ్యులు

# ఊళ్లన్నీ చెరువులే

>> మేడేపల్లె, కుమ్మరిగూడెం, ఊటగింపు, అల్లూరినగర్, రామవరం గ్రామాల్లో మోకాలి లోతు నీరు ప్రవహించింది. పశ్చిమ ఏజెన్సీలో విస్తారంగా వర్షాలు కురియడంతో జిల్లలోని అనేక మండలాల్లో వరదనీరు పరవళ్లుతొక్కుతోంది. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలూరుపాడు, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు వరద ముంపుకు గురౌతున్నాయి. జంగారెడ్డిగూడెంలోని పట్టెన్నపాలెం వద్ద జల్లేరు వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీనితో 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుట్టాయిగూడెం మండలం కాపవరం అటవీప్రాంతంలో గ్రామాలను వరదనీరు ముంచెత్తింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి వరదనీరు ప్రవహిస్తోంది. అమ్మవారి విగ్రహాన్ని నడుము వరకు గోదావరకి నీరు తాకింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్ వద్ద గోదావరి నది పోటెత్తింది. ప్రాజెక్ట్ వద్ద క్రమేపీ నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. ప్రాజెక్ట్ స్పిల్ ఎగువ నీటి మట్టం 28,080 మీటర్లు కాగా స్పిల్‌వే దిగువ నీటిమట్టం 18 వేల 230 మీటర్లకు చేరింది. అదేవిధంగా కాపర్ డ్యాం నీటిమట్టం 28 వేల 230 మీటర్లు కాగా 17 వేల 570 మీటర్ల ఎత్తుకు నీరు చేరింది. వరద నేపథ్యంలో రెండు లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. వర్షాల కారణంగా గోదావరి నదిలో చేరిన లక్ష క్యూసెక్కుల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి విడుదల చేశారు. దీనితో గౌతమి గోదారి నదిపాయకు అనుకుని ఉన్న లంక గ్రామాలకు వరద తాకిడి ఎక్కువగా ఉంది. ముమ్మిడి వరం పరిధిలోని పశువులంక, పల్లెవారిపాలెం. గురజాపులంక గ్రామాల భూములు కోతకు గురౌతున్నాయి.

**రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**

అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలకపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

# ఉత్తరాంధ్రకు నీళ్లు

>> పథకాల ద్వారా నీళ్లు ఇవ్వాలనేది తమ ఆలోచనని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉత్తరాంధ్రలో పర్యటించినప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లాలో పోలవరం ఎడమ కాలువ కింద ఉన్న లక్షన్నర ఎకరాల ఆయకట్టుకు వచ్చే ఏడాదికల్లా నీళ్లు అందిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ కింద ఉమ్మడి విశాఖ జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే గోదావరి కుడివైపు పట్టిసీమ ఎత్తిపోతలతో ప్రకాశం బ్యారేజికి ఏటా 80 టిఎంసిలకు పైగా నీళ్లు మళ్లిస్తున్నారు. ఎడమ కాలువ నిర్మాణం పూర్తిచేస్తే ఆ రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా 5000 క్యూసెక్కుల నీళ్లు తీసుకోవచ్చనేది యోచన. పురుషొత్తపట్నం ఎత్తిపోతలతో 2,200 టీఎంసీల నీళ్లు వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంది. ఏలేరు జలాశయం నిండిన తర్వాత పూర్తిస్థాయిలో ఆ నీటిని ఉత్తరాంధ్ర ఆయకట్టుకు మళ్లించవచ్చు. కొంత పుస్కర నీళ్లు తీసుకునే సౌలభ్యమూ ఉంది. పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణానికి ఇంకా ఐదేళ్ల వరకు సమయం పట్టే పరిస్థితిల్లో ముందే ప్రయోజనాలు అందుకనే ప్రణాళికలో భాగంగా ఈ కసరత్తు సాగుతోంది. ఎడమ కాలువలో నీళ్లు ప్రవహించడానికి అవసరమైన పనులేంటి, అందుకు ఎంత ఖర్చవుతుందనేది లెక్కలు తేల్చారు. ప్రస్తుత గుత్తేదారులకు మళ్లీ అవే ధరలకు అప్పగిస్తే రూ.804 కోట్లతో పనులు పూర్తవుతాయని లెక్కించారు. చివరివరకు నీటిని ప్రవహింపజేసే స్థాయిలో ఈ పనులు పూర్తవుతాయి. కొత్త గుత్తేదారులకు అప్పజెబితే రూ.1,199 కోట్లు అవుతుందని లెక్కగట్టారు. తర్వాత మిగిలిన పనులు చేస్తారు. మొత్తం ఎడమ కాలువలో పూర్తిస్థాయిలో మిగిలిన పనులు పూర్తిచేయాలంటే రూ.2,050 కోట్లు ఖర్చవుతుందని తేల్చారు. ఇప్పటికే గోదావరి ఎడమగట్టుపై పుష్కర, పురషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వాటి నుంచి గోదావరి వరద రోజుల్లో రోజుకు 4,900 క్యూసెక్కుల నీళ్లు ఎత్తిపోయొచ్చు వెంటనే పనులు చేపట్టాలన్నది ముఖ్యమంత్రి యోచన. ఈ నేపథ్యంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో వరుస సమావేశాల ఏర్పాటుచేశారు. మూడు రోజుల క్రితం అధికారులతో సమావేశమైన మంత్రి అధికారుల నివేదికతో సంతృప్తి చెందలేదు. మరింత పకడ్బందీగా ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో మంత్రివర్గ భేటీకి ముందు, ఆ తర్వాత జలవనరులశాఖ అధికారులతో రామానాయుడు సమావేశమయ్యారు. ప్లాన్ ఏ, ప్లాన్ బి అనే రెండు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటితో మంత్రి దాదాపు ఏకీభవించినా మరింత సమాచారం కోరారు. ఈ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఆయన సూచనల మేరకు పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



వేలూరుపాడు ప్రాంతంలో వరద నీటిలో మునిగిన గ్రామాలు

# ఏలూరు జిల్లాలో భారీగా వరదలు

## ప్రమాదకర స్థితిలో పెదవాగు

## 15 గ్రామాలకు రాకపోకలు బంద్

## వాగులో చిక్కుకున్న స్కూల్ వ్యాన్, కారు

**ప్రభాతవార్త జులై 18: వేలేరుపాడు, ఏలూరు, కుక్కునూరు:** భారీ వర్షాలతో ఏలూరు జిల్లాలో లోతట్టు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. తెలంగాణ సరిహద్దులోని కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల్లో వాగులు పొంగి కరక ట్టలు తెగిపోతున్నాయి. పెద్దవాగు ప్రమాదకర పరిస్థితికి చేరింది. వాగు గట్టు తెగిపోవడంతో దాదాపు 10 గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. అల్లూరి నగర్ వద్ద ఇండికా కారు కొట్టుకుపో యింది ఇందులో ప్రయాణిస్తున్న రామారావు, లింగవరపు జ్యోతి, జి.సాయికుమారి, ఆమె కుమా రులు కుందన్‌కుమార్, జగదీష్‌కుమార్ సురక్షి తంగా గట్టుకు చేరారు. దీంతో ఈ కుటుంబం ఊపిరితీసుకుంది. బుట్టాయిగూడెం వద్ద వాగుల్లో స్కూల్ బస్సు వరద నీటిలో చిక్కుకుపోయింది గ్రామస్తులు వారిని సురక్షితంగా గట్టుకు చేర్చారు. గుబ్బల మంగమ్మ గుడివద్ద పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందున భక్తులు రావద్దని ఎమ్మెల్యే బాలరాజు విజ్ఞప్తి చేసారు. మేడిపల్లి, గుమ్మడిపల్లి ప్రాంతాల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా వరదనీరు పెరుగుతోంది. తమ్మిలేరు పొంగి ప్రవహించడంతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తమ్మిలేరును పర్యవేక్షించారు. పోలవరం వద్ద వరదనీరు పోటెత్తడంతో అధికారులు అప్రమత్త మయ్యారు. ప్రాజెక్టు వద్ద ఎగువ నుంచి వరద నీరు చేరడంతో ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఎగువ నీటి మట్టం 28.80కి చేరింది. ఎగువ కాఫర్ డ్యాం వద్ద 28.230 మీటర్లు ఉండగా దిగువ కాఫర్ డ్యాంవద్ద 17.570 మీటర్లుకు పెరిగింది. వరద పెరగడంతో సముద్రంలోకి 2లక్షల పైగా క్యూసెక్కుల నీరును దిగువకు వదిలారు.

# పుంగనూరులో కాల్పులు

>> ఎంపి మిధున్‌రెడ్డి వెంట వచ్చిన వైఎస్సార్సీ నాయకులు, అక్కడ గుమికూడిన కూటమి నాయకులు కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. ఈదాడులలో పలువురు రైతులకు, కూటమి నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. టీచర్స్ కాలనీలో మాజీ ఎంపి రెడ్డెప్ప ఉన్న ప్రాంతానికి పెద్దఎత్తున పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడానికి ప్రయత్నించాయి. అయితే, ఈవిషయమై రైతు నాయకులు, కూటమి నాయకులు మాట్లాడుతూ పుంగనూరుకు ఎంపి మిధున్‌రెడ్డి వస్తున్నాడని తెలిసి, గోపిశెట్టిపల్లి వద్ద నిరి ్మస్తున్న ప్రాజెక్టు బాధిత రైతులు తమకు నష్టపరిహారం కోసం ఆయనతో మాట్లాడడానికి ప్రయతి ్నంచామన్నారు. ఈసమయంలో వైఎ స్సార్సీ నాయకులు తమపై రాళ్ళ దాడులు చేశారన్నారు. ఈసందర్భంగా పరస్పరం దాడులు చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీ వాహనాలలో మారణాయుధాలు ఉన్నట్లు గుర్తించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై తీవ్ర దాడులు ప్రారంభమయ్యాయి. తొమ్మిదిమంది వరకు రైతులు కూటమి నాయకులు దాడులకు గురయ్యారు. ఈవిషయాలపై పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ అసలే నాయకు లపై ఆగ్రహంగాఉన్న పుంగనూరులోనికి ఎటువంటి నోటీసు లేకుండా పుంగనూరులోని రావడం వల్లనే ఈ ఉద్రిక్తత ఏర్పడిందని వివరించారు. రైతులు, కూటమి నాయకులు, ప్రజలు వందలాదిగా రెడ్డప్ప ఇంటిని చుట్టుముట్టడంతో లోపల ఉన్న మిధున్ రెడ్డి, ఆయన అనుచరులకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోయింది. ఇరువర్గాల మధ్య జరిగిన దాడులలో పదికిపైగా వాహనాలుధ్వంసమయ్యాయి. మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం తగులబ డింది. ఈ నేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి గన్‌మెన్ రెండు రౌండ్లు గాలి లోకి కాల్పులు జరిపారు. మిధున్‌రెడ్డిపై ఆగ్రహంతో రగిలిపోతున్న వారి సంఖ్య పెరిగిపోవ డంతో వందలాదిగా చేరుకున్న ఆందోళనాకా రులను అదుపుచేయలేకపోలీసులు కూడా చేతులెత్తేశారు. మాజీ ఎంపి ఇంటి నుంచి ఎంపి మిధున్‌రెడ్డి బయటకు వెళ్లడం అసాధ్యం అనుకుం టున్న తరుణంలో జిల్లా కేంద్రంనుంచి హుటా హుటిన అడిషనల్ ఎస్పీ ఆరీఫుల్లా తన బలగంతో రంగంలోనికి దిగారు. ఆయన మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంటిలో ఉన్న ఎంపి మిధున్‌రెడ్డిని సురక్షితంగా తన వాహనంలో తరలించారు.

# మార్కాపురం పోలీస్‌స్టేషన్ రిమాండ్ ఖైదీ పరార్

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్టణం నుండి అనంతపురం తీసుకుకెళుతున్న రిమాండ్ ఖైదీ మార్కాపురం రైల్వే స్టేషన్‌లో తప్పించుకొని పరారయ్యాడు. రైలు ఆగి ఉన్న సమయంలో పోలీసుల కళ్లుకప్పి ఖైదీ పరార్ కావడంతో పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విశాఖపట్టణం నుండి ఓ కేసు విషయంలో రిమాండ్ ఖైదీని అనంతపురం తీసుకెళుతుండగా గురువారం ఉదయం జరిగింది. గుత్తి మండలం పి.కొత్తపల్లికి చెందిన ఖైదీ నరేష్ పలుకేసుల్లో నిందితుడిగా రిమా ండ్‌లో ఉన్నాడు. గంజాయి రవాణాను యధేచ్ఛగా సాగిస్తూ పోలీసుకేసులో చిక్కి కటకటాల్లోకి వెళ్లాడు మార్గ మధ్యంలో మార్కాపురం రైల్వే స్టేషన్‌లో రిమా ండ్ ఖైదీ పరార్‌కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రకాశంజిల్లా పోలీసులతో పాటు గుత్తి పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. పరార్ అయిన నరేష్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738022
2nd Prize Rs.7000/- 29242
3rd Prize Rs.3500/-
03263 11354 27316 31384 54876
57507 60172 72000 87219 94572
4th Prize Rs.200/-
2688 4007 4169 4579 6363
6455 8402 8469 9052 9549
5th Prize Rs.100/-
0364 0469 1030 1424 1608
2936 2998 3005 4717 4759
6th Prize Rs.50/-
0288 2801 4228 6088 7194 9037
0591 2823 4322 6091 7409 9076
0665 2846 4336 6246 7551 9087
0736 2947 4370 6317 7700 9113
0741 3099 4388 6323 7723 9441
1050 3216 4402 6326 8138 9442
1178 3284 4456 6339 8162 9479
1508 3330 4787 6434 8201 9646
1538 3402 4877 6552 8221 9678
1590 3444 4940 6558 8270 9721
1686 3508 4981 6588 8378 9790
1700 3556 5026 6809 8412 9793
1817 3841 5129 6845 8546 9884
1838 3898 5496 7093 8649 9887
2249 3946 5598 7114 8659 9911
2335 3955 5825 7160 8805
2412 4152 5969 7164 8854

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 269038
2nd Prize Rs.7000/- 34089
3rd Prize Rs.3500/-
06253 11491 17301 20303 21420
24180 26202 35720 60626 80071
4th Prize Rs.200/-
1335 2361 3576 4212 6266
6375 6952 7978 8469 8871
5th Prize Rs.100/-
0564 3105 3174 3367 4553
6162 7279 7914 8785 8981
6th Prize Rs.50/-
0007 0955 2733 4538 6148 8156
0101 1090 2783 4650 6176 8193
0133 1163 2894 4784 6409 8585
0187 1180 2952 4851 6467 8934
0200 1243 3359 4939 6480 8952
0223 1306 3386 4950 6539 8976
0338 1638 3387 5010 6587 9021
0435 1718 3436 5135 6649 9405
0464 1776 3624 5192 6729 9440
0466 1924 3669 5213 6826 9729
0569 1981 3942 5215 6918 9827
0682 2222 4007 5274 7319 9848
0728 2595 4146 5310 7337 9966
0742 2619 4318 5411 7370 9975
0779 2663 4361 5718 7429 9978
0895 2667 4409 5979 7561
0920 2669 4532 6065 7643

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738415
2nd Prize Rs.7000/- 00144
3rd Prize Rs.3500/-
08354 22334 30036 37127 39948
45881 48053 51348 82751 84875
4th Prize Rs.200/-
0495 1114 2225 2328 4394
4830 5765 6457 6875 9255
5th Prize Rs.100/-
0435 1938 3224 4271 6458
6754 7076 7099 7943 8684
6th Prize Rs.50/-
0014 1085 3483 5431 7059 8529
0136 1104 3487 5441 7072 8580
0176 1153 3567 5454 7108 8673
0235 1287 3615 5551 7151 8727
0242 1424 3663 5558 7179 8771
0250 1682 3791 5679 7509 8772
0296 1699 3950 5753 7559 8785
0411 1754 4024 5842 7676 8975
0473 1773 4135 6288 7822 8995
0561 1990 4468 6303 7906 9234
0641 2082 4502 6314 7963 9266
0656 2672 4555 6361 8045 9417
0659 2741 4630 6572 8054 9551
0674 3098 4693 6621 8221 9940
0949 3102 4842 6642 8248 9944
1017 3242 5189 6830 8255
1051 3311 5313 6858 8428

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 453243
2nd Prize Rs.7000/- 44841
3rd Prize Rs.3500/-
07947 17922 34799 49415 50110
50865 65981 67994 80229 91290
4th Prize Rs.200/-
1533 3231 3494 5068 5232
5443 5575 5811 7584 9114
5th Prize Rs.100/-
0045 0251 1601 3925 4519
6251 6566 7336 7856 9822
6th Prize Rs.50/-
0062 1515 3755 5118 6583 8148
0149 1540 3774 5144 6658 8232
0228 1631 3809 5230 6793 8299
0274 1676 3902 5255 6879 8593
0347 1801 4036 5390 6935 8730
0428 1803 4133 5412 6944 8754
0430 1963 4149 5417 7088 8894
0545 2304 4171 5592 7172 8986
0643 2368 4286 5736 7244 9185
0705 2384 4367 5801 7309 9358
0798 2393 4385 5912 7372 9544
0925 2527 4427 6003 7693 9701
0983 2586 4554 6259 7708 9784
1133 2643 4655 6285 7735 9885
1219 2716 4692 6293 7903 9939
1333 3313 4853 6315 8039
1337 3471 4944 6332 8075

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 328342
2nd Prize Rs.7000/- 46306
3rd Prize Rs.3500/-
36643 38575 50613 59814 69718
74893 76818 84580 84985 90303
4th Prize Rs.200/-
0748 1917 3626 3645 4158
4324 4863 6383 7200 8505
5th Prize Rs.100/-
0417 0672 2489 3373 4494
5403 7191 8064 8750 9598
6th Prize Rs.50/-
0003 2148 3419 5557 7249 8283
0204 2252 3499 5914 7322 8370
0223 2277 3515 5939 7325 8398
0562 2288 3675 5943 7338 8794
0604 2543 3859 5991 7509 9048
0866 2571 4249 6100 7654 9194
1133 2626 4529 6238 7701 9243
1296 2637 4833 6279 7716 9272
1446 2661 4887 6463 7722 9346
1505 2742 4920 6682 7728 9395
1648 2897 5064 6723 7744 9427
1708 2975 5102 6763 7860 9827
1814 3064 5188 6779 7880 9924
1871 3153 5241 6813 8045 9941
2043 3260 5274 6838 8197 9997
2057 3274 5422 7231 8214
2145 3302 5495 7233 8237

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 751638
2nd Prize Rs.7000/- 64459
3rd Prize Rs.3500/-
03213 18409 26882 39039 45306
48186 53959 57661 89317 98794
4th Prize Rs.200/-
0286 0746 1007 1311 1874
4344 4720 5374 6060 7564
5th Prize Rs.100/-
0993 1464 3140 5176 6608
7793 8013 9006 9384 9966
6th Prize Rs.50/-
0139 1672 3573 5311 6592 7882
0547 1820 3658 5465 6631 7914
0658 1962 3706 5491 6770 8057
0858 2044 3731 5495 6837 8270
0872 2098 3942 5633 6919 8609
0887 2291 3995 5734 6920 8867
0951 2466 4036 5852 7059 8986
0974 2601 4238 5887 7153 9022
1102 2636 4472 5894 7292 9093
1130 2647 4489 5957 7430 9294
1147 3129 4568 5976 7572 9385
1236 3171 4590 5993 7625 9466
1244 3172 4970 6025 7652 9642
1255 3380 5101 6150 7707 9650
1467 3458 5217 6444 7721 9907
1528 3535 5294 6460 7821
1567 3552 5295 6474 7827

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 526319
2nd Prize Rs.7000/- 68432
3rd Prize Rs.3500/-
11456 29941 45009 69583 81955
82907 87392 94680 98160 98687
4th Prize Rs.200/-
0283 0927 2152 3852 4170
5849 6238 7732 8982 9954
5th Prize Rs.100/-
0498 3316 3946 4932 5067
6409 7840 7987 9147 9979
6th Prize Rs.50/-
0136 2014 3386 4668 6763 8869
0195 2032 3477 4831 7212 8965
0333 2121 3611 4941 7229 9148
0726 2156 3780 5078 7441 9150
0880 2271 3813 5106 7857 9179
0899 2369 3880 5286 7900 9200
0905 2443 3936 5331 7998 9215
1141 2572 3945 5630 8020 9353
1288 2651 3954 5759 8080 9360
1352 2727 3963 5965 8106 9446
1520 2814 4019 6146 8313 9517
1620 2835 4157 6148 8458 9767
1636 2879 4338 6194 8468 9812
1650 2989 4381 6251 8528 9927
1766 3163 4465 6331 8593 9983
1811 3249 4522 6376 8695
1914 3289 4559 6544 8768

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 942401
2nd Prize Rs.7000/- 58944
3rd Prize Rs.3500/-
12335 27325 28855 34648 63498
73028 76350 88608 89905 91297
4th Prize Rs.200/-
0364 0955 2199 2616 3475
3506 3762 4764 6046 8035
5th Prize Rs.100/-
1181 2078 4048 5606 6432
6657 6970 7135 8808 9459
6th Prize Rs.50/-
0112 2178 3787 5132 6790 8512
0233 2191 3831 5362 6799 8549
0282 2329 3922 5376 6963 8832
0324 2553 3971 5409 7013 8852
0451 2624 4139 5434 7052 8868
0464 2665 4149 5552 7368 8937
0510 2673 4297 5568 7484 8967
0653 2718 4306 5579 7540 9033
0684 2953 4332 5665 7545 9369
1043 2975 4387 5750 7692 9422
1052 3062 4480 6088 7832 9708
1098 3099 4625 6108 7908 9724
1243 3172 4773 6404 8134 9777
1319 3230 4793 6419 8435 9780
1561 3347 4807 6472 8438 9875
1998 3387 4860 6678 8464
2021 3476 5019 6763 8501

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 218517
2nd Prize Rs.7000/- 75281
3rd Prize Rs.3500/-
29144 31208 31474 42843 53336
64277 64903 75723 86389 97351
4th Prize Rs.200/-
0599 1778 3753 5804 5813
6403 7200 8003 8029 8864
5th Prize Rs.100/-
0413 0537 0777 2040 7774
8577 8632 9005 9333 9821
6th Prize Rs.50/-
0156 1387 3280 4720 6671 8316
0192 1714 3305 4769 6701 8338
0252 1765 3308 4819 6763 8351
0300 1859 3498 5105 6892 8366
0647 2295 3667 5211 7227 8396
0762 2306 3697 5224 7273 8706
0833 2578 3732 5302 7507 8711
0897 2595 3825 5498 7609 9041
0949 2749 3845 5521 7656 9145
1113 2778 3875 5921 7838 9479
1125 2858 3983 5948 8078 9631
1173 2898 4086 6005 8152 9658
1190 3003 4311 6021 8181 9748
1222 3069 4315 6274 8209 9873
1269 3089 4410 6297 8218 9889
1317 3108 4580 6352 8224
1363 3149 4694 6569 8233

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 417115
2nd Prize Rs.7000/- 85147
3rd Prize Rs.3500/-
17728 28220 28545 39894 41334
52485 63489 74877 85942 96477
4th Prize Rs.200/-
0239 0845 1607 1700 2709
3272 5703 8651 8807 9985
5th Prize Rs.100/-
0494 1511 3053 4228 4736
5385 6881 7839 7988 8386
6th Prize Rs.50/-
0053 2249 3483 4846 6327 8604
0084 2334 3522 4935 6403 8669
0098 2379 3576 5058 6414 8881
0113 2386 3586 5094 6424 8977
0495 2475 3670 5107 6428 9151
0500 2682 3699 5299 6537 9175
0786 2703 3712 5314 6538 9211
1007 2711 3816 5416 6588 9218
1239 2795 3953 5504 6714 9239
1324 2797 3956 5621 6723 9471
1328 2812 4146 5645 7018 9589
1422 2840 4225 5935 7108 9715
1453 2875 4421 5944 7303 9790
1527 3036 4442 5989 7829 9795
1596 3095 4667 6011 8275 9888
1850 3106 4751 6256 8486
2158 3336 4771 6316 8566

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:18/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 262740
2nd Prize Rs.1000000/- 866979
3rd Prize Rs.7000/- 33107
4th Prize Rs.3500/-
00593 08381 09054 17458 19206
40742 52666 52826 71067 75372
5th Prize Rs.200/-
1232 1515 1682 1874 2400
3558 4455 4594 5036 5966
6th Prize Rs.100/-
2821 2998 3677 3861 3875
4476 6168 6562 7362 7642
7th Prize Rs.50/-
069 108 260 348 470
534 630 710 886 943
8st Prize Rs.100000/- 262740
9st Prize Rs. 50000/- 62740
10st Prize Rs. 30000/- 2740
11st Prize Rs. 1000/- 740
12st Prize Rs. 100/- 40
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 250651
2nd Prize Rs.1000000/- 443241
3rd Prize Rs.7000/- 01647
4th Prize Rs.3500/-
16040 17240 27068 34566 39038
47429 51468 60989 62716 81950
5th Prize Rs.200/-
0495 0685 0994 2218 3988
4045 4632 4954 5232 6733
6th Prize Rs.100/-
1181 3248 3960 4234 6146
6174 8684 8780 8839 9348
7th Prize Rs.50/-
037 182 219 302 443
563 658 769 865 987
8st Prize Rs.100000/- 250651
9st Prize Rs. 50000/- 50651
10st Prize Rs. 30000/- 0651
11st Prize Rs. 1000/- 651
12st Prize Rs. 100/- 51
13st Prize Rs. 10/- 1

# ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం



**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** అందమైన అనుభూతిని పంచే అనువైన జలపాత ప్రదేశాలు ఆస్ట్రేలియాలో పర్యాటకులను మరింత కనువిందు చేస్తుంటాయి. అందమైన ప్రదేశాలను తిలకించడమే కాకుండా వాటిలో మునగాలన్న ప్రయత్నం చేస్తూ ఎంతో మంది బలౌతున్నారు. కొండల నుండి జాలువారే జలపాతాలు ఆస్వాదిస్తుంటే ఓ తీయటి మధురానుభూతి కలుగుతుంది. ఆస్ట్రేలియా దేశంలోని క్రీన్‌ల్యాండ్ ప్రాంతంలో జరిగిన ఘోర విషాద సంఘటన ఇద్దరు తెలుగు యువకులను బలితీసుకుంది. జలపాతాన్ని ఆస్వాదిస్తునే ముగ్గురు యువకులు జలపాతంలోకి దిగారు. ఒకరిని రక్షించబోయి ఒకరు ఇద్దరు మృత్యువాత పడగా మరొక స్నేహితుడు కొన ఊపిరితో ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ఇద్దరు తెలుగు యువకులు మృత్యువాత సంఘటన విషాధచాయలోకి నెట్టివేసింది. ఇద్దరు యువకులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారిగా ఆస్ట్రేలియా గుర్తించింది. సెలవుదినం కావడంతో ఆస్ట్రేలియాలో ఉన్న క్రీన్‌ల్యా ండ్ తిలకించ వెళ్లి ఆ ఇద్దరు యువకులు మృత్యువాతకు గురైనారు. మృతి చెందిన వారిలో కందుకూరికి చెందిన చైతన్య(35) గుంటూరులో బిటెక్ పూర్తి చేసి ఎంఎస్ కోసం ఆస్ట్రేలియాకువెళ్లారు. చదువు పూర్తి అయిన తరువాత వృత్తిరీత్యా అక్కడే స్థిరపడ్డారు. గుంటూరుకు చెందిన యువతిని వివాహమాడిన చైతన్య అక్కడే ఉద్యోగం చూస్తూ స్థిరపడిపోయారు. చైతన్యతో పాటు బాపట్ల జిల్లాకు చెందిన సూర్యతేజ జలపాతంలో దిగి ప్రమాదంలో చిక్కుకోవడంతో అతనిని కాపాడే ప్రయత్నంలో చైతన్యతో పాటు ఇద్దరు మునిగి కొట్టుకుపోయారు. పోలీసులు హెలి కాప్టర్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ దుర్ఘటన వివరాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

# పట్టాలు తప్పిన రైలు

>> 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం23 కోచ్‌లలో 21 కోచ్‌లు పట్టాలనుంచి తప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. వీటిలో ఐదు ఎసి కోచ్‌లు ఒక జనరల్ కంపార్టుమెంట్, ప్యాంట్రీకార్‌కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈప్రమాదం సంభవించింది. ప్రమాదానికి గలకారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో ఇదే రూటులో వెళుతున్న 11 రైళ్లను బదలాయిం చారు. రెండు రైళ్లను రద్దుచేసారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలలోని చండీగఢ్, డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గం.ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసు కుంది. ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా దాదాపు 20మందికి పైగా గాయపడి నట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగర్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వేస్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలి పారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అలాగే ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రత్యేకమొబైల్ నంబర్లు కూడా ఇచ్చారు. గోండా, లక్నో, మరియాని, సిమాల్‌గురి, టిన్సుకియా, దిబ్రూఘర్ ప్రాంతాల్లో ఈ సహాయ కేంద్రాల్లో నిరంతరం సమాచారం అందిస్తుంటారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. గోండా గోరక్‌పూర్ ప్యాసింజర్ రైలును రద్దుచేసారు. గోండా గోరక్‌పూర్ రెండో ప్యాసింజర్‌సర్వీసు కూడా రద్దయింది. న్యూఢిల్లీ వైశాలి ఎక్స్‌ప్రెస్, సప్త క్రాంతి ఎక్స్‌ప్రెస్, హైరా ఖాగోడామ్‌బాగ్ ఎక్స్‌ప్రెస్, రక్సాల్ ఆనంద్ విహార్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, దర్భంగా న్యూఢిల్లీ బీహార్ సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్, గోరక్‌పూర్ భటిండా గోరక్‌దామ్ ఎక్స్‌ప్రెస్, కటిహార్ అమృత్‌సర్ ఆమ్రపాలి ఎక్స్‌ప్రెస్, జయానగర్ అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్, రక్సాల్ ఆనంద్ విహార్ టెర్మినల్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, గౌహతి జమ్ము తావి అమర్‌నాథ్ ఎక్స్‌ప్రెస్‌ల రూట్లను మార్చి నడిపించారు. ఈ ప్రమాదం కారణంగా ఈరూటులో రైళ్లరాకపోకల్లో విపరీత జాప్యం నెలకొంది. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, తీవ్రస్థాయి గాయాలయిన వారికి 2.5 లక్షలు, స్వల్పగాయాలపాలయినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 19-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.7.42
మూల రా.2.54
వర్జ్యం రా.11.14-12.48, 2) రా.1.21-2.55
దు.ఉ.8.27-9.19, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.9.15-10.05,
సా.6.00-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**వృషభం :** మానసిక ప్రశాంతత పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**తుల :** రుణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది.

**మకరం:** నూతన పరిచయాలు కలుగుతాయి. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**మీనం :** పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-7Pg3exHMNWJQECKT.qxd:19-7Pg3exHMNWJQECKT.qxd 1/1/02 5:52 AM Page 1



# సాగునీటి పనులపై జలవనరుల శాఖ దృష్టి

## మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి అత్యవసర పనులపై జలవనరుల శాఖ దృష్టి సారించిందని ఏపీ జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు తెలిపారు.గత ప్రభుత్వ రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చిచిందన్నారు.ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అనేక నిర్వహణ పనులనూ నిర్లక్ష్యం చేసింది. ఏ ప్రాజెక్టులోనూ గేట్లకు గ్రీజు కూడా పూయని పరిస్థితులు ఉన్నాయి. మంత్రి డాక్టర్ నిమ్మల మీడియాతో మాట్లాడుతూ పట్టిసీమ పథకాన్ని గత ప్రభుత్వం మూలన పెట్టిం దన్నారు. తమ ప్రభుత్వం పట్టిసీమ ద్వారానే డెల్టాకు మంచినీరు.సాగునీరు అందిస్తోం దన్నారు. పోలవరం ప్రాజెక్టు సంబంధించి పనులు ముమ్మరం చేసే దిశలో చర్యలు జరుగుతున్నాయన్నారు.ఇందుకు సంబంధించి విదేశీనిపుణుల నివేదిక రావాల్సి ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వర్షాలు పెరిగి వరదలు రాకముందే, కాలువలకు నీళ్లు వదలక ముందే అత్యవసర పనులు చేయాలని నిర్ణయించారు.అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు ఉన్న అధికారులు ఎవరు,పింఛా ప్రాజెక్టు నిండిపోయి అన్నమయ్యకు అంచనాకు మించి వరద వస్తుంటే ఎందుకు చూస్తూ కూర్చున్నారు. ప్రవాహం ఎప్పుడు వస్తుందో, డ్యాం గేట్లు ఎప్పుడు ఎత్తాలో అధికారులకు తెలుసు కదా, డ్యాం కింద ఇసుక నిల్వలు ఉన్నాయని, పొక్లెయిన్లు, వాహనాలు ఉన్నాయని తెలియదా, గేట్లు ఎత్తకపోవడం వల్ల రెండు ఊళ్లు కొట్టుకుపోయాయి 30 మందికి పైగా చనిపోయారు. బాధ్యతాయుతమైన అధికారులు ఇలా ఉంటే ఎలా అని అనే దిశలో ఆలోచన చేసామన్నారు.జలవనరుల శాఖను ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రకాశం బ్యారేజీకి అది బ్యాలెన్సింగ్ జలాశయం. మొత్తం 45 టీఎంసీల పూర్తిస్థాయి నిల్వఉండాల్సిన ప్రాజెక్టులో 0.5 టీఎంసీలే ఉన్నాయి. రాజకీయాల కోసం నీళ్లను ఇలా ఇష్టమొచ్చినట్లు వాడేయడం తప్పు కాదా, మంచి నీటికి నీళ్లు దాచుకోకుండా ఇలా ఎమ్మెల్యేలు చెప్పారని నీళ్లు ఇచ్చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. వర్షాలు లేకపోవడం వల్ల పులిచింతల ఖాళీ అయిందని అధికారులు సమాధానం చెప్పారు. పట్టిసీమను ఉపయోగించుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అని మంత్రి రామానాయుడు నిలదీశారు. చంద్రబాబు అప్పట్లో ముందుచూపుతో పట్టిసీమ నిర్మించినందున ఇప్పుడు కృష్ణా డెల్టాకు మంచినీళ్లు ఇవ్వగలుగుతున్నామని, లేకపోతే ఎంత దారుణ పరిస్థితులు ఉండేవని ఆయన అధికారులను ప్రశ్నించారు. పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోవడం తదితర అంశాలపై అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.సాగునీటి వ్యవస్థను గాడిలో పెడతామని,పెండింగ్ ప్రాజెక్టులను సీఎం చంద్రబాబుతో చర్చించిన తరువాత ఒక క్రమపద్ధతిలో ఉపయుక్తంలోకి తీసుకుని వస్తామన్నారు.

# ఇంజనీరింగ్ కనీస ఫీజు రూ.3వేలు పెంపు

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:**ఇంజినీరింగ్ కళాశాలలకు కనీస ఫీజును ప్రభుత్వం రూ.43 వేలకు పెంచింది. గత ప్రభుత్వంలో ఫీజులు తగ్గించడంపై యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ గతేడాది జూన్‌లో సిఫారసు చేసిన ఫీజులను అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. కనీస ఫీజు రూ.45 వేలు ఇవ్వాలని యాజమాన్యాలు కోరగా రూ.43 వేలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ నెల 7న కనీస ఫీజు రూ.40 వేలుగా నిర్ణయిస్తూ మొదట ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారమే కౌన్సెలింగ్‌లో కళాశాలల ఫీజులను పెట్టారు. సీట్లు కేటాయించడానికి ఒక రోజు ముందు ప్రభుత్వం కనీసం ఫీజును రూ.43 వేలు చేసేందుకు అంగీకరించడంతో కౌన్సెలింగ్‌లో ఫీజులను ఈ మార్పు చేశారు. సీట్లు పొందిన అభ్యర్థులకు ఇచ్చిన లేఖల్లో కనీస ఫీజు రూ.43 వేలుగా ప్రభుత్వం పేర్కొంది.

# ఎఎన్‌యు ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ గంగాధర్‌రావు నియామకం



**ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయం, జూలై 18,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి నూతన ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కంచర్ల గంగాధరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ మేరకు గురువారం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ జీవో ఆర్‌టి నెంబర్ 122 విడుదల చేశారు.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ప్రొఫెసర్ గంగాధరరావు ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌గా విధులు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్‌లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేసిననేపథ్యంలో ప్రభుత్వం వారి స్థానాల్లో తాత్కాలికంగా పలువురు సీనియర్ ప్రొఫెసర్లను ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్లుగా నియమించింది.ఈ క్రమంలో ఏఎన్యూలో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న గంగాధర్‌రావు ఇక్కడ నియమితులయ్యారు. నూతన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధరరావు 1964లో జన్మించారు.1990నవంబర్ 9వ తేదిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు.2011లో ఆయన "ఎనాలసిస్ అండ్ గేమ్ థీరటికల్ అప్రోచ్ ఆఫ్ టిసిపి ఎస్‌వై ఎన్ ఫ్లూడింగ్ ఫర్ వెబ్ సర్వర్స్" అనే అంశంపై పిహెచ్‌డి పొందారు.

క్లౌడ్ కంప్యూటింగ్, కంప్యూటర్ నెట్‌వర్క్స్,సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్,మిషన్ లెర్నింగ్ వంటి అంశాలపై ఆయన విరివిగా పరిశోధనలు చేశారు.ఇప్పటికే 10మంది ఆయన నుంచి పరిశోధన డిగ్రీలను పొందగా మరో 12మంది పిహెచ్‌డిలు చేస్తున్నారు.అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలోనే శనగల ప్రమీల డిగ్రీ కళాశాల నుంచి బెస్ట్ స్టూడెంట్‌గా అవార్డును పొందారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ

## - చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే కఠినచర్యలు :హోంమంత్రి అనిత



హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,జూలై 18,ప్రభాతవార్త :** ప్రజలు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించకుండా సంయమనం పాటించాలని హోంమంత్రి వంగలపూడి అనిత వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ అర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని,అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని హోంమంత్రి అనిత తెలిపారు. క్రిమినల్స్‌ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణనలోనికి తీసుకునే ప్రసక్తే లేదని,శాంతి భద్రతల పరిరక్షణకోసం కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం లేకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తున్నామని,ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.మహిళా, శిశు సంక్షేమ,విద్యా,పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్‌కు కమిటిని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి అనిత తెలిపారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రాక్షస పాలన కొనసాగుతోంది

- వినుకొండలో పార్టీ యువజన నాయకుడి హత్య కిరాతకం
- వైఎస్సార్సీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని అధికారంలోకి వచ్చిన రోజు నుండే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పుంగనూరులో మాజీ పార్లమెంటు సభ్యుడు రెడ్డప్పను పరామర్శించడానికి పార్లమెంటు సభ్యుడు మిధున్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లగా ఎంపీ, మాజీ ఎంపీలపై టీడీపీ మూకలు దాడి చేయడం హేయమైన చర్యన్నారు. వినుకొండలో పట్టపగలే రోడ్డు మీద వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు రషీద్‌ను అతి కిరాతకంగా చంపడం దారుణమన్నారు. వై ఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రోజూ అనేక దాడులు జరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు కనబడటం లేదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వై.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.

# మండపేటలో భారీవర్షం - విద్యార్థులు, ఉద్యోగుల అవస్థలు

**కోనసీమ జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** మండపేటలో గురువారం ఎడతెరిపి లేని వాన కురిసింది. ఈ భారీవర్షంకు లోతట్టు ప్రాంతాలు, వీధులు జలమయం అయ్యాయి. ముఖ్యంగా గాంధీనగర్, పార్థసారథి నగర్, బిక్కిన అమ్మన్న నగర్, వాటర్ వర్క్స్ ఏరియా, కొండయ్య బిటు, రైతుబజార్, సైదనిపేటలోని కొన్ని వీధులు వర్షంతో నిండిపోయాయి. డ్రైన్లో నీరు వెళ్లకపోవడంతో మురుగునీరు పొంగి రోడ్లు, హైవేలపై ప్రవహించింది. చెత్తాచెదారాలు, ప్లాస్టిక్ కవర్లు అడ్డుపడి నీరు కదల్లేదు. ఇక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరిగ్గా స్కూల్‌కు వెళ్లే సమయంలో జోరున వర్షం కురిసింది. పిల్లలు, వారి తల్లిదండ్రులు వర్షంలో తడిసి ముద్దవుతూ పాఠశాలలకు వెళ్లిన పరిస్థితి కనిపించింది. ఇక ఉద్యోగులు, రోజు వారీ కూలీ పనులకు వెళ్లే వారు సైతం వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొద్దిగా వర్షం తెరిపి ఇచ్చినప్పటికీ గురు, శుక్ర వారాల్లో మండపేటకు భారీ వర్షాలు ముంచెత్తే అవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

# ఇక శ్రీవాణి బ్రేక్ దర్శనాలు పరిమితం !

## - ఆఫ్‌లైన్‌లో ఐదునెలలుగా జారీచేసిన అపరిమితానికి కోత
## - 22నుండి ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా, సంతృప్తికరంగా దర్శనం చేసుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ దాతలైన భక్తులకు కల్పించిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు ఇకపై పరిమితంగానే జారీచేయనుంది. రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే జారీచేసి ఇందులో రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు, తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో కౌంటర్లవద్ద మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన 900 టిక్కెట్లు మాత్రమే జారీ చేయనున్నారు. ఈ పరిమితం గత ఐదునెలల తరువాత యథాథధంగా అమలు చేసేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ప్రతిరోజూ కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. వీరిలో ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ ,ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఇలా శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు భక్తులు పొందుతున్నారు. వీటిలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు కోసం డబ్బున్న ధనవంతులు 10వేల రూపాయలు విరాళాల రూపంలో, 500 రూపాయలు బ్రేక్ దర్శనం టిక్కెట్ కోసం ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో చెల్లిస్తారు. అయితే గత మార్చినెలలో ఎన్నికల కోడ్ అమలుకావడంతో ,రాజ్యాంగపరిధిలోని ప్రముఖుల , ప్రజాప్రతినిధులసిఫార్సు లేఖలపై ఎలాంటి విఐపి బ్రేక్ దర్శనాలు, దర్శనాలు జారీచేయబడలేదు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతితో శ్రీవాణి ట్రస్ట్‌బ్రేక్ దర్శనాలను రోజుకు కేటాయించే వెయ్యి టిక్కెట్లను అపరిమితంగా ఎంతమంది వచ్చినా రోజువారీగా 2వేల టిక్కెట్లు వరకు ప్రముఖులకు జారీచేశారు. గత ఐదునెలలుగా ఈ విధానం అమలైంది. డబ్బున్న ధనవంతులు తిరుమలకు చేరుకుని తమకు ఇష్టమైన సమయంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు పొంది శ్రీవారిని దర్శనం చేసుకుంటూ వచ్చారు. రోజుకు సరాసరి 2,500వేల నుండి 3వేల వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీచేసి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఇప్పుడు తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులసంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటం, సర్వదర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచిఉండటం, విఐపి బ్రేక్ దర్శనాల సమయం పెరుగుతుండటం వంటి కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్లుకోత వేయాలని భావించారు. ఇదివరకు అపరిమితంగా జారీ చేస్తూ వచ్చిన శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లను 22వతేదీ సోమవారం నుండి పరిమితంగా ఆఫ్‌లైన్‌లో రోజుకు తిరుమలలోని జెఇఒ కార్యాలయం, రేణిగుంట విమానాశ్రయంలో మాత్రమే వెయ్యి జారీచేస్తారు. ఈ టిక్కెట్లను కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో అందుబాటులో ఉన్న వరకు భక్తులు పొందే వీలుకలుగుతుంది. ఇక ఆన్‌లైన్‌లో రోజుకు 500 టిక్కెట్లు శ్రీవాణి మూడు నెలలముందుగానే జారీచేస్తున్న విషయం విదితమే. ఇప్పుడు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలను 22వతేదీ నుండి రోజుకు తిరుమలలో 900 టిక్కెట్లు మాత్రమే జారీచేస్తారు.

# రైతుల సంక్షేమానికి చెరువుల స్థిరీకరణ ముఖ్యం

## ఐదేళ్లుగా ఒక్క రూపాయి వెచ్చించలేదా? తెలుగుగంగ సమీక్షల్లో ఎమ్మెల్యే



ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయక ప్రధాన ప్రాంతం ఉమ్మడి చిత్తూరుజిల్లాల్లో అత్యధిక పాడిపంటలు పండించేప్రాంతాలు. ఇక్కడ ఏటా రైతులు ంరెండుమూడు పంటలు పండిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయం చెరువులు, బోర్ల మీద ఆధారపడి సాగుతుందని కాబట్టి రైతుల సంక్షేమానికి చెరువులను స్థిరీకరణ చేయటం ఎంతో ముఖ్యమని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీరాజ్ అతిధి గృహంలోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, తెలుగు గంగ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో అధికారులు అందించిన నివేదికలను పరిశీలించిన శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఐదేళ్ళుగా ఒక్కరూపాయి వెచ్చించిలేదా? అని ప్రశ్నించారు. లేదు అని అధికారులు వివరించారు. అంతేకాక మీడియం ఇరిగేషన్ కు సంబంధించిన ంరెండు ప్రాజెక్టులకు సంబంధించి చేసిన పనులకు బిల్లులుచెల్లించకఎపోవటంతో కాంట్రాక్టర్లు పనులు ఆపేశారని అధికారులు వివరించారు. దాంతో శాసనసభ్యుడు అవాక్కయ్యారు. ఇంత దారుణమా? అని ఆవేదన వ్యక్తం చేసారు.ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించి స్థాయిని ప్రశ్నించారు.ఇక మల్లిమడుగు రిజర్వాయర్ పనులకు సంబంధించి వివరాలు అడిగారు. శ్రీకాళహస్తిని సస్యశ్యామలం చేయటానికి సంబంధించిన వాలగల మంద ప్రాజెక్టుకు సంబంధించి రూ.1.5కోట్లుతో పను చేపట్టారని రూ.50లక్షలు పనులు చేసారని అయితే చెల్లింపుల్లేక పోవవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. ఇక తొండమనాడు చెరువుకు సంబంధించి రూ.3కోట్లతో పనులు చేపట్టారన్నారు. రెండు సంవత్సరాలుగా చెల్లింపుల్లేకపోవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. రూ.1.5 కోట్లు బిల్లులు రావాల్సి ఉందని ఇఇ మదన గోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్వర్ణముఖి ఆనకట్ట వద్ద అభివృద్ధికి సంబంధించి గతంలో జపాన్ నిధులతో రూ.43కోట్లతో ఆధునీకరణకు టెండర్లు పిలిచి ఖరారు చేసారని ఇఇ మదనగోపాల్ ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు.అయితే ఎన్నికల తరువాత ప్రభుత్వం మారటంతో కాంట్రాక్టర్ జాప్యం చేసారని వివరించారు. ప్రస్తుతం పనులు చేపట్టటానికి కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని వివరించారు. మెగా సంస్థ చేపట్టిన మేర్లపాక లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శాసనసభ్యుడు ప్రశ్నించగా రూ.260కోట్ల పనులు వివిధ దశల్లో ఉందని డిఇఇ విజయకుమార్ వివరించారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు ఆరంభం



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు వేడుకగా ఆరంభమయ్యాయి. మూడురోజులు జరిగే ఈ పవిత్రోత్సవాల్లో తొలిరోజు గురువారం పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మ, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో సుగంధద్రవ్యాలతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పవిత్రప్రతిష్ఠచేశారు. ఉత్సవాల్లో తెలిసీ తెలియక అర్చకులు, అధికారులు, భక్తులవల్ల జరిగిన దోషాల నివారణకు, ఆలయ పవిత్రతకు ఈ ఉత్సవాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# తిరుమలకొండపై కుళ్లిన కూరగాయలు, నాసిరకం ఆహారపదార్థాలు

## - బాలాజీభవన్ హోటల్ వంటగది మూసివేత



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** నాసిరకం ఆహారం...నాణ్యత లేని కూరగాయలు, పరిశుభ్రత పాటించని హోటళ్ళు...ఇదీ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై జరుగుతున్న వ్యాపారుల అక్రమాలు. వరుసగా వీటిపై భక్తుల నుండి టిటిడి అధికారులకు ఈమెయిల్ ఫిర్యాదులు రావడంతో ఏకంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, ఫుడ్‌సేఫ్టీ విభాగం ఎఫ్‌ఎస్‌డి డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలిసి తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలోని బాలాజీ భవన్ హోటల్‌ను గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హోటల్‌లో తయారుచేస్తున్న ఆహారపదార్థాలు, ముడిసరుకుల నిల్వ, బంగాళాదుంపలు, కాలీఫ్లవర్, కొన్ని కిరాణా సామాగ్రితో సహా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు.ఈ హోటల్‌లో భోజనం చేసిన భక్తులు అస్వస్థతకు గురయ్యారని, యాత్రికుల నుండి ఫిర్యాదు రావడంతో వెంటనే హోటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. నాణ్యత, శుభ్రత పాటించడంలేదని అపరిశుభ్రత మధ్య హోటల్ నిర్వహిస్తున్నారని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తులకు తిరుమలలోని హోటల్ యాజమాన్యం రుచికరమైన ,శుభ్రతతో కూడిన ఆహారపదార్థాలు అందించాలని, తినుబండారాల తయారీలో నిబంధనలు పాటించాలన్నారు. ఈ హోటల్‌లో పూర్తిగా ఆహారభద్రతా నిబంధనలు పాటించడంలేదని గుర్తించామన్నారు. కుళ్ళిన కూరగాయలు, ముందురోజు వండిన ఆహారం, పలుమార్లు ఉపయోగించిన వంటనూనె.ఎఫ్‌ఎస్‌డి అధికారుల నిబందనలకు విరుద్ధంగా ఉండటం గమనించారు. తదుపరి హోటల్ వంటగదిని మూసివేసినట్లు ఇఒ తెలిపారు. తిరుమలలో భద్రత నియమాలు పాటించేలా చూడటానికి 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్'ను ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన వాహనం ఆహారం, తాగునీటిని పరీక్షించేందుకు ల్యాబ్‌ను కలిగిఉంది. ఈ తనిఖీల్లో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, ఎఇఒ రెవెన్యూ నారాయణచౌదరి, తిరుపతి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్‌జిల్లా ఫుడ్ కంట్రోలర్ గౌస్ మొహియుద్దీన్, పశ్చిమ గోదావరి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ శ్రీనివాసరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ పాల్గొన్నారు.

# స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

## - రాష్ట్రానికి అన్ని విధాలా సాయం :కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేసి,అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని కేంద్రరోడ్లు, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. రాష్ట్రానికి అన్ని విధాలా కేంద్రం సాయం అందిస్తుందని, రోడ్లు అభివృద్ధికి సహకారం ఇస్తామన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు గడ్కరీ తెలిపారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కేంద్రమంత్రి వెంట బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# శ్రీవారి ఆశీస్సులందుకున్నా

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ మంచిపనులే

## - తెలంగాణ ప్రజాప్రతినిధులు



**తిరుమల,జులై 18ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరిన్ని సంక్షేమ పథకాలు, హామీల అమలు జరుగుతాయని ఎం ఎల్ సిలు అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా ఎంఎల్‌సి ప్రభాకర్‌రావు, మహీందర్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు.

19-7pg5.qxd:19-7pg5.qxd 1/1/02 6:43 AM Page 1



# వలసలతో అజిత్ శిబిరంలో కలకలం!

## మరో 20 మంది మాజీ కౌన్సిలర్లు, మేయర్లు కూడా...



**ముంబయి,జులై 18:** మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ శిబిరంలో కలకలం బయలుదేరింది. వరుసవెంబడి తమ కూటమిలోని సీనియర్లు రాజీనామాలుచేసి పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ శిబిరంలోకి చేరిపోవడంతో అజిత శిబిరంలో ఆందోళన బయలుదేరింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురయిన తర్వాత నుంచే నాయకుల వలసలు భారీగా పెరిగాయి. ఎన్సీపీకి కంచుకోటగా ఉన్న పింప్రిచించ్ వాడ్‌ప్రాంతానికి చెందిన 20 మంది మాజీ కార్పొరేటర్లు, మేయర్లు, యూనిట్ చీఫ్‌లు సీనియర్ పవార్ శిబిరంలోకి వెళ్లిపోయారు. వచ్చినవారి నందరినీ ఆహ్వానిస్తామని, పార్టీప్రతిష్టను దెబ్బతీసిన వారిని మాత్రంచేర్చుకోమని, పార్టీ నేతలను సంప్రదించిన తర్వాతనే వారికి అనుమతి ఉంటుందని శరద్‌పవార్ తెగేసి చెప్పారు. అయితే నాయకుల వలసలు మాత్రం ఎక్కడా ఆగకపోవడంతో అజిత్‌శిబిరంలో అంతర్మథనం బయలుదేరింది. అక్టోబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీలు తమతమ ఓటుబ్యాంకును, పార్టీని క్షేత్రస్థాయినుంచి బలోపేతంచేసుకునే పనిలో పడ్డాయి. డిప్యూటిసిఎంగా ఉన్న అజిత్‌పవార్ పార్టీ పటిష్టతపై దృష్టిపెట్టడంలేదని ఈ వలసలు స్పష్టంచేస్తున్నాయి. ప్రత్యేకించి నలుగురు పూణెకు చెందిన నాయకులు రాజీనామాచేసి మరీ శరద్‌పవార్ శిబిరంలోకి వెళ్లిపోవడం అజిత్‌శిబిరాన్ని కలవరపాటుకు గురిచేసింది. ఎన్సీపీ మాజీ పింప్రిచీఫ్ అజిత్ దవ్‌హానే, స్థానిక నాయకులు రాహుల్ భోసాలే, పంకజ్ భాలేకర్; యష్‌సానేలు ముందురోజు పార్టీ శిబిరాన్ని వీడివెళ్లిపోయిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి పదిస్థానాల్లో ఎనిమిది సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీనితో అజిత్‌శిబిరం అసంతృప్తికి లోనయింది. కేవలం ఒకే ఒక్కస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగుస్థానాలకు పోటీచేసిన మూడింట ఓటమి చవిచూసింది. ఈ ఫలితాలు సీనియర్‌పవార్‌కు మహారాష్ట్రలో ఉన్న పట్టును స్పష్టంచేసాయి. 1999లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన శరద్‌పవార్ గత ఏడాది తన రక్తసంబంధీకుడే అయిన అజిత్‌పవార్ ఇచ్చిన షాక్‌కు కొంతమేర పార్టీ నాశనం అయిన సంగతి తెలిసిందే. శివసేన బిజెపి ప్రభుత్వంతో కలిసి డిప్యూటి సీఎం పదవిని దక్కించుకున్నారు.

అంతేకాకుండా వృద్ధనేతకు పార్టీ పేరు, గుర్తుకూడా లేకుండా చేయడం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అయినా కూడా శరద్‌జీ వెనక్కి తగ్గకుండా ఎన్సీపీ(ఎస్పీ)విభాగంగా పార్టీని పునర్నిర్మించారు. సార్వత్రిక ఎన్నికల్లో పదిస్థానాల్లో పోటీచేస్తే శరద్‌పవార్ వర్గం ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజకీయ నాయకులు పోల్‌పాస్‌లు సాధించుకునేందుకు తమతమ వంతు ప్రయత్నాలు, కసరత్తులు ఇప్పటినుంచేప్రారంభించారు. లోక్‌సభలో ఎక్కువ స్థానాలు గెలవడంతో ఇపుడు ఎన్సీపీ చీలకవర్గం నాయకులందరూ పవార్‌వైపు మొగ్గుచూపిస్తున్నారు. ఇదేపరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పునరావృతం అయితే ఇక భవిష్యత్తు ఉండదని భావించిన అజిత్‌వర్గం నాయకులు భారీ సంఖ్యలోనే శరద్‌పవార్‌వైపునకు మళ్లుతున్నారు. అంతేకాకుండా స్థానిక పరిస్థితులు కూడా కొంత కారణమని కొందరునేతలు చెపుతున్నారు. లోక్‌సభ ఎంపి పార్టీ అధ్యక్షురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ శరద్‌సాబ్ 60 ఏళ్లుగా మహారాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తున్నారని అన్నారు. పవార్‌జీ సిద్ధాంతాలు, ఆలోచనలను మేం గౌరవిస్తామని, విపక్షాల్లో ఉన్న నాయకులు కూడా శరద్‌పవార్ వ్యూహాలను గౌరవిస్తారన్నారు. అందువల్లనే ఇపుడు శరద్‌సాబ్‌తో కలిసివెళతామని నాయకులు వస్తున్నారన్నారు.

నాయకుల వలసలపై ఎన్సీపీల్లో గుసగుసలు కూడా పెరిగాయి. అయితే పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెపుతామన్నారు. అజిత్ పవార్ బిజెపి, షిండే శివసేనలతో కలిసి వెళ్లడమే లోక్‌సభ ఎన్నికల్లో ఆయనపార్టీకి విఘాతం కలిగింది. ఆయన ఇపుడు డిప్యూటి ముఖ్య మంత్రి అయినా లోక్‌సభలోమాత్రం ఒకేఒక్క స్థానంతో ఉన్నారు. ఈ సంక్షోభ సమయంలో అజిత్‌పవార్‌కు అసెంబ్లీ ఎన్నికలు నెగ్గుకురావడం ఒక పెద్ద సవాల్ వంటిదేనని చెప్పాలి.




ఉత్తరాఖండ్‌లోని చంపావత్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ చరియలు భారీగా విరిగిపడిన దృశ్యం

# పరీక్ష కేంద్రాల వారీగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

## ఎన్టీయేకు సుప్రీం ఆదేశాలు, తిరిగి 22కి వాయిదా



**న్యూఢిల్లీ, జులై 18:** నీట్, యుజి పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్టీఎను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. నీట్, యూజి సంబంధిత పిటిషన్లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగల మని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవలం పాట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే గుజరాత్‌లో అలాంటి దేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్‌లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా?లేదా ఇతర కేంద్రాలు, దేశ వ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.



# అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్ - జోబైడెన్ హింట్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకోవాలనే డిమాండ్ వస్తున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. అధ్యక్షపదవికి అర్హురాలు అంటూ బైడెన్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో, అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకుంటున్నారనే చర్చ మొదలైంది. కాగా, తాజాగా అధ్యక్షుడు జో బైడెన్ నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్స్ (ఎన్ఎఎసిపి) అన్వాల్ కన్వేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. కమలాహారిస్ కేవలం గొప్ప ఉపాధ్యక్షురాలు మాత్రమే కాదు. ఆమె అమెరికా ప్రెసిడెంట్‌కూడా కావచ్చు అనిచెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు విన్న డిమోక్రాట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. ఇక బైడెన్ వ్యాఖ్యలపై రాజకీయంగా చర్చ మొదలైంది. ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్‌తో భేటీ సందర్భంగా బైడెన్ తేలిపోవాలి. దీంతో, బైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని డెమోక్రటిక్ పార్టీలోనే కొందరునేతలు వ్యాఖ్యలు చేశారు. బైడెన్ స్థానంలో కమలాహారిస్‌కు అవకాశం ఇవ్వాలని మరికొందరు వ్యాఖ్యలు చేశారు. ఇక పలు సర్వేల్లో ట్రంప్‌కు పోటీగా కమలా హారిస్ బెటర్ అనే ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. సిఎన్ఎన్ సర్వేల్లో కమలాహారిస్‌కు 45 శాతం ఓట్లు రాగా ట్రంప్‌కు మాత్రం 47 శాతం ఓటింగ్ వచ్చింది.

# ఉష చిలుకూరి మూలాలు ఉయ్యూరులోనే!

## అమెరికా వైస్ అభ్యర్థి సతీమణిపై నెటిజన్ల ఆరా..



**న్యూఢిల్లీ,జులై 18:** అమెరికా ఉపాధ్యక్షపదవికి ఓహియో సెనేటర్ జెడీవాన్స్‌పేరును రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ప్రకటించగానే ఆయన భార్య ఉష చిలుకూరి వాన్స్ పేరు ఇపుడు అమెరికాలోనే కాకుండా భారత్‌లో కూడా మారుమోగుతోంది. ఆమె వంశవృక్షంపై పలువురు ఆరా తీస్తున్నారు. ఉష చిలుకూరి కృష్ణా జిల్లా ఆడపడుచు. ఆమె మూలాలు ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలో ఉన్నాయి. ఉషకు తాతవరుసఅయిన చిలుకూరి రామ్మోహనరావు కుటుంబం ప్రస్తుతం ఇక్కడ నివసిస్తోంది. ఉష పూర్వీకులు కృష్ణా జిల్లానుంచి దశాబ్దాల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. సాయిపురంలో 18వ శతాబ్దంలో చిలుకూరి బుచ్చిపాపయ్యశాస్త్రి నివసించారు. ఆయన సంతానమే శాఖోపశాఖలుగా మారి ఉషవరకూ విస్తరించింది. ఆమె ముత్తాత వీరావధాన్లు, ఆయనకు రామశాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ మూర్తి అని ఐదుగురు సంతానం. వీరిలో రామశాస్త్రి ఎప్పుడో మద్రాసు వెళ్లిపోయారు ఐఐటి మద్రాసులో ఆయన ప్రొఫెసర్. ఆయనభార్య బాలాత్రిపురసుందరి, వీరికి అవధాని, నారాయణశాస్త్రి, రాధాకృష్ణ ముగ్గురు కుమారులు. శారద కుమార్తె. ముగ్గురు కుమారులూ అమెరికాలో స్థిరపడగా శారద చెన్నైలో ఉంటున్నారు. రాధాకృష్ణ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసారు. శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. ఆయన పామర్రుకు చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరి సంతానమే ఉష. సాయిపురానికి చెందిన రామ్మోహనరావు మాట్లాడుతూ ఉషతాత రామశాస్త్రి చిన్నసోదరుడు గోపాలకృష్ణశాస్త్రి తాను తోడల్లుళ్లం అని ఒక ఇంటి ఆడపడుచులనే వివాహాలుచేసుకున్నామని వివరించారు. ఇటీవలే తమ వంశవృక్షం రూపొందించినట్లు కూడా ఆయన చెప్పారు. ఉషకు విశాఖపట్నంలో ఇప్పటికీ బంధువులున్నారు. 90 ఏళ్లవయసులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతోపాటు పరిశోధనలుచేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరస అవుతారు. శాంతమ్మభర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన కొన్నేళ్లక్రితం మరణించారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి ఆయన కుమారుడు రాధాకృష్ణ శాస్త్రి సంతానమే ఉష. చెన్నైలో వైద్యురాలిగా ఉన్న ఉష మేనత్త శారద తాము వాన్స్ ఉషల వివాహానికి కూడా వెళ్లామని గుర్తుచేసుకున్నారు. మాబంధువులు అమెరికాలో వివిధ సంస్థల్లో ఉన్నతస్థానాల్లో పనిచేస్తున్నారు. ఉష దంపతులు ఈస్థాయికి వెళ్లారని తెలియగానే సంతోషంగా గర్వంగా అనిపించింది. నా ఆశీస్సులు వారికిఎప్పుడూ ఉంటాయిఅని శాంతమ్మ అన్నారు. ఎన్నికల తర్వాత వాన్స్ దంపతులను విశాఖకు ఆహ్వానిస్తామని 98 ఏళ్లప్రొఫెసర్ శాంతమ్మ చెపుతున్నారు. గత ఏడాదివరకూ విశాఖపట్టణం నుంచి విజయనగరంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బోధనలు చేసేందుకువెళ్లేవారు. ప్రస్తుతం పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకురాలిగా ఉన్నారు.


# చాందిపుర వైరస్ బాధితుల ఆరోగ్యం విషమం

## మరో నాలుగేళ్ల బాలిక వైరస్‌బారిన పడి మృతి

**అహ్మదాబాద్,జులై 18:** గుజరాత్‌లో ప్రభలుతున్న చాందిపుర వైరస్ మరో నాలుగేళ్ల బాలికను బలితీసుకుంది. ఇప్పటికే ఆరుగురు ఈ వైరస్ బారినపడి మృతిచెందగా మరో 14 మందికి ఈ వైరస్ సోకడంతో వారంతా ఆసుపత్రుల్లోచేరి విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 29 కేసులు చాందిపుర వైరస్ సోకినట్లు నమోదయ్యాయయని, ఈ వైరస్‌కు జ్వరం, ఫ్లువంటి లక్షణాలే ఉంటాయని, తీవ్రస్థాయిలో మెదడులో మంటలు మండుతున్నట్లు అనిపిస్తుంది అంటే ఎన్‌సెఫలి టిస్ తరహా లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఆరవల్లి జిల్లాలోని మోటాకంథారియా గ్రామంలో నాలుగేళ్ల బాలికనుంచి నమూనాలు సేకరించామని సబర్‌కాంత జిల్లాలోని హింత్‌నగర్ ఆసుపత్రిలో ఈ బాలిక చనిపోయిందని జిల్లా ఆరోగ్యధికారి సిడిహెచ్‌ఒ రాజ్ సుతారియా చెప్పారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన ఒకరోగికి ఈ వైరస్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే చనిపోయినట్లు ఆయన చెప్పారు. మరో 12కేసులు తీవ్రస్థాయిలో ఉన్నాయని, సబర్‌కాంతలో రెండు, ఆరవల్లిలో రెండు, వమిసాగర్‌లో ఒకటి, మెహసానాలో ఒకటి, రాజ్‌కోట్‌లో రెండు, సురేంద్రనగర్‌లో ఒకటి, అహ్మదాబాద్‌లో ఒకటి, మోర్బిలో రెండు, జిఎంసిలో ఒకటి చొప్పున ఉన్నట్లు తేలింది. మొత్తం 29 కేసులు అనుమానంగా నమోదయితే వీటిలో 15 కేసుల్లో వైరస్ ఉన్నట్లు తేలింది. తాజాగా ఒకరు చనిపోవడంతో మృతులసంఖ్య ఏడుకుపెరిగింది.

# ట్రంప్‌ను ఓడించడం నీవల్ల కాదు బైడెన్

## నేరుగా ఫోన్ చేసి చెప్పిన నాన్సీపెలోసీ!



**వాషింగ్టన్, జులై18:** జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని సొంతపార్టీ కీలక నేతలే డిమాండ్లను తీవ్రం చేశారు. తాజాగా డెమోక్రటిక్ సీనియర్ నాన్సీ పెలోసీ ఆయనకు ఫోన్ చేసి మరీ రేసు నుంచి వైదొలగాలని కోరినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌పై సొంత పార్టీ నుంచే ముప్పేటలా ఒత్తిడి పెరిగిపోతోంది. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత, మాజీ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా బైడెన్‌పై నేరుగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అమెరికా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆమె నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. 2024లో నువ్వు ట్రంప్‌ను ఓడించలేవని ఎన్నికల సూచనలు వెల్లడిస్తున్నాయ్ను అని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతోపాటు 81 ఏళ్ల బైడెన్ కనుక అధ్యక్ష రేసులో కొనసాగితే .. నవంబర్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో కూడా డెమోక్రాట్ల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆంగ్ల పత్రిక సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. మరోవైపు బైడెన్‌మాత్రం తాను చూసిన పోలింగ్ అంచనాలు మొత్తం తనకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. ఇప్పటికే బైడెన్ అభ్యర్థిత్వంపై ఒబామాతో కలిసి గతవారం పెలోసీ ప్రైవేటుగా పలువురి వద్ద ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసందే. డెమోక్రాట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం మార్పుపై మాట్లాడిన పెద్ద నేతల్లో పెలోసీ నాలుగో వారు.

సెనేట్ నేత చాక్ స్కూమర్ కూడా బైడెన్ వైదొలగాలని గత వారం డిమాండ్ చేసినట్లు కథనాలొచ్చాయి. కాలిఫోర్నియా డెమోక్రటిక్ ప్రతినిధి ఆడమ్ షిఫ్ కూడా బైడెన్ రేసు నుంచి వెనక్కి తగ్గాలని కోరారు. ఈ ప్రకటనతో పార్టీ ప్రతినిధి తొలిసారిగా బహిరంగంగా పిలుపునిచ్చినట్లు అయింది. 'నవంబర్‌లో జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను బైడెన్ ఓడించగలరా అనేది నాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పోటీ నుంచి తప్పుకోవాలా .. వద్దా అనే నిర్ణయాన్ని ఆయన మాత్రమే తీసుకోగలర్ను అని షిఫ్ పేర్కొన్నారు. మరోవైపు జోబైడెన్‌కు కొవిడ్ సోకినట్లు తేలింది. దీంతో ప్రస్తుతం ఏకాంతంలో ఉన్నారు.





# జ్యోతిర్మఠ్ స్వామీజీ వ్యాఖ్యలపై ఎంపి కంగనా ఫైర్!

**న్యూఢిల్లీ,జులై 18:** మహారాష్ట్రలోని ఎంవిఎ కూటమిలోని థాకరే శివసేనకు మద్దతుగా జ్యోతిర్మఠ్ స్వామీజీ స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చేసినవ్యాఖ్యలను ఎంపి కంగనారనౌత్ తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను విశ్వాసఘాతకుడు అన్నట్లు మాట్లాడారని, ఇలాంటి వ్యాఖ్యలతో మొత్తం హిందూ సెంటిమెంట్లనుకూడా స్వామీజి అవమానించారని బిజెపి ఎంపి కంగనారనౌత్ ధ్వజమెత్తారు. షిండేనుద్దేశించి జ్యోతిర్మఠం శంకరాచార్యలు ఎవరైతే విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారో వారు హిందువులు కానేకాదని అన్నారు. మనమంతా హిందువులమని సనాతన ధర్మాన్ని పాటించేవారమని పాపపుణ్యాలను విశ్వసిస్తామని, వీటన్నింటికంటే విశ్వాసఘాతకం అనేది అతిపెద్ద పాపం వంటిదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఇపుడు అదే జరిగిందని స్వామీజీ పేర్కొన్నారు థాకరేకు విశ్వాసఘాతుకం జరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేంతవరకూ ఈ బాధ మనలో తగ్గదనికూడా చెప్పినట్లు స్వామీజీ అన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విశ్వాసఘాతుకాన్ని సహించలేదని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి 30స్థానాలు ఇచ్చారని, అదే ఎన్డీయేకు 21స్థానాలు మాత్రమే ఇచ్చారన్నారు. రాజకీయాలతో మాకు సంబంధం లేదని, హిందూత్వంలో నమ్మకద్రోహం క్షమించరానిదని ఆమోదించలేనిదని శంకరాచార్య అన్నారు. అయితే స్వామీజీ వ్యాఖ్యలను కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ నాయకులు రాజకీయాలు చేయకపోతే గోల్‌గప్పాలు అమ్ముతారా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోనే కూటములు, ఒప్పందాలు అనేవి ఉంటాయని రాసి ఉందని, కాంగ్రెస్ పార్టీ 1907లో చీలిందని, మళ్లీ 1971లో కూడా చీలిందని ఆమె తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై గుర్తుచేసారు. స్వామి శంకరాచార్య హిందూ సెంటిమెంట్లకు విఘాతం కలిగించారని షిండేను నమ్మకద్రోహి, విశ్వాసఘాతకుడని చెప్పి హిందూయిజంపై దెబ్బకొట్టారని చెప్పిన ఆమె స్వామీజి హిందూ మతాన్ని అవమానించారని దెప్పిపొడిచారు.



# మాల్‌కు ఏడు రోజులు తాళం..

## రైతుకు అవమానంపై కర్ణాటక చర్యలు

**బెంగళూరు, జులై 18:** పంచెకట్టుతో వచ్చిన ఓ అన్నదాతను బెంగళూరులోని ఓ మాల్‌లోకి రానివ్వకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఏడు రోజుల పాటు మాల్‌ను మూసివేయాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవర్తన వ్యక్తి గౌరవానికి భంగం కలిగించడం కిందికే వస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాగడి రోడ్డు జిటి మాల్‌లోని మల్టీప్లెక్స్ లో కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన హావేరికి చెందిన ఫకీరప్ప అనే రైతును అక్కడి కాపలాదారు గోపాల్ అడ్డుకున్నాడు. పంచెకట్టుకుని వచ్చిన ఆయన్ను లోపలికి అనుమతించలేదు.

ఈ ఘటనపై రైతు సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మాల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పకపోతే, పంచెకట్టుతో వేల మంది రైతులు వచ్చి మాల్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దాంతో దిగొచ్చిన మాల్ యాజమాన్యం రైతుకు శాలువా కప్పి సత్కరించింది. అందరి ముందు క్షమాపణలు కోరింది. ఇకపై ఇటువంటి పొరపాటు చేయబోమని ప్రకటించింది.

# బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు

## పర్యటనలకు వెళ్లొద్దని భారతీయులకు సూచన



**ఢాకా,జులై 18:** ఉద్యోగాల్లో కోటాపై బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాల వద్దని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవి కాస్తా హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అక్కడి దేశ పౌరులకు భారత ఎంబసీ గురువారం అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించింది.'బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో భారత కమ్యూనిటీకి చెందిన పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురైతే సాయం కోసం వెంటనే హైకమిషన్, అసిస్టెంట్ కమిషన్స్‌ను సంప్రదించండి' అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. 24 గంటల ఎమర్జెన్సీ నంబర్లను కూడా విడుదల చేసింది. ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10 శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండోశ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఆందోళనకారులకు, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికార అవామీలీగ్ పార్టీ విద్యార్థి సంఘాల నేతలకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందగా 100 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పారామిలిటరీ బలగాను రంగంలోకి దించి దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# భారత్ శక్తిమంతమైన దేశం..

## వారి ప్రజల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం: రష్యా

**న్యూయార్క్, జులై 18:** బయటి శక్తుల ప్రభావం లేకుండా దేశ ప్రయోజనాలు, తమ భాగస్వాములను స్వయంగా నిర్దేశించుకోగల శక్తిమంతమైన దేశం భారత్ అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు. మాస్కోతో ఉన్న చమురు సహకారం వల్ల భారత్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని తెలిపారు. ఇటీవల ప్రధానమంత్రి మోడీ రష్యా పర్యటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.

రష్యా ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి అధ్యక్ష హోదాలో ఉంది. ఈ నేపథ్యంలో వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించేందుకు లావ్రోవ్ న్యూయార్క్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మోడీ రష్యా పర్యటన, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై వస్తున్న విమర్శల గురించి విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా పైవ్యాఖ్యలు చేశారు. మోడీ ఈ నెల 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

భారత్ చమురు అవసరాల గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ గతంలోనే స్పష్టంగా వివరించారని ఈ సందర్భంగా లావ్రోవ్ గుర్తు చేశారు. ఏయే దేశాలు రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయో.. అది కాలానుగుణంగా ఎంతమేర పెరిగిందో ఆయన గణాంకాలతో సహా వివరించినట్లు స్పష్టం చేశారు.

# మాకవరపాలెం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలించిన ఎస్.పి



మాకవరపాలెం జూలై 18 ప్రభాతవార్త

మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్.పి ఎం. దీపిక అక స్మిక తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీష్- స్టేషన్‌ను జిల్లా ఎస్.పి దీపిక సందర్శించి స్టేషన్ రికార్డులు పరిశీలించి, స్టేషన్‌లో కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి,ఐ హరి ఎస్సై పి.రామకృష్ణారావులకు అదేశాలు జారీ చేసారు. గంజాయి అక్రమ రవాణా ఇదే ప్రాంతం నుంచి విరివిగా రవాణా జరుతున్న నేఫథ్యంలో పోలీసు సిబ్బంది అప్రమ్తంగా ఉండాలని అదేశించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించి దిగువ స్థాయి సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అగిడి తెలుసుకున్నారు. అనకాపల్లి డిఎస్పీ నర్సీపట్నం సి,ఐహరి స్థానిక ఎస్సై రామకృష్ణారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైఫెర్ఫార్మర్స్ కంప్యూటరింగ్‌పై అవంతిలో అవగాహన సదస్సు

మాకవరపాలెం జూలై 18 ప్రభాతవార్త



నూతనసాంకేతిక పరిజ్ఞానం పట్ల అధ్యాపకులు విధ్యార్ధులు పూర్తి అధ్యయనంతో ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు సాధిం చేందుకు అవకాసం ఉం టుందని అవంతి కళాశాల ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు అన్నారు. సి.ఎస్.ఇ డిపార్టుమెంట్ శాఖాధ్య క్షులు డా.యు.నానాజీ అధ్వ ర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫి సర్ టి.సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ సూపర్ కంప్యూటర్ క్లౌడ్ కంప్యూటరింగ్‌పై క్షుణంగా ప్రస్తుత సాంకేతిక పోకడలపై విషయ విజ్ఞానంతోపాటు ప్రయోగాత్మక విషయం పరిజ్ఞానం అవసరమన్నారు. కార్యక్రమంలో ఎస్.బోసు ఇ.గోవింద శ్రీనివాసరావు అవంతి పరిపాలనాధికారి దానియేల్ రాజు అద్యాపకులు విద్యార్ధులు పాల్గొన్నారు.

# గోదావరి-శబరి పరీవాహక ప్రాంతాల్లో కుంభవృష్టి

## పొంగి పొర్లుతున్న వాగులు వంకలు -నీటమునిగిన లోతట్టు కాజ్‌వేలు

చింతూరు జూన్ 18 ప్రభాతవార్త

గోదావరి, శబరి పరివాహక ప్రాంతాలతో పాటు ఎగువ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా కుంభ వృష్టి కురుస్తుంది. బంగాళఖాతంలో తుఫాను కారణంగా ఈనెల 18 నుంచి 25 వరకు ఎపి.తెలంగాణా, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ లోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతవరణశాఖ హెచ్చరికలు జారిచేసింది. గత 48 గంటలుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దాంతో మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం అల్లూరి నగర్- కోయమాధారం మధ్య ఉన్న కొడిసెలకాలువను కారు దాటే ప్రయత్నం చేయగా వరద పెరిగిపోయి కారు కొట్టుకొని పోయింది. గమనించిన గ్రామస్తులు కారులో ఉన్న డ్రైవర్ రామారావు, జ్యోతి, సాయికుమార్, కుందన్‌కుమార్, జగదీష్‌కుమార్‌లను వారిని ప్రాణాలకు తెగించి కాపాడారు. బుట్టాయిగూడెం వాగులో జంగారెడ్డిగూడెం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన స్కూల్ బస్సు ఆగిపోయింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో స్దానికంగా ఉన్న వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలకు అండగా ఉంటా : డా.జమాల్‌ఖాన్

చింతూరు జూన్ 18 ప్రభాతవార్త



తుఫాను కారణంగా వానలు దంచికొడు తున్నాయి. కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లోని వాగులు పొంగి ప్రవహిస్తు న్నాయి. వి.ఆర్. పురం మండలం అన్నవరం వద్ద వాగు పొంగి ప్రవహి స్తుంది. దాంతో మండల కేంద్రంతో అనేక గ్రామా లకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. గురు వారం ఆ ప్రాంతాన్ని చింతూరు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ సంద ర్శించారు. టిడిపి ప్రభుత్వం వంతెన నిర్మాణం చేపట్టెలా కృషి చేస్తామని, వానకాలం, వరదల సమయం కావటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్దితులు ఎదురైనా ప్రజలను ఆదుకోవటానికి తాను సిద్దంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. వాగు పొంగటంతో ఇరువైపుల చిక్కుబడిన వారితో ఆయన మాట్లాలి వారికి వారికి పండ్లు, బిస్కెటు అందించారు.ఆయనతో పాటు కూనవరం, వి.ఆర్.పురం మండ లాలకు చెందిన టిడిపి నాయకులు యలవల్లి భాస్కర్, పొడియం అప్పారావు, మహేశ్వరరావు ఉన్నారు.

# ఏడాదిన్నర క్రితం నుంచే ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలు



## తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపణ

విశాఖపట్నం,జూలై 18 ప్రభాతవార్త

ఎంతో అరుదైన ఎర్రమట్టి దిబ్బల విధ్వసం వైసీపీ పాలనలో నుండే కొనసాగుతుందని తెలుగుశక్తి అధ్య క్షుడు బివిరామ్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేదుకు కేవలం 36 రోజులుగా ఎర్రమట్టి దిబ్బలలో తవ్వకాలు కొనసాగుతున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్‌చెప్పడం కేవలం విషయాన్ని పక్కదోవ పట్టించడమేనన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా వైవి సుబ్బారెడ్డి వచ్చిన తర్వాత గుడివాడ అమర్‌తో కలిసి ఎర్రమట్టి దిబ్బల త్వకాలతో పాటు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వాస్తవాల నిగ్గు తేలాలంటే ఎర్రమట్టి దిబ్బల అక్రమ తవ్వకాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మూడోడివిజన్ ఉపాధ్యక్షుడు సంజీవ్‌కుమార్, సీనియర్ నాయ కులు గండిబోయిన పోలిరాజు, లీగల్ సెల్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 356 రోజులు దిగ్విజయంగా పూర్తయిన రూ.10 భోజనాలు పంపిణీ

జగదాంబ, జూలై 18, ప్రభాతవార్త

వాల్తేర్ రయాల్ రౌండ్ టేబుల్ సంస్థ ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో దూరప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్ల సహాయకులకు, 10 రూపాయలకే రుచికరమైన, శుభ్రమైన భోజనాలను శ్రీస్వామి వివేకానంద సంస్థవారి ఆధ్వర్యంలో ప్రతిరోజు పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుతో 356ఈ భోజనాలు పంపిణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## జగన్నాథపురంలో అతిసార ఐదుగురికి అస్వస్థత.. గ్రామంలో డీపీఓ పర్యటన

ఆనందపురం, జూలై 18, ప్రభాతావార్త



ఆనందపురం మండలంలోని చందక పంచాయితీ జగన్నాధపపురంలో అతిసార ప్రభలి ఐదుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈమేరకు వారు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా పంచాయితీ అధికారి శ్రీని వాస్, ఎంపీడీవో అప్పలనాయుడు వైద్యాధికారి గంగునాయుడు వైద్య సిబ్బంది అధికారులు జగన్నాధపురం గ్రామాన్ని సందర్శించి పలు చర్యలు చేపట్టారు. గ్రామంలో మంగళవారం కొనగోలు చేసి తిన్న చేపల వలన పాండ్రంకి సూరిరాములు పాండ్రంకి నీలిమ, మతికాన జట్లనాయుడు మతికాన నారాయణస్వామి, బూర్లె సాయిలక్ష్మిలు వాంతులు, విరోచనాలకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. వారి ని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రోగులు కోరుకుం టున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో అతిసార మరింత ప్రబలకుండా గ్రామం అంతా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.


ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం, జి.మాడుగుల,
పెదబయలు, హుకుంపేట, చింతపల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 22-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312


# నేడు 14గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, జూలై 18, ప్రభాతవార్త

మండలంలోని ఆనందపురం సబ్ స్టేషన్ పరిధిలో పెద్దిపాలెం బోని 11కేవి ఫీడర్ లైన్లు మెయింటినెన్స్ చేయనున్న దృష్ట్యా శుక్రారం 14గ్రామలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జోన్ 3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దిపాలెం, మచ్చువానిపాలెం పొడుగు పాలెం, చందక, గొట్టిపల్లి, వెంకటపురం, బోని రోడ్డు బంటుపల్లివారి కల్లాలు, గండిగుండం మామిడిలోవ రామ వరం, భీమన్నదొర పాలెం గ్రామాలకు లోగల గృహ పారిశ్రామిక విని యోగ దారులకు ఉదయం 9గంటల ఉంచి మధ్యాహ్నం 2గంటలు వరకు ఉండదని ఈఈ శ్రీనివాసరావు ఈసందర్భంగా చెప్పారు.

# వేములవలసలో బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం



ఆనందపురం, జూలై 18, ప్రభాతవార్త

ఆనందపురం మండలం వేములవలస గ్రామంలో గల శ్రీ సూర్యట్రేడర్స్ కిరాణా షాపు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు, విక్రయ కేంద్రాన్ని జిల్లాలపౌర సరఫరాల శాఖ అధికారి సూర్యప్రకాష్ గురు వారం ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజల ప్రయోజ నార్ధం బహిరంగ మార్కెట్టు కంటే తక్కువ ధరకే ప్రభుత్వం నిర్ణయించిన మేరకు కిలో కందిపప్పు రూ.160లకు, స్టీమ్డ్ బిపీటీ బియ్యం కిలో రూ. 49 లకువ ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తామని చెప్పారు. ఒక్కొక్క కార్డుకు కిలో కందిపప్పు 5కిలోల చొప్పున బియ్యం అందజేస్తామని వివరిం చారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగింకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు జి.హేమంత్ పాల్గొన్నారు.

# స్కూటీలో దూరిన రక్తపింజర పాము



ఆరిలోవ, జూలై 18, ప్రభాతవార్త

స్కూటిలో పాము ప్రత్యక్షమవ్వడంతో ఒక్కసారిగా అక్కడ ప్రజలు భయభ్రాం తులకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ ఆఖరి బస్టాండ్ వద్ద ఓ స్కూటిలో పాము ఉండ డం గమనించి స్కూటి యజమాని ఒక్క సారిగా ఉలిక్కిపడ్డాడు. రాత్రి పని నుండి ఇంటి వచ్చిన వ్యక్తి రోడ్డుపై స్కూటి పార్క్ చేసి మరల ఉదయాన్నే పనికి వెళ్లేందుకు స్కూటి స్టార్ట్ చేసేసరికి డిక్కి నుండి పాము ఆకారంలో తోక బయట కనబడ డంతో అనుమానం వచ్చి డిక్కీ తీసేసరికి డిక్కీలో పాము ప్రత్యక్షమయింది. దీంతో స్థానికులు ఎంతో చాకచక్యంతో ఆ పామును స్కూటీ డిక్కీ నుండి బయట కు తీసి ఆటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. అయితే ఈ పాము రక్తపింజర గా గుర్తుపట్టి ఎంతో విషపూరితమైన సర్పముగా భావిస్తున్నారు.

# 20న మొదలయ్యే అమెజాన్ ప్రైమ్ డేలో గొప్ప డీల్స్

ఆరిలోవ, జూలై 18, ప్రభాతవార్త

ఈ నెల 20, 21 తేదీలలో ప్రారంభమయ్యే అమెజాన్ ప్రైమ్ డేతో ఇల్లు, కిచెన్ అవుట్ డోర్ ప్రదేశాలను అప్ గ్రేడ్ చేయడానికి ఇది పరిపూ ర్ణమై సమయమని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ షాపింగ్ కార్యక్ర మంలో బోరోసిల్, సెల్లో, డ్రీమ్, గోద్రేజ్, లైఫ్ లాంగ్ ఇంకా ఎన్నో ప్రము ఖ బ్రాండ్స్‌పై కస్టమర్స్ ఉత్తేజభరితమైన డీల్స్ ఆఫర్స్ పొందవచ్చున న్నారు. ఎక్కువ ఖర్చు లేకుండా ఉండే ప్రదేశాన్ని మార్చవచ్చునని, ప్రైమ్ సభ్యులు చిన్న, మధ్యస్థ వ్యాపారాలు, బ్లాక్ బస్టమర్ వినోదం మరియు ఇంకా ఎన్నో వాటి నుండి పెద్ద ఆదాలు, గొప్ప డీల్స్, కొత్త విడుదలలతో ఆనందాన్ని కనుగొనవచ్చునన్నారు. మీ లివింగ్ రూమ్‌ని మెరుగుపరిచే స్టైలిష్ ఫర్నిచర్, విశ్రాంతి, వినోదం కోసం మన్నికైన అవుట్ డోర్ అవస రాలు వరకు అమెజాన్ డాట్ ఇన్ పై ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒకటి లభి స్తుందన్నారు. ఇకోవాక్స్ డీబాట్ వై1 ప్రో 2 -ఇన్-1 రోబో వేక్యూం క్లీనర్: ప్రజలు జీవించి పని చేసే విధానం మార్చడానికి ఈ ఉత్పత్తి రూపొందించబడింది.

# జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

## ఇళ్ళు, భూములకు కోల్పోయిన వారికి రూ.20 కోట్లు పరిహారం

## చెల్లింపు : రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త



జాతీయ రహదారి నిర్మాణంలో అధికంగా స్పందనలో వచ్చి పిర్యాదు లపై గ్రామ సభలో తెలుసుకుని పరిష్క రించడానికి చర్యలు తీసుకుం టున్నట్లు రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ అన్నా రు. ఇళ్ళు, భూములు కోల్పో యిన వారికి రూ.20 కోట్లు పరిహారం వారి బ్యాంక్ ఖాతాలో జమఅయ్యిందని అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయం వద్ద మండలంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఇళ్ళు, భూములు కోల్పోయినవారి సమస్యలుపై గ్రామసభను నిర్వహించారు. చెరుకుంపాలెం పంచాయతీ మర్రిపాలెం వద్ద హైవే కల్వర్టు పనులు జాప్యం వలన కాలువ నీరు వెళ్ళే మార్గం లేక వరదనీటిలో పొలాలు ముంపుకు గురి అవుతున్నాయని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి తెలిపారు. ఇళ్ళు, భవనాలకు నష్టం జరిగిన 311 మందికి రూ.10 కోట్లుకు రూ.6.50 కోట్లు పరిహారాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా పరిహారంకై 84 అర్జీలకు ప్రతిపాదనలను సిద్ధం చేసామన్నారు. తహాశీల్దారు డి.వి.సత్యనారాయణ, యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, డిటిలుశ్రీధర్, అల్లి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ పాల్‌బాబు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, పాల్గొన్నారు.

# సూత్ర ఫ్యాషన్ ప్రదర్శన



ఆరిలోవ, జూలై 18, ప్రభాతవార్త

ఫ్యాషన్ ప్రియుల కోసం సూత్రా 2011 నుంచి భారతదేశం నలు మూలాల నుండి అద్భుతమైన గొప్ప వస్త్రాలను సేకరించి ప్రదర్శిస్తున్నాదని ఈ సారి సూత్రా రాఖీ, తేజ్ కొరకు దేశం నలుమూలల నుండి విశిష్టమైన డిజైనర్స్‌ను తీసుకువస్తున్నాదని, ఈ ఎగ్జిబిషన్ జూలై 19, 20 రెండు రోజుల పాటు నోవాటేల్ హొటల్‌లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనకు సందర్శకులకు ప్రవేశం ఉచితమని సూత్రా ఎగ్జిబిషన్ నందు వేలాది రకాల దుస్తులు, ఆభరణాలు మొదలనవి ప్రదర్శిస్తారని రాబోయే రాఖీ, తేజ్ సీజన్‌లో తమ వార్డ్‌రోబ్‌లకు కొన్ని ప్రత్యేకమైన దుస్తులను చేర్చుకోవాలని అభిలషించు ఫ్యాషన్ ప్రియులు వెంటనే సూత్ర ప్రదర్శన సందర్శించవచ్చునన్నారు.

# 28న గౌరీయుల విద్యార్ధులకు ప్రోత్సాహకాలు



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో పోర్టు కళావాణి విశ్వనాద కన్వెన్షన్ ఆడిటోరియంలో ఈనెల 28న ఉత్తమ విద్యార్దిని విద్యార్ధులకు బహుమతి ప్రదానోత్స వ అభినందన సభ నిర్వహించనున్నట్లు కేంద్ర గౌరీ (గవర) సంఘం అధ్యక్షులు బుద్ద శివాజీ తెలిపారు. ఈమేరకు గురువార‌రైల్వే న్యూ కాలనీలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఈ ప్రదానోత్సవానికి ముఖ్య అతిధులుగా పార్వతీపురం, జిల్లా కలెక్టర్ ఆదారి శ్యాంప్రసాద్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) ప్రముఖ వైద్యులు మళ్ళ భాస్కర్ హాజరవుతారని వెల్లడించారు. ఈఏడాది కూడా భహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది సుమారు 550మంది దరఖాస్తు చేసుకున్నారని, 80శాతంనకు పైగా మార్కులు సాదించిన విద్యార్ధులకు మెమంటో, నగదు ఇచ్చి సత్కరించనున్నామని తెలిపారు. నిరుపేద గవర సామాజిక వర్గ పిల్లలకు తమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా చదివిస్తామని శివాజీ తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు మాట్లాడుతూ పదవతరగతి నుంచిపీజీ వకు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్ధులకు ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తా మన్నారు. అంతే కాకుండా దరఖాస్తు చేసుకున్న విద్యార్ధులందరికి కన్సలేషన్ బహుమతులు ఇస్తామని తెలిపారు. ఈసమావేశంలో సంఘం ప్రతినిధులు మొల్లేటి వీరకుమారస్వామి, వేగి సత్యనారాయణ, మళ్ళ బలరాం, పెంట కోట సంజీవరావు నాయుడు, శరగడం సత్యనారాయణ, మళ్ల బలరాం పెంటకోట సంజీవరావు, శరగడం సత్యనారాయణ, పారుపల్లి రవి, మళ్ళ రవికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విద్యుత్ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా అంతరాయం

మధురవాడ, జూలై 18, ప్రభాతవార్త

కొత్త విద్యుత్ లైన్ నిర్మాణం పనులు నిమిత్తం 33/11కేవి సబ్‌స్టేషన్ పద్మనాభపురంలో 11కెవి బంటాకాలనీ ఫీడర్ పై విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, కావున కింద ప్రాంతాలైన బంటాకాలనీ మేఘాద్రీగెడ్డ కాలనీ, అప్పలనరసయ్య కాలనీ, వెంకటసాయినగర్ రవినగర్ తదితర ప్రాంతాలకు విదు య్‌త్ సరఫరా నిలిపి వేయబడును కావున ఈ అంతరాయానికి ప్రజలు తెలుసుకుని సహకరించవలసినదిగా ఆపరేషన్ జోన్ 3 విశాఖపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# సీసీ రోడ్డు, డ్రైనులకు శంకుస్థాపన



ఆరిలోవ, జూలై 18, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు తోటగరువు ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనులకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. సుమారు 40 లక్షల రూపాయల జీవీయంసీ నిధులతో సీసీ రోడ్డు, డ్రైన్లులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పల నాయుడు, ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, కందూరు కొండమ్మ పాల్గొన్నారు.

# కలెక్టర్ విజయకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ దీపిక



అనకాపల్లి, జూలై 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో నూతన జిల్లా ఎస్పీ ఎం.దీపిక కలిసి పూల మొక్కనున అందజేశారు.

# కాలభైరవస్వామికి ప్రత్యేక పూజలు



విశాఖపట్నం,జూలై 18 ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా ఈస్ట్ బాబా ఆలయంలో కాలభైరవ స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవ స్వామి గ్రామాలను కాపాడే శక్తివంతుడు కావడంతో ఆయనకు పూజించాలని అర్చకులు తెలిపారు. గురుపౌర్ణమి విజయవంతంగా జరగాలని ఈస్ట్ బాబా ఆలయం లో మొట్టమొదటి సారిగా ఇటువంటి పూజలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. గురుపౌర్ణమితోపాటు విశాఖ ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయల అర్చకులుతో పాటు అబ్బులు, భక్తులు కాలభైవ స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదములు పంపిణీ చేశారు.

## ఉచిత దంతవైద్య శిబిరానికి మంచి స్పందన

జగదాంబ, జూలై 18, ప్రభాతవార్త

విశాఖ సైన్స్ అకాడమి ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ దంత వైద్యశాఖ సహకారంతో ఆశీల్‌మెట్ట వద్ద నిర్వహించిన డెంటల్ క్యాంప్‌కు మంచి స్పందన వచ్చింది.ఈ దంత వైద్య శిబిరంలో విద్యార్ధులకు, స్థానికులకు ఉచితంగా దంత పరీక్షలు చేసారు. అవసరమైన వారికి అనిల్ నీరుకొండ వైద్యకళాశాలలో వైద్యసేవలు అందిస్తారు.దంత సంరక్షణపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు.క్యాంపు నిర్వాహకులు డా.టి.రోహిత, డా.ఎస్.రోషిణి, డా.రీనా, డా.కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జె.గౌరీశంకర్, వైస్‌ప్రిన్సిపాల్ బి.ప్రకాష్, సుభాషిణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీ తెలుగులో.. వీకెండ్ వినోదం డీడీ రిటర్న్స్

ఆరిలోవ, జూలై 18, ప్రభాతవార్త

జీ తెలుగు జీ సినిమాలు తమ ప్రేక్షకులను అలరించడానికి మరోసారి సిద్ధమయ్యాయని ఈ ఛానల్స్ మరోసారి బ్లాక్‌బస్టర్ సినిమా లతో జూలై 20 శనివారం సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో డీడీ రిటర్న్స్ (భూతాల బంగ్లా), జూలై 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో గామి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. హారర్ కామెడీ సినిమా డీడీ రిటర్న్స్ (భూతాల బంగ్లా) సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమి యర్గా అందిస్తోంది జీ సినిమాలు. ఈ సినిమా కథ దశాబ్దాల క్రితం పాండిచ్చేరి శివార్లలోని ఒక రాజభవనంలో ప్రారంభమవుతుందని, సంతానం, సురభి, రెడిన్ కింగ్స్లే, మారన్, టైగర్ తంగదురై, ఫెప్సీ విజయన్, ధీనా, దీప వంటి నటులు ప్రముఖ పాత్రలు పోషించారని ఇక, వారాంతం వినోదంలో భాగంగా గామి సినిమా ఆదివారం ప్రసారం అవుతుందని గామి కథ మానవ స్పర్శ కారణంగా మూర్ఛ పోయే అరుదైన సమస్యతో బాధ పడుతున్న శంకర్ అనే అఘోరా చుట్టూ తిరుగుతుందన్నారు.


YELAMANCHILI MUNICIPALITY
TENDER NOTICE
Roc. No.521/2021-24/E1, Date : 18-07-2024

Sub : Yelamanchili Municipality - Engineering Section - Publication of Tender Notice - Regarding

Yelamanchili Municipality invited following tenders via 'e'-procurement Platform for taking up development works under 15th FC Grants & General Funds.

| | |
|---|---|
| Total No of Works | : 6 Works |
| Total Estimates value | : Rs.32.03 Lakhs |
| Total ECV | : Rs.25.50 Lakhs |
| BID Starting Date & Time | : 18-07-2024 by 11:00 AM |
| BID Ending Date & Time | : 26-07-2024 by 03:30 PM (1 Work) |
| BID Ending Date & Time | : 03-08-2024 by 03:30 PM (5 Works) |

For details logon to www.apeprocurement.gov.in Contact Ph.No. 7337224401, 7334224407.

Sd/- D.Prabhakara Rao
COMMISSIONER (FAC)
YELAMANCHILI MUNICIPALITY



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత: శ్రీ లంకలపల్లి గోపీనాథ్ (ఋణగ్రహీత), ప్లాట్ నెం.37, డి.నెం.51-2-54-3/9, ఎవిఎస్ఆర్ నగర్, వుడా ఎల్ఐజి అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, విశాఖపట్నం - 530016. హామీదారు: శ్రీమతి లంకలపల్లి లలిత కుమారి (హామీదారు), ప్లాట్ నెం.37, డి.నెం.51-2-54-3/9, ఎవిఎస్ఆర్ నగర్, వుడా ఎల్ఐజి అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, విశాఖపట్నం - 530016. విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - హౌసింగ్ లోన్ - 26170600020474 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.25-06-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.10-06-2024 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం రూ.7,55,959/- (అక్షరాల ఏడు లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.17,672.43/- + తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్ - 530016, జివిఎమ్‌సి, సీతమ్మధార, డాక్టర్స్ కాలనీ, వుడా అపార్ట్‌మెంట్స్, ఎస్.నెం.6/పి, బ్లాక్-సి లోని డోర్ నెం.50-1-54/3/36తో గల ఫ్లాట్ నెం.ఎల్ఐజి-14 ఇంటి ఆస్తి లంకపల్లి గోపినాథ్ గారి పేరున కలదు హద్దులు: ఉత్తరం: ఎఫ్.నెం.ఎల్ఐజి-13 & ఫ్లాట్ నెం.15 ముగింపు భాగం యొక్క దారి, తూర్పు: ఓపెన్ ఏరియా, దక్షిణం : ఓపెన్ ఏరియా, పడమర : ఫ్లాట్ నెం.ఎల్ఐజి-15 యొక్క భాగం.

తేది : 18-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: 1. శ్రీ మళ్ళ రామారావు (ఋణగ్రహీత), డి.నెం.19-161/1,2, చంద్రానగర్ రామాలయం దగ్గర, చంద్రానగర్ ఏరియా, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వేరొక చిరునామా : శ్రీ మళ్ళ రామారావు (ఋణగ్రహీత), డి.నెం. 58-26-21/2, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. 2. శ్రీమతి మళ్ళ మహాలక్ష్మి, భర్త : ఎమ్. రామారావు, డి.నెం. 58-26-21/2, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వేరొక చిరునామా : శ్రీమతి మళ్ళ మహాలక్ష్మి, భర్త : ఎమ్. రామారావు, డి.నెం.19-161/1,2, చంద్రానగర్ రామాలయం దగ్గర, చంద్రానగర్ ఏరియా, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - హౌసింగ్ లోన్ - 26170600023020 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.25-06-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.29-05-2024 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం రూ.21,59,566/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.51,581.19/- + తేది.22-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా - 530027, గోపాలపట్నం, రామాలయం, చంద్రానగర్ దగ్గర, సర్వే నెం.24/2బి, డి.నెం.19-161/1లోని మొదటి అంతస్తు మొత్తానికి హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, పడమర : నడకదారి, కామన్ కారిడార్, మెట్లు, ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : నడక దారి, కామన్ కారిడార్, మెట్లు.

తేది : 18-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: 1. శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్ (ఋణగ్రహీత), తండ్రి: శ్రీ సూరిశెట్టి జగదీశ్వరరావు, ఫ్లాట్ నెం.304, డి.నెం.28-11-20, రాజ్ కాంప్లెక్స్, సూర్యాబాగ్, అల్లిపురం, వార్డు నెం.13, విశాఖపట్నం - 530020. 2. శ్రీమతి సూరిశెట్టి విమలాదేవి (ఋణగ్రహీత), భర్త: శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్, ఫ్లాట్ నెం.304, డి.నెం.28-11-20, రాజ్ కాంప్లెక్స్, సూర్యాబాగ్, అల్లిపురం, వార్డు నెం.13, విశాఖపట్నం - 530020. విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - ఓవర్ డ్రాఫ్ట్ లోన్ - 26170400014938 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.26-06-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.03-06-2024 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం రూ.3,67,969.78/- (అక్షరాల మూడు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) + అన్‌సర్వీడ్ వడ్డీ రూ.2,998/- + తేది.22-06-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్ - 530020, విశాఖపట్నం, జివిఎమ్‌సి, అల్లిపురం, సూర్యాబాగ్, వార్డు నెం.13, బ్లాక్ నెం.47, టి.ఎస్.నెం.1687, డి.నెం.28-11-20 లోని రాజ్ కాంప్లెక్స్ 3వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.304 యావత్తు ఆస్తి శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్ మరియు శ్రీమతి సూరిశెట్టి విమలాదేవి గార్ల పేరున కలదు. హద్దులు: ఉత్తరం: 5 అ॥ల ఉమ్మడి దారి, తూర్పు: ఉమ్మడి మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, అపార్ట్‌మెంట్ మొత్తానికి హద్దులు: ఉత్తరం: శ్రీ ఎ. కేదియా గారి ఇల్లు, తూర్పు: శ్రీ బి. నరసింగరావు గారికి చెందిన ఆస్తి, దక్షిణం : శ్రీ తలుపులు గారి ఇల్లు, పడమర : 40' రోడ్డు.

తేది : 18-07-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

## స్పీకర్ అయ్యన్నతో భేటి అయిన జిల్లా కలెక్టర్.



**నర్సీపట్నం జూలై, 18,, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ గురువారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. గబ్బాడ ఇసుక రీచ్ పై వీలైనంత త్వరగా సమగ్ర విచారణ జరిపించాలని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, జేసిబి, కాంపాక్ట్ మరమ్మత్తులకు గురై కొన్ని నెలలు అవుతున్న ఇప్పటికీ రిపేరు కాకపోవడం వల్ల మునిసిపాలిటీ ఆధాయంకు నష్టం ఏర్పడిందని చెప్పారు. అద్దె జేసిబిలు ద్వారా రోజుకు 2వేల ఖర్చు అవుతుందని కమిషనర్ రవిబాబు చెప్పారు. ఇప్పటివరకు ఇచ్చిన అద్దె డబ్బులతో కొత్త జేసిబిలు వస్తాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పారించాలని కలెక్టర్ కు సూచించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ అనుపత్రి పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు చేపట్టాలన్నారు.. వేములపూడి గర్ల్స్ హాస్టల్ లో సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థినీలు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసకువెళ్లారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిసర ప్రాంతం అభివృద్ధికి తన వంతుకృషి చేస్తానని కలెక్టర్ చెప్పారు. వారితో పాటు నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, మున్సిపల్ కమిషనర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసాయి కళాశాల యాజమాన్య వైఖరిని నిరశిస్తూ ప్రజాసంఘాలు ఆందోళన.



**నర్సీపట్నం జూలై, 18,, ప్రభాతవార్త**

నర్సీపట్నం శ్రీసాయి (ఎన్టీఆర్) కళాశాల యాజమాన్య వైఖరిని ఖండిస్తూ గురువారం కళాశాల వద్ద ప్రజా సంఘాల అధ్వర్యంలో దర్నా చేపట్టారు. బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియూ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ముఠా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీసాయి (ఎన్టీఆర్) కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థులపై దాడికి పాల్పడిన యాజమాన్యం పోలీసు చర్యలు తీసుకోవాలని నివాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. యాజమన్యంతో మాట్లాడి సంజాయిషీ చెప్పించి ఇక మేరకు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించడంతో ఆందోళనను విరమించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా, సిఐటియు నాయకులు మాట్లాడుతూ విద్యార్థిల సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం. పోరాడుతున్నా ఎస్ఎఫ్ఐ నాయకులపై యజమాన్యం సరికాదన్నారు. నింబదనలు విర్ధుంగా వ్యవహరిచ డాన్ని ప్రశ్నిస్తే ఎదురు దాడుల పాల్పడటం ఎంత వరకు సరైందని ప్రశ్నించారు. ఇప్పటికై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని హెచ్చరించారు. ఈ ఆందోళనలలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, ట్రేజరర్ కేవి. మార్యప్రభ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ, జనార్దన్, అర్జున్, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, టి.ఈశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బంటు సోమరాజు, ముఠా కార్మిక నాయుకులు ఎన్.రాము తదితరులు పాల్గొన్నారు.

### కుంభ వృష్టి వర్షంలోనే అన్నవరం చప్టను పరిశీలించిన జమాల్ ఖాన్

**టిడిపి ప్రభుత్వం వంతెన నిర్మిస్తుందని హామి**



**వి.ఆర్.పురం, జూలై, 18, ప్రభాతవార్త**

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జామాల్ ఖాన్ గురువారం కుంభ వృష్టి వర్షంలోనే అన్నవరం లోలెవల్ చప్టను పరిశీలించారు. తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి అనేక చోట్ల వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. విషయం తెలుసుకున్న ఆయన జోరు వానలోనే వి.ఆర్.పురం చేరుకుని, వరదకు మునిగిపోయిన అన్నవరం చప్టను సందర్శించారు. రాకపోకలు లేక ఇబ్బంది పడుతున్న అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడారు. గత అయిదేళ్లుగా వర్షాకాలంలో ఇదే నరకయాతన పడుతున్నామని అక్కడి వారు జామాల్ ఖాన్ తో వాపోయారు. వంతెన విషయమై ఖాన్ అక్కడి గిరిజనులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం కూలి పోయిన పాత చప్ట స్థానంలో వంతెన నిర్మించకుండా,తూ,తూ మంత్రంగా తాత్కాలికంగా లో లెవల్ చప్ట నిర్మించి, చేతులు దులుపుకుందన్నారు. ఇది ప్రజలందరి ప్రభుత్వమని, త్వరలో అన్నవరం వంతెన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఆయన ఈ సందర్భంగా వారికి హామి ఇచ్చారు. పర్యటనలో జామాల్ ఖాన్ వెంట కూనవరం మండల టిడిపి నాయకులు యడవల్లి భాస్కర్ రావు ,పోడియం అప్పారావు,ఉమ మహేశార్వరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 10 పరీక్షల్లో టాపర్లకు పూర్వ విద్యార్థులు సత్కారం



**గొలుగొండ జూలై, 18, ప్రభాతవార్త**

జోగుంపేట జడ్పీ హైస్కూల్లో పూర్వపు విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2024లో పదో తరగతి పరీక్షల్లో టాపర్లను సత్కరించారు. జోగుంపేట హైస్కూల్ టాపర్ మాకిరెడ్డి కౌశిక్ చరణ్ హైస్కూల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రాయపు రెడ్డి జమీలు, కార్యదర్శి గండేపల్లి శ్రీరామ్మూర్తి, మిగిలిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కౌశిక్ శరత్ కు పదివేల రూపాయలు, విద్య స్థానంలో నిలిచిన ఏళ్ల మౌనికకు 5000 రూపాయలు, తెలుగు సబ్జెక్టులో ప్రతిభ కనబరిచిన ఎల్ దుర్గాభవానికి 2000 రూపాయలు నగదు బహుమతులు అందించారు. అలాగే పూర్వ విద్యార్థి అయినటువంటి మద్దు మల్లేశ్వరరావు అనార్యోగంతో ఉండటంతో సంఘం తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ ను పూర్వపు విద్యార్థులు స్థానిక ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమం యూట కొనసాగిస్తామని పూర్వపు విద్యార్థుల సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు గుడివాడ శ్రీనివాస్, కిరణ్, నాకు మాస్టర్ ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, అడిగర్ల గోవింద్, పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన విశాఖ పోలీసులు



**విశాఖ క్రైమ్, జూలై, 18,, ప్రభాతవార్త**

మొహరం ముస్లిమ్స్ పీర్స్ పంజాన్ పండుగలో తప్పిపోయిన బాలికను విశాఖ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలు ఇలా ఉన్నాయి .. పోలీస్ కమిషనర్ ఆఫ్ దరి వైజాఖ్ జల ఉద్యాన వనంలో మొహరం ముస్లిమ్స్ పీర్స్ పంజాన్ పండుగ అను కార్యక్రమం జరుగుతుండగా.. ఆ పండుగకు అల్లిపురం భూపేష్ నగర్ ప్రాంతానికి చెందిన ఎండీ అఫ్షర్ ,కుష్బు వారి ఎనిమిదేళ్ల పాప సనా పర్వీన్ తో కలిసి వచ్చారు.ఈ మేరకు ఊరేగింపులో ఎనిమిదేళ్ల పాప తప్పిపోయింది .. దీంతో అక్కడ బందో బస్తు డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారులకు తెలియజేయడంతో వెంటనే స్పందించి సిబ్బందిని అలర్ట్ చేసి కేవలం 25 నిమిషములలో పాపను వెదికి పట్టుకొని తల్లితండ్రులకి అప్పగించారు. దీంతో పాప తల్లితండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మలేరియా మరణాలు జరగరాదు



**పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త**

మలేరియా కారణంగా ఒక్క మరణమూ సంభవించ రాదని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టంగా ఆదేశాలు జారీ చేసారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మూడు ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు, డిఎంహెచ్ఓ, డిసిఓ, జిల్లాలోని పిహెచ్ సిల వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కంటే పోజిటివ్ కేసులు తగ్గాయని అందువల్ల మలేరియా తగ్గిందని చెప్పలేమని ఎక్కి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కేసుల సంఖ్య పెరిగితే పి హెచ్ సి లో పని పెరుగుతుందని భావించ వద్దని, కేసులు పెరిగితే టెస్టులు ఎక్కువగా చేస్తున్నట్లు గుర్తించాలని, మరణం లేకుండా చికిత్స అందించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, సూరజ్ గనోరే, జిల్లా ఉప వైద్యఆరోగ్యాధికారి డా. పుల్ల రావు, వైద్యాధికారులు వర్చువల్ గా పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, డిఎంఓ తులసి, డిఆర్డిఏ పిడి వి. మురళి, ఐసిడిఎస్ సిడిపిఓ ఝాన్సి, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు తదితరులు భౌతికంగా పాల్గొన్నారు.

### ఎట్టకేలకు ఆరోగ్య శ్రీ రికార్డులలో ఆమెను బ్రతికించారు

**నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్త**

బ్రతికున్న మహిళ చనిపోయిందని ఆరోగ్య శ్రీ రికార్డులలో నమోదు అయి సంచలనం సృష్టించిన నక్కపల్లి కి చెందిన మహిళ ను ఎట్టకేలకు రికార్డులలో నమోదు చేసి బ్రతికించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి మండలం, గుల్లిపాడు గ్రామానికి చెందిన సాదిరెడ్డి లక్ష్మి మంగళవారం చేయి బాగోలేదని వైద్యం చేయించుకునేందుకు మంగళవారం 50 పడకల ఆసుపత్రికి వెళ్లింది. చేతికి సర్జరీ పడుతుందని డాక్టర్ రవికిరణ్ చెప్పడంతో ఆమె ఆరోగ్య శ్రీ విభాగానికి వెళ్లింది. ఆమె ఆధార్, రేషన్ కార్డులు ఆరోగ్య మిత్రలు పరిశీలించి ఆమె చనిపోయిందని చెప్పడంతో లక్ష్మి షాక్ అయింది. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ వైద్యులు, ఆరోగ్య శ్రీ అధికారులతో మాట్లాడారు. జరిగిన పొరపాటు సరి చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం లక్ష్మి పేరును ఆరోగ్య శ్రీ రికార్డులలో నమోదు చేసారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త**

జిల్లా యంత్రాంగం సహకారంతో వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను పాడేరు డివిజన్ ఫరిదిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆయా సంస్థల ప్రతినిధులు, పిహెచ్ సిల వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జయమ్మ ట్రస్ట్, గ్రేస్ ఫౌండేషన్ సంస్థలు జిల్లా యంత్రాంగంతో ముందుకు వచ్చి మన ప్రాంత ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిచడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నానని, అటువంటి అవకాశాన్ని మన ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని వైద్యాదికారులను ఆదేశించారు. ఐటిడిఏ ఫరిదిలోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహించి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని, అందులో ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్లు ప్రాధమికంగా గుర్తించడానికి మెమోగ్రాం, పేప్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని, అందులో అనుమానం ఉంటె అల్ట్రా సౌండ్ పరీక్ష ద్వారా శరీరంలో అవసరమైన ఒక స్యాంపిల్ పార్టును తీసి బయాప్సి కి పంపించడం జరుగుతుందని వివరించారు. బయాప్సిలో పోజిటివ్ వచ్చిన వారిని హెూమీబాబా క్యాన్సర్ కేంద్రానికి తరలించి చికిత్సలు అందిస్తారని కలెక్టర్ వివరించారు. పై హెచ్ సి వైద్యాధికారులు ఎఎన్ఎం, ఆశాల ద్వారా అర్హులైన వారికి అవగాహన కల్పించి వైద్య శిభిరాలకు తరలించాలని సూచించారు. ఐటిడిఏ పిఒ వి. అభిషేక్ మాట్లాడుతూ, వైద్యాధికారులకు ఇప్పటికే సూచనలు జారీ చేసామని, ఐతే మధ్యలో ఎన్నికలు వచ్చినందున కొంత గ్యాప్ వచ్చిందని, ఎఎన్ఎం, ఆశాలతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరుగుతోందని, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అర్హులను గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలకు తరలించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి రవీంద్ర రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా క్యాన్సర్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిస్కరించారు. ఈ సమావేశంలో ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు వి. అభిషేక్, సూరజ్ గనోరే, జిల్లా ఉప వైద్యఆరోగ్యాదికారి డా. పుల్ల రావు, వైద్యాధికారులు వర్చువల్ గా పాల్గొనగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, డిఎంఓ తులసి, డిఆర్డిఏ పిడి వి. మురళి, ఐసిడిఎస్ సిడిపిఓ ఝాన్సి, వివిధ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వై.ఎస్. జయమ్మ మెమోరియల్ ట్రస్ట్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు తదితరులు భౌతికంగా పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి తప్ప.. యువతకు ఉపాధి ఏది

**సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్**



**గొలుగొండ జూలై, 18, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత పదిలో రాజకీయ ప్రయోజనం గానే పనిచేసేయని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. గుడి వద్ద ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత పది సంవత్సరాలు పాటు రాజకీయ బానిస కోసం దేశ సంపదలను తాకట్టు పెట్టేయన్నారు. విచ్చలవిడిగా అమ్మడం ప్రజా పరిపాలన ఆటగా మార్చుకున్నాయని విమర్శించారు. యువతకు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ పరిశ్రమలు పెట్టకుండా వాటి నుండి వచ్చే లాభాలను ఉపయోగించకుండా ప్రైవేట్ కార్పొరేట్ చేతులు కలిపి బ్యాంకులు, ప్రజల ఆస్తులు ద్వారా లబ్ధి చేకూర్చి రుణమాఫీలు చేసి వారిని తప్పిస్తున్నారు. దేశ రాష్ట్ర పరిస్థితులు అప్పులతో కూరుకుపోయి. ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని,రానున్న రోజులకి మరింత భారం పెరిగేలా ఉందని యువత మేధావులు ప్రజలు గమనించగలరని పిలుపునిచ్చారు. గత రాష్ట్ర ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు అందని ద్రాక్షలా పెట్టిన పథకాలు పూర్తిస్థాయిలో చేకూరలేదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు భూ సంరక్షణ పథకంలో అనేక భూ సమస్యలు అవకతవకలు జరిగాయ పార్టీలు,వర్గాలు చూడకుండా నేరుగా అందిస్తామన్న జగన్ ప్రభుత్వాని ప్రజా ఓటర్లు గద్దె దింపారు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇప్పటికైనా తెలుసుకొని ప్రత్యేక హెూదా, విభజన హామీ చట్టాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు సిపిఐ జిల్లా ప్రజా సంఘ నాయకులు జిగురు బాబు,మేకా సత్యనారాయణ, శివలంక కొండలరావు, మేకాభాస్కరరావు,జి.రాధాకృష్ణ మండల కార్యవర్గ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆవిష్కరణలు మేధస్సును పెంచుతాయి



**గాజువాక, జూలై, 18,ప్రభాతవార్త**

నూతన ఆవిష్కరణల వల్ల, సునిశిత పరిశీలన వల్ల మేధస్సు వికసిస్తుందని, నూతన అంశాలు కనుగొనబడతాయని సెయింట్ ఆన్స్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి. అంజలీదేవి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో సునిశితంగా ఆలోచించడం, నూతన విషయాలను ఆవిష్కరించడం మొదలైన అంశాలపై ఆమె ప్రసంగిస్తూ– ఉన్నత విద్య వల్ల సమస్యలను పరిష్కరించే శక్తి వస్తుందని, ఒక విషయాన్ని ఆలోచనలోనే ఊహించుకుని, దానిని ఆచరణలో పెట్టడం ద్వారా అనేక నూతన ఆవిష్కరణలు చేయవచ్చని అన్నారు. అనంతరం ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞాన ప్రాధాన్యత పై మైక్రో బయాలజీ అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్. ప్రశాంతి మాట్లాడుతూ– పరిశీలనా శక్తి, అనుకరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించడానికి ముఖ్య విషయాలుగా పరిగణించాలని అన్నారు. ఇందులో భాగంగా అనేక రకాల ఆటలను,బృంద చర్చలను వారు నిర్వహించారు. సమావేశంలో వర్క్ షాప్ నిర్వాహకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రేమలత, ఆదిలక్ష్మి, రోజా తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం వర్క్ షాప్ నిర్వాహకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు. సమావేశంలో పెద్ద ఎత్తున అధ్యాపకులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## 73 వ వార్డులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



**గాజువాక, జూలై, 18,ప్రభాతవార్త**

జీవీఎంసీ 73 వ వార్డులో భవనిర్మాణదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు పై వారికీ సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవలని గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ బాలునాయుడు గురువారం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం నుంచి దూరమైనా 73వ వార్డులో మాత్రం ఇంకా వైసీపీ అవినీతి పాలన కొనసాగడం దురదృష్టకరం అనీ తెలిపారు గాజువాక జోన్ ఏసీపీ శ్రీలక్ష్మినీ కలసి వార్డులో జరుగుతున్న అక్రమ వసూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవలనీ కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కుట్రల వల్లే విశాఖ ఉక్కు సంక్షోభవం



**గాజువాక, జూలై, 18,ప్రభాతవార్త**

విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని కేంద్ర ప్రభుత్వం కుట్రలతోనే సృష్టిస్తోందని అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తపన్ సేన్ తీవ్రంగా విమర్శించారు. గురువారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ట్రైనింగ్ సెంటర్ ఆడిటోరియం లో "సంక్షోభంలో విశాఖ ఉక్కు–పరిష్కారం ఎలా"అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్రంలో మరొకసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నేటికీ కొనసాగించాలనే ఆలోచనతోనే ఉందని ఆయన అన్నారు. పోరాటాల ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం తక్షణమే స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్మిక యూనియన్ నాయకులు సి హెచ్ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

### తృటిలో తప్పిన ప్రమాదం..



**నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్త**

నక్కపల్లి జాతీయ రహదారిపై గురువారం రాత్రి తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే అనకాపల్లి నుండి తునివైపు ఐరన్ పైపుల లోడ్ తో వెళుతున్న మినీ వ్యాన్ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వచ్చేసరికి ఒకసారిగా పైపులు జారిపడి జాతీయ రహదారిపై చల్లచెదురయ్యాయి. ఆ సమయం ముందు వెళ్తున్న వాహనం సడన్ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా వెనుకను ఉన్న ఈ ఐచర్ వ్యాన్ లో పైపులు రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో ప్రయాణికులు ఎవరు రోడ్డుపై రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ట్రాఫిక్ అంతరాయం కలవడంతో సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో అప్రమత్తమైన పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రణ చేశారు.

### బీమా చెక్కు పంపిణీ



**నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్తం**

మృతి చెందిన ఆ కుటుంబానికి భీమ చెక్కును ఏపీజీవీబీ బ్యాంక్ అధికారులు గురువారం అందజేశారు. మండలంలోని డిఎల్ పురం చెందిన గరికిన నాగమణి అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెక్కును బ్యాంక్ మేనేజర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులైన అప్పలనరస్సుకు అందజేశారు.

### పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిందే : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, జూలై, 18, ప్రభాతవార్త**

జిల్లాలో ఉన్న పరిశ్రమలలో అనుకోని సంఘటనలు జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగని విధంగా యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరు చాంబరులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో డిస్ట్రిక్ట్ సేఫ్టీ ఆడిట్ కమిటీ సమావేశం జరిగింది. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, అమలు పై సమీక్షించారు. 213 హానికర మరియు రెడ్ క్యాటిగిరి పరిశ్రమలకు గాను 143 పరిశ్రమలను నిర్దిష్ట ఆమోదిత ప్రమాణాల నివేదిక (కంప్లేయన్స్ రిపోర్టు) ప్రకారం పరిశీలించడం జరిగిందని, మిగిలిన 70 పరిశ్రమలను పరిశీలించవలసి ఉన్నదని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నెల రోజులలో 40 పరిశ్రమలను పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి పరిశ్రమలలో అమలు జరుగుతున్న భద్రతా ప్రమాణాల పై నివేదికను తయారు చేయాలన్నారు. అదే విధంగా గతంలో తనఖీలు నిర్వహించిన 143 పరిశ్రమలను కూడా మరల వెరిఫికేషన్ చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడంతో పాటు మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమలలో పనిచేసే వ్యక్తులకు సంబంధించిన పూర్తి వ్యక్తిగత వివరాలను యాజమాన్యాలతో పాటు అధికారుల దగ్గర ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఒ. చిన్ని క్రిష్ణ, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, అగ్నిమాపక, కార్మిక, సివిల్ సప్లయిస్ మరియు ఎపిఐఐసి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వాన్ని ప్రారంభించిన జనసేన నాయకులు బుజ్జి



**నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్త**

మండలం లోని చిన దొడ్డి గళ్ళు గ్రామంలో జనసేన పార్టీ నాల్గవ విడత సభ్యత్వ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ నెల 18 వ తేదీ నుంచి 28 జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సభ్యత్వ ఐడి తో పాటు 5 లక్షలు ప్రమాద భీమా కూడా వర్తిస్తుందని బుజ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాశ్, జగ్గన్నదొర, మండల పార్టీ అద్యక్షులు వెలగా సుధాకర్, మండల అధ్యక్షులు పప్పల శివ మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, ఉమా మహేశ్వరరావు, శ్రీను, తూము రాజు, చరణ్, వాసు తదితరుల పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ నేపథ్యంలో

# ట్రాఫిక్ ఆంక్షలు

**విశాఖ క్రైమ్, జూలై, 18,, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో ఈ నెల 20 నుండి 21 వరకు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి సింహాచలం దేవస్థానం గిరిప్రదక్షిణ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చి ప్రకటనలో పేర్కొన్నారు.20వ తేదీ ఉదయం 5 గంటలకు తొలిపా వంచ నుండి ప్రారంభమై అడవివరం, హనుమంతువాక, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, వెంకోజి పాలెం, హెచ్.బి కాలనీ, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఔట్, పోర్ట్ స్టేడియం వెనుకవైపు, నరసింహనగర్, డిఎల్బీ క్వార్టర్స్, సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్, ఎన్.జి.ఓ కాలనీ, మురళి నగర్, మాధవధార, మారియర్ హెూటల్, ఎన్.ఎస్.టి.ఎల్ గేట్, ఎన్.ఏ.డి ఫ్లైఓవర్, సుసర్ల కాలనీ, బాజీ జంక్షన్, సప్తగిరి జంక్షన్, గోపాలపట్నం బంకు జంక్షన్, కుమారి కళ్యాణమండపం, ప్రహ్లాదపురం, పాత గోశాల, సింహాచలం బస్టాండ్ మీదుగా తొలిపావంచ చేరడంతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ప్రత్యమ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పేర్కొన్నారు..

**ప్రజలు ప్రయాణించాల్సిన ప్రత్యమ్నాయ మార్గాలు ఇవే :**

20వ తేదీ ఉదయం నుండి అడవివరం, పాత గోశాల జంక్షన్ మధ్య ఎటువంటి వాహనములను అనుమతించబడవు ప్రత్యమ్నయంగా వేపగుంట, పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం, దువ్వపాలెం జంక్షన్ మీదుగా ప్రయాణించవలెను.అడవివరం నుండి గిరిప్రదక్షిణ నిమిత్తం తొలిపావంచా వచ్చు భక్తులు వారి వాహనములను అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ నందు నిలుపుకొని కాలినడకన రావి చెట్టు జంక్షన్ నుంచి గాంధీనగర్, కోనేరు మీదుగా కలశం జంక్షన్ చేరుకోవలెను.గిరిప్రదక్షిణ నిమిత్తం వేపగుంట, సింహపురి కాలనీ నుంచి వచ్చు భక్తులు పాత గోశాల వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశంలో వాహనములను నిలుపుకొని కాలినడకన తొలి పావంచ వరకు చేరుకొనవలెను.గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి పాత గోసాల వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు.అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు వాహనదారులు విశాఖపట్నం సిటీ గుండా పంపబడవు. వారు ప్రత్యామ్నాయంగా లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం గుండా ప్రయాణించవలెను.అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి అనకాపల్లి వైపు వచ్చు వాహనదారులు నగరంలోకి రాకుండా ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి చేరుకొనవలెను.శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి విశాఖపట్నం సిటీ వైపు వచ్చు వాహనదారులు ఆదర్శనగర్ వరకు వెళ్ళవచ్చును మరియు రావచ్చును.గిరిప్రదక్షిణ భక్తుల రద్దీ దృష్ట్యా పేద వాల్తేర్, కురుపామ్ జంక్షన్ నుండి బీచ్ రోడ్ లో ఎటువంటి వాహనములు అనుమతించబడవు.పెదవాల్తేరు, కురుపామ్ టవర్స్ జంక్షన్ నుంచి వెళ్ళు వాహనదారులు అనుమతించబడరు, అదేవిధంగా విశాలాక్షి నగర్ బీచ్ రోడ్ నుండి కురుపామ్ వైపు వాహనదారులు అనుమతించబడరు , పై ఇరువురు జాతీయ రహదారి గుండా ప్రయాణించి గమ్యస్థానం చేరుకొనవలెను.హనుమంతువాక మరియు వెంకోజి పాలెం వద్ద భక్తులు రహదారి దాటుట వలన వాహనదారులకు కొద్దిపాటి అసౌకర్యం జరిగినప్పటికీ జాతీయ రహదారి గుండా మాత్రమే ప్రయాణించి గమ్యస్థానం చేరుకొనవలెను. జోడిగుల్లుపాలెం నుంచి హనుమంతవాక వైపు, హనుమంతవాక నుండి జోడిగుల్లుపాలెం ఎటువంటి వాహనములు అనుమతించబడవు. ఆయా పరిసర ప్రాంతవాసులు విశాలాక్షి నగర్ రోడ్డు గుండా ప్రయాణించి ఎస్.బిఐ జంక్షన్ వద్ద జాతీయ రహదారి చేరుకొనవలెను. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు స్టాట్యూ నుంచి వెంకోజి పాలెం జంక్షన్ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. ఆరిలోవ హెల్త్ సిటీ కీ వెళ్లవలసిన వారు ఆదర్శనగర్ ఓల్డ్ డైరీ ఫార్మ్ వద్ద నుండి ఆరిలోవ మీదుగా చేరుకొనవలెను.అడవివరం జంక్షన్ నుండి హనుమంతువాక జాతీయ రహదరి కి వచ్చు వాహనములు అనుమతించబడవు.వెంకోజిపాలెం నుండి అపుఘర్ వైపు వేళ్ళు భక్తులు రద్దీ దృష్ట్యా వాహనములు అనుమతించబడవు.అనకాపల్లి, రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ వెళ్ళవలసిన అన్ని ప్రైవేటు వాహనములు, ట్రావెల్ బస్సులు ఆనందపురం వద్ద మళ్ళించబడును. కావున తగు చర్యలు తీసుకోవలెను.విశాఖపట్నం రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్, బస్ స్టేషన్, గాజువాక వైపు వెళ్ళు అన్ని వాహనములు ఆనందపురం నుండి పెందుర్తి మీదుగా చేరుకొనవలెను.విశాఖపట్నం నగర ప్రజలకు ముఖ్యంగా తగరపువలస, భీమిలి నుండి ఎన్ ఏ డి జంక్షన్, గోపాలపట్నం మధ్య ఉన్న వాహనదారులు 20వ తేదీ నాడు వారి, వారి పనులను మధ్యాహ్నం ఒంటిగంటలోగా ముగించుకొని ఇళ్లకు చేరుకున్నట్లయితే, ఎటువంటి అసౌకర్యం జరగదు. అంతేకాక ఉత్తరాంధ్రలో విశిష్ట దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవుని గిరిప్రదక్షిణకు వచ్చు లక్షలాదిమంది భక్తులకు ఎటువంటి ఆటంకము లేకుండా సహకరించిన వారవుతారు.విజయనగరం నుండి నీలకుండీలు మీదుగా వచ్చే భక్తులు అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం లో అన్ని వాహనాలను పార్క్ చేసుకోవలెను . హనుమంతువాక జంక్షన్ నుండి వచ్చే వాహనాలు సెంటర్ జైలు దగ్గరలో ఉన్నటువంటి న్యూ గోశాల వద్ద పార్కింగ్ కు కేటాయించిన స్థలంలో వారియొక్క వాహనాలను పార్కింగ్ చేసుకోనిరావలెనుఎన్ .ఏ .డి , పెందుర్తి నుండి వచ్చే అన్ని వాహనాలు వేపగుంట జంక్షన్ మీదగా సింహపురి కాలనీ చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్లేస్ లో మరియు ఓల్డ్ గోసాల వద్ద ఉన్నటువంటి సాయి నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకొని రావలెను.కావున విశాఖపట్నం నగర ప్రజలు, నగర ట్రాఫిక్ పోలీసువారి సూచనలు పాటించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## ఆచార్య డివిఆర్ మూర్తిని ఘనంగా సత్కరించిన పిఆర్ఎస్ఐ విశాఖ చాప్టర్ సభ్యులు



**విశాఖపట్నం, జూలై, 18, ప్రభాతవార్త**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి గా నియమితులైన సందర్భంగా ఆచార్య డి వి ఆర్ మూర్తి ని పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా(పి అర్ ఎస్ ఐ) విశాఖ చాప్టర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం విశాఖ శాఖ అధ్యక్షుడు, హెచ్ పి సి ఎల్ , మేనేజర్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఎమ్ కె వి ఎల్ నరసింహం మాట్లాడుతూ మా పి అర్ ఎస్ ఐ విశాఖ చాప్టర్ పూర్వ అధ్యక్షులు గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ఘనత డివవి ఆర్ మూర్తి దే నని కొనియాడారు. అనంతరం పి ఆర్ ఎస్ ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యు ఎస్ శర్మ మాట్లాడుతూ 2017 సంవత్సరం లో ఆచార్య డి వి మూర్తి చైర్మన్ ఉన్న సమయంలో ప్రప్రథమం గా విశాఖ లో పబ్లిక్ రిలేషన్ సొసైటీ 39వ జాతీయ పబ్లిక్ రిలేషన్స్ మూడు రోజుల సదస్సు ను కూడా నిర్వహించిన ఘనత మూర్తి దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ సభ్యులు గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ పి ఆర్ వో ఎన్ నాగేశ్వర రావు, వాగ్దేవి స్కూల్ ప్రిన్సిపల్ ఎమ్ వి వి సత్యనారాయణ, విశ్రాంత ఎన్ టి పి సి మేనేజర్ పబ్లిక్ రిలేషన్స్ బివి విజయ ప్రసాద్, కె ఎ రఘు వీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 28న పాడేరు మోదకొండమ్మ శాకాంబరి మహోత్సవాలు

**పాడేరు, జూలై18, ప్రభాతవార్త:**

ఈనెల 28వ తేదీ ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ శాకాంబరి అలంకరణ ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్,మత్స్యరాస విశ్వేశ్వరరాజు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాకంబరి అలంకరణ ఉత్సవాలు సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం భారీ అన్నసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని కావునా భక్తులు అదిక సంఖ్యలో హాజరై అమ్మవారి శాకంబరి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు,ప్రధానక్యాదర్శి కోటిబాబునాయుడు విజ్ఞాప్తి చేసారు.




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

26

శుక్రవారం, 19 జూలై, 2024




# మన్యంలో ఎడతెరిపి లేని వర్షం

- పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు, వాగులు, వంకలు- నిండుకుండల్లా వరిపంట పొలాలు
- వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన గిరిజన రైతులు



చింతూరు : ఉధృతంగా ప్రవహిస్తున్న అన్నవరం వాగు

వార్తలు లోపలి పేజీల్లో



పాడేరు : మోదాపల్లిలో కురుస్తున్న వర్షం

# రాష్ట్ర అభివృద్ధికి మీ వంతు పాత్ర పోషించాలి

- సిఐఐ వ్యాపారవేత్తల సమావేశంలో ఎంపి శ్రీభరత్




9లో



అనకాపల్లి జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన దీపికను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. - ఎలమంచిలి, ప్రభాతవార్త

# జగన్నాథ స్వామి తిరుగు రథయాత్రలో వంశీకృష్ణ

- ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు



9లో

# ఏయూ ఇంచార్జి వీసీగా ఆచార్య జి.శశిభూషణరావు

**విశాఖపట్నం,జూలై 18 ప్రభాతవార్త**



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇచార్జివీసీగా ఆచార్య జి.శశిభూషణరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఉన్నత విద్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఆచార్య శశిభూషణరావు ఏయూలో ఇంచార్జి వీసీగా పదవీ బాధ్యతలను స్వీకరించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్స్ ఆచార్య ఏ.నరసింహారావు , ఎం.వి. ఆర్.రాజు, జి.గౌరీశంకర్, ఎన్.విజయ్ మోహన్, ఆచార్య చల్లా రామకృష్ణ , వర్సిటీ ఆచార్యలు, పరిశోధకులు, విద్యార్థులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ ఈసీఈ విభాగం సీనియర్ అచార్యునిగా ,ఇం జనీ రింగ్ కళాశాల ప్రిన్సిపాల్గా ఆచార్య జి.శశిభూషణరావు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన 35 సంవత్సరాల సుదీర్ఘభోధన అనుభవం కలిగి ఉన్నారు. ఏయూలో నుంచి ఈసిఈలో బిటెక్, జెఎన్టి యూ నుంచి ఎంటెక్, ఉస్మానియా వర్శిటి నుంచి పిహెచ్డిలను పూర్తి చేశారు. ఆచార్య శశిభూషణ రావుకు 5 పేటెంట్లు సైతం ఉన్నాయి. ఆయన పర్యవేక్షణలో 51 మంది డాక్టరేట్లను అందుకున్నారు. ఆయన 275కు పైగా పరిశోధన పత్రాలను వివిధ స్కోపస్ జర్నల్స్లో ప్రచురించారు. ఆచార్య శశిభూణరావు 5 పాఠ్యపుస్తకాలను వివిధ పుస్తకాలలో 11 చాప్టర్స్ను రచించారు. 2008 సంవత్సరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్టబెస్ట్ అకడమీషియన్ అవార్డును బెస్ట్ రీసెర్చర్ అవార్డును అందు కున్నారు. ఆయన పర్యవేక్షణలో 9 రీసెర్చ్ ప్రాజెక్టులను పూర్తి చేశారు. వివిధ జర్నల్స్కు ఎడిటర్గా వ్యవహరించారు.

# అగనంపూడి వద్ద మళ్లీ టోల్గేట్ ఏర్పాటు?




9లో

హెల్మెట్ వినియోగంపై

# బీచ్ రోడ్డులో వన్ కే రన్




9లో

వర్షాలు, సీజనల్ వ్యాధులపై ...

# అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



9లో

ఎట్టకేలకు ఆరోగ్యశ్రీ రికార్డులలో .. 6లో

# ఆమెను బతికించారు

## మురుగు కాలువలో .. నవజాతి శిశువు మృతదేహం

**విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త**

మురుగు కాలువలో నెలలు నిండని నవజాతి శిశువు మృత దేహాన్ని స్థానికులు గుర్తించారు. సభ్యసమాజం తలదించే దుకునేలా జరిగిన ఈ ఘటన మల్కాపురం పోలీస్స్టేషన్ పరిధి శ్రీహరిపురం కారాడ వీధిలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 58వ వార్డు కారాడ వీధిలో మురుగుకాలువలో ఒక పసికందు మృతదేహం పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే మల్కాపురం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు ఆరా తీశారు. పపికందు మృతదేహం గుర్తించామని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్కి తరలించా మన్నారు. అయితే అది ఎవరికి చెందినదో వివరాలు తెలియాల్సి ఉందని,ఇది అక్రమ సంబంధం వల్ల జరిగే సంఘటనగా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు గర్భిణులు ఎవరెవరు న్నారు. ఆశవర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంల ద్వారా సమాచారం రాబడుతున్నామని, ఐదునెలల ఆడపిల్లగా వైద్యులు నిర్ధారించారని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

పోలీసులపై వీరంగం సృష్టించిన ....

# మందుబాబులపై కేసు




9లో

# బాధితుల ఖాతాల్లోకి సైబర్ క్రైమ్ డబ్బు

-13,000 మంది నుంచి రూ. 100 కోట్లు స్వాహా - ఫ్రీజ్ కాబడిన నగదు రూ. 18 కోట్లు - మొదటి విడతలో 150 మంది ఖాతాల్లో రూ. 4 కోట్ల 65 లక్షలు జమ - విశాఖ నగర కమిషనర్ శంఖబ్రత బాగ్చి



9లో

వైసిపి పాలనంతా ..

# కుంభకోణాలమయమే


- టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ




9లో

# గిరి ప్రదక్షిణ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

- పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి




6లో



## వెదురుపర్తిలో పశు గర్భకోశ శిబిరం



కసింకోట జూలై, 18, ప్రభాతవార్త

కసింకోట మండలంలోని వెదురుపర్తి రైతు సేవా కేంద్రం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ , విశాఖపట్నం వారి సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల మిషన్ నిధులతో కసింకోట పశువైద్యాధికారి డాక్టర్ అల్ఫోన్స జార్జ్ ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరాన్నిగురువారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి శనివాడ అరుణ,వైస్ ప్రెసిడెంట్ అల్లవరపు కొండయ్య,ఎంపిటిసి కొత్తెం రాము, కూటమి నాయకులు కుకల వెంకటరమణ, పందాల ఎల్లయ్య నాయుడు,సగరపు సన్యాసినాయుడు, కాండ్రేగుల వెంకటరమణ, మదిని రాజా నాయుడు, మరియు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బెహరా ప్రసాద్ రావు గారు, పశు గణభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బి రామ్మోహన్ రావు గారు, అనకపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ బి సౌజన్య హాజరయ్యారు. డా. బి ప్రసాద రావు గారు మాట్లడుతూ పిండ మార్పిడి పద్ధతి గురించి, లింగ వీర్య నిర్ధారిత ద్వారా ఆడపెయ్యల పుట్టించడం గురించి వివరించారు.డా అల్ఫోన్సా జార్జ్ మాట్లాడుతూ శిబిరానికి వచ్చిన 54 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. ఖనిజ లవణా మిశ్రమాన్ని అందరికీ ఉచితంగా అందించారు మరియు ఇతర మందులను అందించామని తెలిపారు.20 పెయ్యలకు నట్టల నివారణా మందుని అందజేశామని తెలియజేశారు.సస్త్ర చికిత్స నిపుణులుడా పి భాను బాబు,డాక్టర్ శివ గర్భ కోశ పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గస్థాయి పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం అనకాపల్లి నుంచి సిబ్బంది వచ్చి పశువులన్నిటికీ పేడ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య ,డాక్టర్ చైతన్యమని,1962 సిబ్బంది గోపాలమిత్ర రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్ల అనకాపల్లి రోడ్‌కు మోక్షం

అనకాపల్లి, జూలై, 18, ప్రభాతవార్త



అనకాపల్లి బైపాస్ జంక్షన్ నుండి గవర్ల అనకాపల్లి తోటాడ జంక్షన్ మీదుగా పడవాడ వెళ్లే రహదారికి తాత్కాలికంగా మోక్షం లభించింది. ఈ రహదారికి ఇరువైపులా తుప్పలతో పూడుకు పోవడం వల్ల రోడ్ ఇరుకై పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చీకటి పడితే ఆ రోడ్డు లో ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది. ఆ ప్రాంతం వారు చెప్పడంతో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశు రాం. శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ఎన్ఆర్జీఎస్ పనుల ద్వారా జంగిల్ క్లీన్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఇరువైపులా తుప్పలు తొలగించడంతో ఎమ్మెల్యే సుందరపుకు ఆ ప్రాంతం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గవర్ల అనకాపల్లి కూటమి నాయకులు. పొలమరశెట్టి మురళి, బొడ్డేడ రాము, దాడి జగన్నాధ రావు, దాడి రమణ బాబు, చదరం భాస్కరరావు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వ్రతకల్పం

### 108 మంది దంపతులతో ప్రత్యేక వ్రతం



పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త

ఆషాడ బహుళ శుద్ధ ఏకాదశి సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ఆడిటోరియంలో శ్రీశ్రీ సత్యనారాయణ స్వామి కదా ఆధ్యాత్మిక రహస్య ప్రవచనంతో కూడిన సామూహిక వ్రతకల్పం నిర్వహించారు. బెంగళూరు నుండి విచ్చేసిన రాజయోగి బి.కె.మంజునాథ్ 108 మంది దంపతులతో సామూహిక వ్రత కల్పాన్ని నిర్వహించడంతో పాడేరులో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే కొ ట్ట గు ల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్భ నరసింగరావు,కొట్ట గు ల్లి సింహాచలం నాయుడు,రమాదేవి,బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు బికే విజయ, లక్ష్మి, శారద, స్థానిక సంస్థ నిర్వాహకులు ఈశ్వరరావు, సుబ్రమణ్యం, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వ్రతానికి వందలాది మంది భక్తులు హాజరయ్యారు.

## గంజాయి కేసులో ముద్దాయికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, జూలై, 18, ప్రభాతవార్త

గంజాయి కేసులో ముద్దాయికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయలు జరిమానా ను పదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు విధించింది. అనకాపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ. 02.11.2018న నమోదైన కేసులో నిందితుడైన బుల్లా రాజు కు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు. తేది.02.11.2018 న ఉదయం అనకాపల్లి టౌన్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఏఎస్ఐ వి. అప్పారావు సిబ్బంది తో 11.00 గంటలకు అనకాపల్లి సిటీ పబ్లిక్ స్కూల్ వద్ద అనకాపల్లి మెయిన్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వైపుకు ఒక వ్యక్తి బ్యాగ్ తగిలించుకొని వెళుతుండగా పట్టుకుని ప్రశ్నించగా తన పేరు బొల్లా రాజు అని, తనది నూజివీడు అని తెలిపారన్నారు. బేగును పరిశీలించగా ఎనిమిది కేజీలు గంజాయి ఉందని తెలిపారు . అనకాపల్లి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు . ఎస్సై చక్రధర్ రావు న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారని, తదుపరి విచారణ పూర్తయిన తర్వాత పదోవ అదనపు జిల్లా న్యాయమూర్తి నందనవనం శ్రీవిద్య ముద్దాయి అయిన బొల్లా రాజు కు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్పీ తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అధికారుల ర్యాలీ




అనకాపల్లి, జూలై, 18, ప్రభాతవార్త

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్య, ఎం.ఎంకోర్టు మెజిస్ట్రేట్ బి.వి.విజయలక్ష్మి , పి.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ యువత ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనకాపల్లి కోర్టు నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ప్లే కార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కోర్టుకు సమర్పించిన యాక్సిడెంట్ డేటా ఆధారంగా ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని వీరందరూ కేవలం హెల్మెట్ ధరించక పోవడం వలనే ఇంతమంది పౌరులు చనిపోయారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదాల తీవ్రత గుర్తించి ముఖ్యంగా యువత, విద్యార్థులు ద్విచక్ర వాహనాన్ని వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, టౌన్ ఎస్సై రమణ అనకాపల్లి టౌన్, ట్రాఫిక్ పోలీసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## అగ్రి బాధితులకు సహాయం..

నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్త



అనకాపల్లి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన అగ్ని బాధితులకు ఆ గ్రామ మత్యకార యువకులు అండగా నిలిచారు. మండలం లోని రాజయ్యపేట గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయి నిర్వాయి స్థితిలో ఉన్న పిక్కి పాపయ్యమ్మ కి పలువురు సహాయం అందజేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచన మేరకు రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 25 కేజీలు బియ్యం 20000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ నాయకులు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, ఎంపీటీసీ, పిక్కి సత్తియ్య, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి కోటి, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, వాసపల్లి రాము, మడదా రాంబాబు, పిక్కి దేముడు, వాసపల్లి శివాజీ, కారే రాము మైలపల్లి ప్రసాద్, ఏరిపల్లి బంగారి, పిక్కి రాంబాబు, పిక్కి రమణ, వాసపల్లి బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తెమ్మతల్లి పండుగ.. వేలాదిగా వచ్చిన భక్తులు..



నక్కపల్లి, జూలై, 18, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో గురువారం సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. ప్రతీ ఏటా ఆషాఢమాసం గురువారం నాడు అమ్మవారి పండుగ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందు కు సంబంధించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనేక గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకూ చినదొడ్డిగల్లులో సత్తెమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో క్యూలైన్లు భక్తులతో నిండి పోయాయి. సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ సన్నిబాబు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. చినదొడ్డిగల్లు హైవే నుంచి గ్రామానికి వెళ్లే ప్రధానరహదారి భక్తజనంతో కిక్కిరిసిపోయింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం జూలై, 18, ప్రభాతవార్త

స్థానిక చిట్టి వలస సబ్ స్టేషన్ లో 11/కేవీ చిట్టివలస మరియు 11కేవీ తగరపువలస ఫీడర్స్ పై మెయింటెనెన్స్ వర్క్స్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా లో దిగువ తెలిపిన ప్రాంతాలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3పోలాకి శ్రీనివాస రావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తగరపువలస మెయిన్ రోడ్డు, చిట్టివలస, కొత్తపేట, సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట, గణేష్ థియేటర్ రోడ్డు, ఆదర్శ్ నగర్, సప్తగిరి లేఅవుట్, జూట్ మిల్ క్వార్టర్స్ లైన్, రామన్నపేట, ఈ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## హెల్మెట్ లేని డ్రైవింగ్ చాలా ప్రమాదకరం....





ఎలమంచిలి,జూలై, 18, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని కార్లు ఇతర వాహనాలు నడిపేవారు సీట్లు బెల్టు ధరించాలని నిబంధనలు కచ్చితంగా పాటించాలని సీనియర్ సివిల్ జడ్జ్ పి విజయ పిలుపునిచ్చారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వన్ కే వాక్ చైతన్య ర్యాలీ స్ఫూర్తి యువత వాహన చోటుకులు పాటించాలని రోడ్డు ప్రమాదాలు లేని నగరంగా తీర్చిదిద్దాలని ఏదో పలికారు రోడ్డు సేఫ్టీని పెంచాలని సూచించారు హెల్మెట్ వినియోగం దాని ఆవశ్యకత ప్రయోజనాలు తెలుపుతూ ఎలమంచిలి న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వన్ కే వాక్ పేరుతో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ధూళి నూకరాజు, ఉపాధ్యక్షులు పివి రమణ, న్యాయవాదులు డి వెంకట్రావు, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎలమంచిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా హెల్మెట్ ధారణ తప్పనిసరి అంటూ నినాదాలు చేశారు

## జర్నలిస్టులపై విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలు దురదృష్టకరం : టిడిపి

వి.ఆర్.పురం, జూలై, 18, ప్రభాతవార్త

మీడియా సమావేశం పెట్టి,ప్రత్యక్ష ప్రసారం లోనే అదే మీడియా ప్రతి నిధులు, ఛానళ్ళ యాజమానుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యుడు,వైసిపి నాయకుడు విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలు దుర దృష్టకరమని, తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఎల్లప్పుడు మద్దతుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు, ఆ పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురకా కన్నారావు, ఆ పార్టీ నాయకులు బీరకా సూర్య ప్రకాష్ రావు, బొర్రా నరసింహరావు, ముత్యాల సిద్దు, బొర్రా నరేష్, మల్లిఖార్జునరావు, గొంది చంద్రయ్య, శేఖర్, సుదర్శన్ , అది, సూరి తపాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీ రాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్‌గా డి.ఎల్.పి.ఓ. పి.ఎస్.కుమార్ నియామకం

పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త




రాష్ట్ర పంచాయతీ రాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్‌గా డి.ఎల్.పి.ఓ. పి.ఎస్.కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామపంచాయతీ అధికారి టి. కొండల రావు అధ్యక్షతన గురువారం పాడేరు ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో అల్లూరి సీతారామరాజు జిల్లా శ్రీ జిల్లా గ్రామపంచాయతీ అధికారి %ు%. కొండల రావు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.రాష్ట్ర పంచాయతీ రాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్‌గా డి.ఎల్.పి.ఓ. పి.ఎస్.కుమార్ శాలువాలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ లో ఉన్న 11 మండలాల పాడేరు డివిజన్ పంచాయతీ విస్తరణాధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యంలో దంచి కొట్టిన వాన - పొంగి ప్రవహించిన అన్నవరం వాగు

### గిరిజన గ్రామాలకు స్తంభించిన రాకపోకలు



వి.ఆర్.పురం, జూలై, 18, ప్రభాతవార్త

మన్యంలోని వి.ఆర్.పురం మండలంలో గురువారం రోజంతా వర్షం దంచి కొట్టింది. ఏక బికిన కురిసిన వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో వి.ఆర్.పురం, చింతూరు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వెంబడి గల అన్నవరం లెవల్ చప్ట పై నుండి వరద పెద్ద ఎత్తున ప్రవహించింది. దీంతో ఆ మార్గంలోని సుమారు 20.గిరిజన గ్రామాల ప్రజలు అత్యవసర పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎంతకు వాగు శాంతించక పోవటంతో, గంటల తరబడి, చప్ట వద్దనే జనం పడిగాపులు కాయాల్సి వచ్చింది. రెవెన్యూ, పోలీస్ అధికారులు, సిబ్బంది చప్ట వద్ద పరిస్థితిని సమీక్షంచారు. గజ ఈ తగాళ్ళు, తాళ్ళ సహాయంతో, చప్టకు ఇటు నుండి అవతల వైపుకు, అవతల వైపు నుండి ఇవతల వైపుకు కష్టంగ ప్రజలను చేరవేశారు.

## రోడ్డు భద్రతపై రహదారి వినియోగదారులకు అవగాహన

పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా హుకుంపేట జిల్లా రవాణా అధికారి కార్యాలయం ఆవరణలో రహదారి వినియోగదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అల్లూరిజిల్లాలో 2023-2024 డేటా ప్రమాద వృద్ధి రేటు 43.75% పెరుగుదల మరియు మరణాల రేటు 70% పెరుగుదలగా నమోదు అయ్యాయన్నారు.జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూచనల ప్రకారం జిల్లాలో నిత్యం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో రోడ్డు భద్రతా వినియోగదారులకు రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు తగ్గించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతలో మరణాల రేటును తగ్గించడం గురించి అవగాహన చేసారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల బాధితులలో ప్రాథమిక ప్రథమ చికిత్స చికిత్సలను వివరించారు.అవగాహనలో పాల్గొన్న వారందరికీ రోడ్డు ప్రమాదాలలో గోల్డెన్ అవర్‌ను వివరించారు-ఎవిఎంఐ కోడివాసు,పరిపాలన అధికారి జి శ్యామ్ ప్రభు,జిల్లా రవాణా అధికారి %ూ%.లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులుకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం శంకుస్థాపన



అరకులోయ, జూలై, 18, ప్రభాతవార్త

అరుకులోయ మండలం పద్మపురం పంచాయితీ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం శంకుస్థాపన చేశారు. 10 లక్షల వ్యయంతో 240 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణపు పనులు జరగనుండగా, కాలనీవాసులు ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రంజపల్లి ఉషారాణి, పద్మాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, అరుకులోయ టౌన్షిప్ ఎంపీటీసీ సభ్యులు దురియా ఆనంద్, అరుకు అసెంబ్లీ వైసిపి ముఖ్య నాయకులు కమ్మిడి అశోక్, జన్నీ నరసింహ మూర్తి, ముఖీ సాంబ, రాజ్ కుమార్, శుక్ర (పాస్టర్), బిపంచాయితి రాజ్ డి ఈ రామం మరియు పంచాయితీ, సచివాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినుములూరు ఆరోగ్య ఉపకేంద్రంలో ఇంటింటా వైద్య సేవలు..

పాడేరు, జూలై, 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మినుములూరు ఉపకేంద్రంలోని గ్రామాలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఇంటింట వెల్లి వైద్య ఆరోగ్య సేవలు గురువారం నిర్వహించారు.పాడేరు మండలం జీడిపగడ, అల్జెరు, బంగారం మెట్టా , బిర్మిశాల ,చింతగున్నలు, మాదిగ బందా, వరం కూర, వనుగుకుపల్లి, తామర పల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క వ్యక్తి యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అనారోగ్యంతో ఉన్నవారికి చికిత్స చేసి మందులు అందజేశారు.చలి జ్వరంతో బాధపడుతున్న వారికి ఫస్ట్ డోస్ గా క్లోరోకిన్ మాత్రలు దగ్గరుండి మ్రింగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ఈఓ జి. సింహాద్రి, హెచ్ వి వరలక్ష్మి పాత్ర, సరోజిని, హెల్త్ అసిస్టెంట్స్ శెట్టి నాగరాజు, కే లక్ష్మణరావు , చలం, పడాల్, నాగరాజు, వైవి రమణ పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### జిల్లా ఎస్పీ దీపికను ఆదేశించిన స్పీకర్ అయ్యన్న.

నర్సీపట్నం జూలై, 18,, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా గంజాయి వ్యాప్తి పెరగడం వల్ల ప్రధానంగా యువత చెడిపోవడమే కాకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ను ఆదేశించారు. ఎస్పీ దీపిక పాటిల్ గురువారం నర్సీపట్నంలో స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏజెన్సీలో పండిస్తున్నా, జిల్లాలోని మైదాన ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి దొరకుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తీసుకుంటున్న యువత పెడదారిలో పడుతున్నారన్నారు. జిల్లాలో నేరాల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## డిజిటల్ నాలెడ్జ్‌పై అవగాహన అవసరం

### నేచర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ - వికాస్ బాలరాజు



అరకులోయ, జూలై, 18, ప్రభాతవార్త

డిజిటల్ నాలెడ్జ్ పై గిరిజన యువతి యువకులు అవగాహన కలిగి ఉండాలని నేచర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వికాస్ బాలరాజు అన్నారు. గురువారం అరకులోయ నేచర్ క్రియాశీల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమం లో యువతి యువకులను ఉద్దేశించి నేచర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వికాస్ బాలరాజు మాట్లాడారు. గిరిజన యువతి, యువకులు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి రాయితీ లపైన, ప్రభుత్వ పథకాలపైన, వివిధ యాప్ ల ద్వారా డిజిటల్ నాలెడ్జిలపై కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే గిరిజన చట్టాలు, హక్కులపై తెలుసుకొని ఉండాలని చెప్పారు. పంచాయితీ స్థాయిలో జరిగే గ్రామ సభల ద్వారా స్థానిక సమస్యలనుపరిష్కరించుకోవాలని, నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చదువుకొనే ప్రతి యువతీ, యువకులకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. డిగ్రీ, పిజీ చదువుకునే యువతి, యువకులకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నామని, కచ్చితంగా యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత కోసం శిక్షణ సెంటర్ నేచర్ స్వచ్ఛంద సంస్థ ప్రాంగణంలో అందుబాటులో ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి ఒక్క గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమానికి గన్నెల, లోతేరు ఇరగాయి పంచాయతీలకు చెందిన యువతి యువకులు హాజరు కాగా, కార్యక్రమం లో నేచర్ సిబ్బంది, ప్రతి నిధులు ప్రసాద్, అద్దు, గౌరీ శంకర్, పి రవికుమార్ టి. సంతోష్ కుమార్, అజయ్ నాగేశ్వరరావు సుమన్, మౌనిక, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## 21న విశ్వకోయ గొండి భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

### సంఘం రాష్ట్ర నేత తుష్టి జోగారావు పిలుపు

వి.ఆర్.పురం, జూలై, 18, ప్రభాతవార్త



ఈ నెల 21.న విశ్వ కోయ, గొండి భాషా దినోత్సవాన్ని ప్రతి ఆదివాసి సోదరులు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి. జోగారావు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని రేఖపల్లి గ్రామంలో వేటకాని మల్లయ్య అధ్యక్షతన ఆ సంఘం ముఖ్య కార్యాకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో జోగారావు పాల్గొని మాట్లాడారు. ఆదివాసిల అస్తిత్వం, మన సంస్కృతీ, సంప్రదాయాలు, జాతి ఉనికి, జాతి భవిష్యత్తు అన్ని మన భాష మీదనే ఆధారపడి ఉన్నాయన్నారు. జాతి భాష అనేది లేకపోతే, మన గుర్తింపు కోల్పోతామని, తద్వారా మన రిజర్వేషన్లకే ఎసరు వస్తుందని జోగారావు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఆదివాసి నాయకులు పాయం లక్ష్మణ్ రావు, వి రాజేశ్వరి, సి.హెచ్ రాములమ్మ, సంకూరమ్మ, శాంత కుమారి, ఉమా మహేశ్వరి, సంజీత, సంధ్యరాణి , అంజలి దేవి,తదితరులు పాల్గోన్నారు.

## ప్రమాదంలో నష్టపోయిన బోటు యజమాని కుటుంబాన్ని ఆదుకోవాలి...!

### ప్రభుత్వానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

భీమునిపట్నం జూలై, 18, ప్రభాతవార్త





ప్రమాదవశాత్తు సముద్రంలో కొట్టుకుపోయిన మరబోటు యజమాని కుటుంబాన్ని, కళాశీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. భీమిలి జోన్ 3 వ వార్డు ఎగువపేట గ్రామానికి చెందిన దూడ దాసు అనే వ్యక్తి యొక్క ఐ ఎన్ డి - ఏపి -వీఎస్ - ఎమ్ఎమ్ - 245 నెంబర్ గల బోటు రెండురోజుల క్రితం పూడిమడక ప్రాంతంలో వేటకోసం వెళ్లి ప్రమాదవశాత్తు సముద్రంలో కొట్టుకుపోయిందని గంటా నూకరాజు తెలియజేసారు. వేటకు వెళ్లే సమయానికి డ్రైవర్ గరికిన అప్పారావుతో కలిపి ఏడుగురు కళాశీలు గరికిన కొండబాబు, వాసుపల్లి ఎల్లాజీ, గరికిన ఎల్లాజీ, పుక్కళ్ళ నల్లయ్య, వాసుపల్లి నూకరాజు, గరికిన నూకన్న ఉన్నారని అన్నారు. అదృష్టం వరించి ఎటువంటి ప్రాణనష్టం జరగకపోయినప్పటికి మరబోటు పూర్తిగా నీటమునగడం వలన సుమారుగా 40 లక్షల వరకు ఆస్తినష్టం సంబవించిందని అన్నారు. అదేవిధంగా బోటును ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న కళాశీలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉంది. దయచేసి బోటు యజమాని కుటుంబాన్ని, కళాశీలను ఆర్థికంగా ఆదుకోవడంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ చొరవచూపాలని అదేవిదంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, దక్షిణం నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేసేవిధంగా చేయాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

## బస్కి పంచాయితీ లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### సిపిఎం నాయకుడు - రామారావు డిమాండ్

అరకులోయ, జూలై, 18, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని బస్కి పంచాయితీ పరిధిలో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, వైద్య సేవలు అందివ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు. గురువారం మారుమూల బస్కి పంచాయితీ పరిధిలోని కొర్రాగుడ, కంజరితోట, బరెంగి బంద గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బస్కి పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో వైద్య శిబిరాల అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పలువురు గిరిజనులు తలనొప్పి, కడుపు నొప్పి, చలి జ్వరాలతో బాదపడుతున్నారని తెలిపారు. ఈ నేపద్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలని రామారావు డిమాండ్ చేశారు. కాగా బరెంగిబంద గ్రామంలోని పాఠశాల భవనం మరమ్మతులకు గురైందని, వర్షాకాలం లో కారిపోతుందని, దీనివలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలో 26 మంది విద్యార్థులున్నరని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నూతన పాఠశాల భవనం ను మంజూరు చేయాలన్నారు. కిల్లోగుడ గ్రామం నుండి విద్యార్థులు వాగులు, వంకలు దాటి పాఠశాల కి చేరుకుంటున్నారని, పిల్లలు ఇంటికి తిరిగి వచ్చే వరకు తల్లి దండ్రులు బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్నారని వాపోయారు. అదికారులు తక్షణమే స్పందించి బస్కి పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రామారావు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ఘన స్వాగతం

### ఎం జగన్నాధపురం నా సొంత గ్రామం ఎమ్మెల్యే సుందరపు..





ఎలమంచిలి,జూలై, 18, ప్రభాతవార్త





అచ్చుతాపురం మండలం ఎం జగన్నాధపురం లో గ్రామంలో గురువారం ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ విజయోత్సవ సభ అత్యంత ఘనంగా నిర్వహించారు. కొండకర్ల జంక్షన్ నుండి వందల బైకుల తో ర్యాలీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ ప్రకాష్ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం ఎం జగన్నాధపురం గ్రామం లో శ్రీ వినాయకుడు గుడి వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యలో ఎం జగన్నాధపురం గ్రామ మహిళలంతా మంగళహారతులు పట్టారు అనంతరం బహిరంగ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎం జగన్నాధపురం గ్రామం సుందరపు విజయ కుమార్ గ్రామం అని అన్నారు గత రాజకీయ నాయకులు కారణంగానే నేడు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని గత 15 సంవత్సరాలుగా పనిచేసిన ఎమ్మెల్యే భూ దోపిడీల కారణంగా అనేక మంది ప్రజలు ఇబ్బంది పడ్డారని మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజ్ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు వినాయకుడు గుడిలో దర్శించుకుని. అదేవిధంగా స్థానిక యువతకు పరిశ్రమల నందు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రధాన జగన్నాధపురం )లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను సందర్శన, పలు సూచనలు జారీ

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జగదీశ్వరరావు**



మధురవాడ, జూలై 18, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చినవాల్తేరు, దుర్గా బజార్ తోట గురువు, కొబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్ర ములను సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అడల్ట బిసిజి వాక్సిన్ సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈప్రోగ్రాం అధికారులు డా.బి ఉమా వతి, డిపిఎంఓ, బి నాగేశ్వరరరావు డెమో పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రైవేటు ఆసుపత్రులయాజమాన్యం నాగభూషణం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చదువులు- నైపుణ్యాలు అనే అంశం మీద ఉపన్యాస పోటీలు

మధురవాడ, జూలై 18, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల నందు సాహితీ స్రవంతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రిన్సి పాల్ డా.కెవి రమణ సహకారంతో చదవులు- నైపు ణ్యాలు అనే అంశం మీద ఉపన్యాస పోటీలు నిర్వ హించి ఉత్తమ ప్రతిభ బహుమతి జె శ్రుతికు ద్వితీయ బహుమతి ఎన్ వాసవికి తృతీయ బహుమతి, మరి కొంత మంది బాగా ఉపన్యాసించిన విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను తెలిపే పుస్తకములను బహుకరించారు. కె.నరసింహానాయుడు ముఖ్య అతిదిగా వచ్చి తన అమూల్యమైన సందేశంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. కె.స్వతంత్ర కుమార్, పీఈ లక్ష్మీ నారాయణ సత్యనారాయణ కేవిఎన్‌మూర్తి, బి.వెంకటరావు, కెమికల్ విభాగాధిపతులు డా.బివి లక్ష్మణరావు సిహెచ్ జయప్రకాష్ రెడ్డి, డి.దామోదర్ డాక్టర్ ఎస్ ప్రశాంతికుమారి పాల్గొన్నారు.

# అందరూ చూడాల్సిన సినిమా బ్రహ్మ షో విష్ణు



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

విశాఖలోని బ్రహ్మకుమారి స్థానికసేవా కేంద్రాల వారు బ్రహ్మాసో విష్ణు అనే ఒక గంట పది నిమిషాలు ప్రదర్శిం చబడే హిందీ సినిమా రిలీజ్ జూలై 20, 21వ తేదీలలో సురేష్ ప్రొడక్షన్స్ వారి ద్వారా సుప్రసిద్ధ సినీ డైరెక్టర్ ముప్పాలనేని శివ, డైరెక్షన్‌లో విడుదల అవుతున్న శుభ సందర్భంగా ప్రెస్‌మీట్ డాబాగార్డెన్స్ నందు గురువారం సినీ ప్రముఖుల సమక్షంలో నిర్వహించారు. బ్రహ్మ కుమారిస్ ప్రతినిధి రమ మాట్లాడుతూ సాక్షాత్తు భగవంతుని ప్రేరణతో ఒక సామాన్య మానవుడు మాదవునిగా ఎలా పరివర్తంచెందాడు అన్నదే బ్రహ్మ సో విష్ణు. ప్రపంచ దేశాల్లో సుమారు 142 దేశాల్లో ప్రజా పిత బ్రహ్మ కుమారిస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం అత్యున్నత ఆవార్డులు రివార్డుల్తో అప్రతి హతంగా సాగి పోతుంది. సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు, ప్రముఖ కొరియోగ్రాఫర్ నాగరాజు పట్నా యక్, జనచైతన్య శ్రీనివాస్, యోగా టీచర్ చంద్రశేఖర్, ధనుంజయ్ మేజిక్ మేత మెటీషియన్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

# ఆధిపత్య 'ఆశ'లేదు.. పదవులపై 'ధ్యాస'లేదు

**మండల బీజేపీ నేత మేడిబోయిన చక్రరావు స్పష్టీకరణ**



కొయ్యూరు, జూలై18, ప్రభాతవార్త

సాధారణ బిజెపికార్యకర్తగా చిత్తశుద్ధితో అంకితభావంతో ప్రజలకు చేతనైన సేవచేస్తూ తద్వారా పార్టీబలోపేతంలో పాత్రవహిస్తూ మందుకు సాగడమే తన ఉద్ధేశ్యంతప్పా, తనకు పార్టీలో ఆధిపత్యం సాధించాలనే ఆశలేదని, పదవులపై ధ్యాస కూడా లేదని మండల బిజెపినేత మేడిబోయిన చక్రరావు స్పష్టంచేసారు. మండలబిజెపి అధ్యక్షుడుగా తాను నియమింప బడుతున్నానంటూ జరుగు తున్న ప్రచారంలో వాస్తవంలేదన్నారు. బిజెపి సిద్ధాంతాలు, కేంద్రంలో ఉన్న బిజెపిప్రభుత్వపాలనకు ఆకర్షితుడునై, అలాగే స్వర్గీల లోకులగాంధీ ఏజన్సీ అభి వృద్ధికై పడ్డశ్రమకు ముగ్ధుడునై మాత్రమే సార్వత్రిక ఎన్నికలముందు టిడిపి నుండి బిజెపిలో చేరినట్టు ఆయనన్నారు. తన పనితనాన్ని మెచ్చి పార్టీపెద్దలు భవిష్యత్‌లో తనకు ఏదైనా పదవి ఇస్తే ఆ పదవికి న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# వాడేకొద్దీ ఎక్కువయ్యేది.. దొంగిలించలేనిది 'విద్య'

**బాలరేవుల విద్యార్థులకు పలకా బలపాలు అందజేసిన తహశీల్దార్ రాజేశ్వర్రావు**

కొయ్యూరు, జూలై18, ప్రభాతవార్త

ఎంతవాడితే అంతగా ఎక్కువయ్యేది, పరులచే దొంగిలించబడనిది ఒక్క విద్య మాత్రమేనని, ప్రతీ ఒక్క తల్లితండ్రులు విద్యయొక్క ప్రాముఖ్యత ను తెలుసుకుని తమ పిల్లలను బడిబాట పట్టించ చాలని కొయ్యూరు తహశీల్దార్ రాజేశ్వర్రావు అన్నారు. బాలరేవుల గ్రామంలో ప్రాథమికపాఠశాల విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర స్టేషనరీ సామాగ్రి అందించారు. ఆర్ఐసీతో దుమంతి సత్యనారాయణ. ఎంఈఓ చైతన్య. మండల సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వో పండయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లోవరాజు, ఓఎస్ ప్రసాద్, ఉపాధ్యాయుడు పురం అప్పారావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విలీన మండలాల్లో ఎస్.పి.పర్యటన

**చింతూరు- ఎటపాక రాణాల తనిఖీ**



చింతూరు జూన్ 18 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఎస్.పి.అమిత్‌బర్దర్ గురువారం చింతూరు, ఎటపాక పోలీసు రాణాలను తనిఖీ చేశారు. విలీన మండలాల పర్యటనకు వచ్చిన యస్.పి.ను చింతూరు ఎఎస్పి రాహుల్‌మీనా ఘనస్వాగతం పలికారు. ఎటపాక, చింతూరు పోలీసు స్టేషన్లను పరిశీలించిన ఆయన చత్తీస్‌ఘడ్, తెలంగాణా, ఒరిస్సా సరిహద్దులతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నిత్యం నిఘా ఉంచాలని, గంజాయి రవాణాను ఉక్కుపాదంతో అడ్డుకోవాలని అధికారులను, సిబ్బందికి ఆయన దిశ నిర్దేశం చేశారు. ఎఎస్పితో పాటు చింతూరు సిఐ గజేంద్ర, యస్.ఐ.శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# జీపీఎస్ ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేయాలి.. ఏపిటీఎఫ్ మండల శాఖ డిమాండ్

ఆనందపురం, జూలై 18, ప్రభాతవార్త

జీపీఎస్ ఉత్తర్వులను నిలుపుదల చేయడం కాకుండా ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడు జి గంగాధరుడు డిమాండ్ చేశారు. మండలం లోని వివిధ పాఠశాలల్లో గురువారం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిపి సమావేశం నిర్వహించారు.మండల ప్రధాన కార్యదర్శి పి.రమేష్, ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి వెంకటపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కె శ్రీనివాస్ జిల్లా నాయకులు సిహెచ్ కరుణాకరరావు, టి .రామకృష్ణారావు పాల్గొన్నారు.

# బాధితుల ఖాతాల్లోకి 'సైబర్ క్రైమ్' డబ్బు

**13 వేల మంది నుండి రూ.100 కోట్లు స్వాహా**

**ఫ్రీజ్ కాబడిన నగదు రూ. 18 కోట్లు**

**మొదటి విడతలో 150 మంది ఖాతాల్లోకి రూ. 4 కోట్ల 65 లక్షలు జమ**

**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైమ్, జూలై, 18,, ప్రభాతవార్త

సైబర్ నేరాళ్ళ చేతుల్లో సుమారు13 వేల మంది బాధితులు రూ . 100 కోట్లు వరకు నష్టపోయినట్టు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ గణాంకాలు చెబుతున్నాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. కాగా అందులో ఇతర ఖాతాలకు వెళ్లకుండా రూ. 18 కోట్లు వరకు ఫ్రీజ్ చేసినట్టు చెప్పారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల్లో నష్టపోయిన సొమ్మును బాధితుల ఖాతాల్లోకి జమ చేసే విధంగా చర్యలు చేపట్టినట్టు ఆయన చెప్పారు. అందులో భాగంగా మొదటి విడత సుమారు రూ. 4 కోట్ల 65 లక్షల డబ్బును 150 మంది బాధితుల ఖాతాల్లోకి జమ చేసే చర్యలను చేపట్టినట్టు తెలిపారు. నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు . సోషల్ మీడియాలో యాక్టివ్ ఉన్నవారు తమ సోషల్ మీడియా ఖాతాల నుంచి తమ వ్యక్తిగత సమాచారాన్ని తొలగించి, అప్రమత్తంగా ఉండాలన్నరు. . సైబర్ నేరగాళ్లు ప్రైవేట్ సమాచారాన్ని సేకరిస్తున్నారని, నకిలీ ఖాతాలు సృష్టించి అమాయకుల నుంచి డబ్బులు దండుకుంటున్నారని హెచ్చరించారు.తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదిస్తామనే తప్పుడు క్లెయిమ్‌ల బట్టె, విశ్వసనీయత లేని ఆన్లైన్ ట్రేడింగ్ యాప్స్, బెట్టింగ్ యాప్‌లో డబ్బును పెట్టుబడి పెట్టడం, యాప్‌లను వాటి నిర్వాహకులు నియంత్రించడం వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతారన్నాయి.. అటువంటి యాప్స్ ద్వారా డబ్బు సంపాదించడం అసాధ్యమని, ఆర్డర్ చేయకుండానే ఫెడ్ ఎక్స్, బ్లూడార్ట్, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి ఇ-కామర్స్ ప్లాట్ ఫారమ్‌ల ద్వారా ఎలాంటి డెలివరీని అందుకోవద్దని ప్రజలను హెచ్చరిస్తున్నట్టు తెలిపారు. సైబర్ నేరగాళ్లు తమ ముఖాలను మార్ఫింగ్ చేసే అవకాశం ఉన్నందున మహిళలు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ పేరిట నకిలీ ఖాతాలు సృష్టించి, మార్ఫింగ్ చేసిన చిత్రాలు, వీడియోలను ఆ ఖాతాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన కల్పిస్తున్న కూడా ఇంకా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూ ఉన్నారని, కావున వారి మాటలను చేదించవద్దనికోరారు.పోలీసులు నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన డబ్బులు పోగొట్టుకున్నట్లయితే, గోల్డెన్ అవర్ లో 1930 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే అప్రమత్తం అవడం ద్వారా పోగొట్టుకున్న డబ్బులను తిరిగి తెచ్చుకోవచ్చని, ఆలస్యం చేసినచో ఆ పోగొట్టుకున్న సైబర్ నేరస్తుల ఇతర ఖాతాల్లోకి బదిలీ చేస్తారన్నారు. మీడియా సమావేశం అనంతరం సైబర్ క్రైమ్ బాధితులకు వారి ఖాతాల్లోకి జమ కాబడిన నగదుకు సంబంధించిన పత్రాలను రిఫండ్ పత్రాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ఫకీరప్ప ,డిసిపి -2 తుహిన సిన్హా, సైబర్ క్రైమ్ సిఐ భవాని ప్రసాద్ ఉన్నారు.

# హైస్కూళ్ళను సందర్శించిన డిప్యూటీ డిఈవో పి.అప్పారావు



గొలుగొండ జూలై 18, ప్రభాతవార్త

మండలంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూళ్లను జిల్లా డిప్యూటీ డిఈవో పి అప్పారావు గురువారం సంద్శించారు. ఈ సందర్భంగా జోగంపేట, చోద్యం హైస్కూళ్లతోపాటు,ప్రవేటు పాఠశాల అర్‌కే పబ్లిక్ స్కూలును సందర్శన అనంతరం హైస్కూళ్లల్లో పదోతరగతి విద్యార్ధులతో మాట్లాడి పాఠశాల్లో ఉపాధ్యాయులు బోదనా విదానంపై అరాతీసారు. మండలంలో అన్ని పాఠశాల నిర్వహణ,విధ్యార్ధులు హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని అయా పాఠశాల ఉపాధ్యా యులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సత్యనారాయణ, ప్రదాన ఉపాధ్యాయురాలు వి.సరోజిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా మన్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు

పాడేరు, జూలై 18 ప్రభాతవార్త

బంగాళఖాతంలో ఏర్పాడిన అల్పపీడనంతో అల్లూరి జిల్లాలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మన్యంలో ఉన్న అన్ని మండలాల్లో భారీగా వర్షాలు కరవడంతో పంటపొలాల్లో వర్షపు నీరు చేరి నిండు కుండగా పొలాలు దర్శనం ఇస్తున్నాయి,అలాగే వర్షాలు ఎరతెరిపిలేకుండా కురుస్తున వర్షలతో రహదారులన్నీ జలయం కావడంతో పాటు మన్యంలో జాతీయరహదారి పనులు జరుగుతండటంతో రోడ్లన్నీ బురదమయంగా మారి వాహన రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. ఏజెన్సీలో జాతీయ రహదారి పనులు జరుగుతన్న రోడ్లన్నీ మట్టితో కూరికుపోయి వాహనాలు రాకపోకలకు ఇబ్బందులకుగా మారాయి.అలాగే రోడ్లు బురద మయంగా ఉండటంతో వాహనాలు జారిపోతూ ప్రమాదంగా మారాయి. వాహనచోదకులు ఏమాత్రం నిర్ల క్ష్యంగా వాహనాలు నడిపితే మాత్రం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మన్యంలో ఉన్న ప్రధాన గెడ్డలు మత్స్యగెడ్డ, రాళ్లగెడ్డ, రాయిగెడ్డ, అడ్డుమండ గెడ్డ, కొత్తపల్లి జలపాతం, మత్స్యగుండం, గెమ్మెలి గెడ్డలు పొంగి ప్రవహిస్తూ గ్రామాల రాకపోకలు స్థంభించుకుపోయాయి.

## విలేఖరులపై విజయసాయిరెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలపై ఖండన

కూనవరం, జూలై 18, ప్రభాతవార్త

విలేఖరులపై వైఎస్సార్‌సిపి రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూనవరం మండల విలేఖరులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన తదితర రాజకీయ పక్షాల నాయకులు విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమంతుల వెంకటరమణ, తెలుగు దేశం బిసి సెల్ నాయకులు సోముక సత్య నారాయణ లు వేరు వేరు ప్రకటనలలో తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవ బడే జర్నలిస్టులపై విలేఖరుల సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకర మన్నారు. ఆయనకు బేషరతుగా క్షమాణలు చెప్పాలని కూడా డిమాండ్ చేశారు.

# అల్పపీడన ప్రభావం.. కుండపోతగా వర్షాలు...!

**ఎడతెరిపిలేని వర్షాలతో స్తంభించిన జనజీవనం -పొంగిపొర్లుతున్న గోదావరి, శబరి నదులు**

**-కొండ్రాజుపేట కాజ్‌వేపై చేరిన వరదనీరు -గిరిజన గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**




కూనవరం, జూలై 18, ప్రభాతవార్త

ఓ పక్క అల్పపీడన ప్రభావంతో విలీన మండలాల్లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లా కూనవరం మండలంలో గురువారం రోజున 63.2 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. సుమారు 6అడుగుల మేరకు వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో పలు గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. జనజీవనం పూర్తిగా స్తంభించింది. రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారాయి.వర్షాల వల్ల ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. కొండ్రాజుపేట కాచ్‌వేపై వరదనీరు వచ్చి చేరింది.

## పొంగి పొర్లుతున్న గోదావరి, శబరి నదులు..

గోదావరి, శబరి నదుల నీటిమట్టం క్రమ క్రమంగా పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాలైన తెలంగాణా, చత్తీష్‌ఘడ్, ఒరిస్సాలలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరి, శబరి నదులు ఒక్కసారిగా పొంగిపొర్లుతూ ప్రవహిస్తున్నాయి. గురువారం రాత్రికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 19అడుగులకు చేరుకుంది. గత వరదలను దృష్టిలో పెట్టుకుని విలీన మండలాల ప్రజలు ఆందోళన చెందుతూ భీతిల్లుతున్నారు. పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా ప్రతీ ఏడాది వరదల వల్ల నష్టపోతున్నామని నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని కోరుతున్నారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా దృష్టిసారించాలని వారు కోరుతున్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో భూములను కోల్పోయిన వారికి రూ.14 కోట్లు చెల్లింపులు : సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్



రాజవొమ్మంగి, జూలై 18, ప్రభాతవార్త

రంపచోడవరం మండలం ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామశివారు వరకూ జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భూములను కోల్పోయిన వారికి రూ.14 కోట్లు పరిహారాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. కల్వర్టులు, పైపు లైన్లు, చేతిపంపులు, వీధిలైట్లు ఇలా వచ్చిన సమస్యలపై సంబందిత పంచాయతీ సర్పంచులు, తహాశీల్ధారు, యంపిడిఓలు కలిసి సంబంధిత కాంట్రాక్టరుకు సమస్యలను వివరిస్తారన్నారు. తహాశీల్ధారు డి.వి.సత్య నారాయణ, ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు, డిటిలు శ్రీధర్, అల్లి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ పాల్ బాబు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మాజీ సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, సర్పం చులు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, కుంజం జగన్నాధం పాల్గొన్నారు.

## వాగులు వద్ద నిఘా పెట్టండి : సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

తీవ్రంగా కురుస్తున్న వర్షాలు నేపద్యంలో వాగు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిసారించాలని సబ్‌కలెక్టర్ ప్రశాంత్ కుమార్ తహాశీల్ధారు సత్యనారాయణ, డిప్యూటీతహాశీల్ధారు అల్లి సత్యనారాయణలకు సూచించారు. 18 తేదీ "వాగు వద్ద కాలుజారి గిరిజన యువకుడు మృతి" అంటూ వార్త వెలువడిన విషయం తెలిసిందే. ప్రయాణాలు సమయంలో వాగులు దాటేప్పుడు ప్రమాదాలు జరిగే ప్రాంతాలపైఅవగాహన కల్పించాలని సబ్‌కలెక్టర్ అన్నారు.

# హెల్మెట్ వినియోగం తప్పనిసరి

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

హెల్మెట్ వినియోగం దాని ఆవశ్యకత ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ గురువారం ఉదయం బీచ్ రోడ్డులోని కాళీమాత టెంపుల్ నుంచి పోలీస్ మెస్ వరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 1కె వాక్ (చైతన్య ర్యాలీ) ఉత్సాహంగా సాగింది. కొంతమంది పోలీస్ సిబ్బంది ఇతర విభాగాల సిబ్బంది హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అందరిలో స్ఫూర్తి నింపారు. జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధిర ప్రసాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పోలీస్ కమిషనర్ ఎస్ బాగ్చీ జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి ఎం వి శేషమ్మ, ఇతర న్యాయమూర్తులు జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బెవర సత్యనారాయణ న్యాయవాదులు వివిధ శాఖల అధికారులు కోర్టు అధికారులు సిబ్బంది నగర పౌరులు కోర్టు అధికారులు సిబ్బంది, నగర పౌరులు కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

# వర్షాలు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

భారీ వర్షాలు ఈదురు గాలులు సీజనల్ వ్యాదులపై జిల్లా కలెక్టర్లను ఇతర అధికారులను అప్రమత్తంగా చేస్తూ గురవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధిర ప్రసాద్. తగిన విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. మలేరియా, డెంగీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. మెడికల్ కిట్లను అందు బాటులో ఉంచుకోవాలని విద్యార్థులు ఉండే వసతి గృహాల్లో మెస్సులను ఏర్పాటు చేయాలని మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. విశాఖ జిల్లా నుంచి రెవెన్యూ అధికారి కె మెహన్‌కుమార్, డిఎంహెచ్ఓ జగదీశ్వరరావు జీవీఎంసీ వాటర్ సప్లై ఎస్ ఈ రవికుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# నాగాపురంలో ఎంవివి వర్ధంతి

గొలుగొండ జూలై 18, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే దివంగత మెట్టడం వీరవెంకట సత్య నారాయణ 17వర్ధంతి సిహెచ్ నాగాపురంలో తెలుగు దేశం పార్టీ అధ్వరంలో ఘనంగా నిర్వహించారు. నాగాపురం మాజీ సర్పంచ్ కోలగాన రామారావు, పార్టీ సీనియర్ నాయుకులు బొప్పన ప్రసాద్ అధ్వర్యంలో గ్రామంలో ఉన్న ఎంవివి విగ్రహనికి పూలమాలవేసి ఘనగంగా స్మరించారు. ఎంవివి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గొలుగొండ మండలంలో మారుమూల గ్రామంగా ఉన్న నాగాపురంకు బ్రిడ్జి నిర్మాణం చేసి ఎన్నో స్వత్సరాలుగా సమ్యను పరిష్కారం చేసారన్నారు. ఎంవివి అమర్‌రహేంటూ నినాదాలు చేసారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నౌకాదళానికి గీతం విద్యార్థి ఎంపిక



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇసిఇ) ఆఖరి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థి ఎ మిత్ర తేజ భారత నకాదళం నిర్వహించిన స్పెషల్ ఎంట్రీ స్కీమ్ ద్వారా సబ్ లెఫ్టినెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. గీతంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తునే ఎన్‌సిసిలో మొదటి నుంచి చరుకుగా పాల్గొ న్న మిత్రతేజ ఎన్‌సిసిలో సి సర్టిఫికేట్‌ను సాధించారు. గీతం ఎన్‌షిపి విభాగంలో సీనియర్ అండర్ ఆఫీసర్‌గా ఉంటూ ఉత్తమ కేడెట్‌గా అవార్డులతో పాటు ఎన్‌సిసి డైరెక్టర్ జనరల్ నుంచి పతకాన్ని సాధిం చారు. జాతీయ స్థాయిలో జరిగిన ఎన్‌సిసి శిబిరాలలో పాల్గొనే అర్హత సాధించి ఉత్తమ ఎన్‌సిసి వలం టీరుగా సహితం అవార్డులు అందుకున్నారు. భారత నౌకాదళం ఎన్ఎస్‌సి బోర్డు నిర్వహించిన పరీక్షల లో ఎంపికయ్యారు. కాగా విద్యార్థి ప్రతిభను ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు గీతం రిజిస్ట్రార్ ప్రొ.డి గుణశేఖరన్ గీతం ఎన్‌సిసి అధికారులు మేజర్ డా.బి శ్రీనివాసరావు లెఫ్టినెంట్ డా.బి లక్ష్మి అభినందించారు.

# కృత్రిమ మేధాతో ఊపిరితిత్తుల పరీక్ష

**అందుబాటులోకి తెచ్చిన వీ హెల్త్ కేర్ -సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించిన ఎన్ఆర్ఐ వైద్య కళాశాల డీన్ డా. సుధాకర్**



విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సి ద్వారా రూపొందించిన శ్వాస సాఫ్ట్‌వేర్ పరికరంతో ఊపరితిత్తుల పరీక్ష ప్రక్రియ ను విశాఖ నగరంలో తొలి సారిగా వీ హెల్త్ కేర్ అందుబాటులోకి తెచ్చింది. ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ డీన్ డా.పి వి సుధాకర్ గురువారం శ్వాస సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించారు. సాలిసట్ టెక్నాలజీస్ సంస్థ డెవలప్మెంట్ మేనేజర్ పి శ్రీరామమూర్తి మాట్లాడుతూ వీ హెల్త్‌కేర్ నిర్వహిస్తున్న డయోగ్నోస్టిక్ కేంద్రం ద్వారా శ్వాసను విశాఖ ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. డా.ఎస్ నరేష్, డా. ఆర్‌వి రవికన్నబాబు, వీహెల్త్ కేర్ డైరెక్టర్ కెఎం కె.రమేష్ చీఫ్ మేనజర్ చిన్నిం కృష్ణ, సిహెచ్ పార్వతి, పృధ్వీరాజ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# ఆంధ్రకేసరి వర్శిటీ వీసీగా ఆచార్య డివిఆర్.మూర్తి

**అర్కిటెక్చర్ వర్శిటీ వీసీగా ఆచార్య విశ్వనాథ్‌కుమార్**

విశాఖపట్నం,జూలై 18 ప్రభాతవార్త

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం(ఒంగోలు) ఇంచార్జి వీసీగా ఏయూ జర్నలిజం విభాగం ఆచార్యులు డి.వి.ఆర్ మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం ఏయూ పరీక్షల విభాగం డీన్‌గా బాధ్యల ను నిర్వహిస్తున్నారు. ఏయూ జర్నలిజం విభాగాధిపతిగా, బిఓఎస్ చైర్మన్ అంతర్జాతీయ భాషల అధ్యయన విభాగం డీన్‌గా జపనీస్ సెంటర్ డైరెక్టర్‌గా బాధ్యతలను నిర్వహించారు. డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆర్కిటెక్చర్ యూని వర్శిటీ ఇంచార్జీ వీసీగా ఏయూ ఆర్కిటెక్చర్ విభాగం ఆచార్యులు జి.విశ్వనాథ్‌కుమార్ నియమితులయ్యారు. ఆయన విభాగాధిపతిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మీ వంతు పాత్ర పోషించాలి : విశాఖ ఎంపీ శ్రీభరత్

**పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాం -మరిన్ని స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం -రాష్ట్ర ఆర్థికాభివృద్ధి ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యంగా ముందుకు**

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

విశాఖలో ముఖ్యంగా ఫార్మా పరిశ్రమతో మెడ టెక్ జోన్ అనుసంధానం చేయడం షీలానగర్ సబ్బవరం రహదారి నిర్మాణం మరిన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం వంటి ప్రాజెక్టులను సిఐఐ ప్రతినిధులు వివరించారు. గురువారం స్థానిక షెల్టన్ 4పాయింట్స్ హోటల్‌లో కాన్ఫెడేరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ నిర్వహించిన వ్యాపారవేత్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశాఖలో పరిశ్రమల పెట్టుబడుల కోసం వ్యాపారవేత్తల ఆలోచనలను తెలుసుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం పరిశ్రమలు ఎలా కీలకమైనవరి అనే విషయంపై మాట్లాడుతూ సోలార్ ఉత్పత్తులు, షిప్ బిల్డింగ్ రిపేర్ పరిశ్రమలను విశాఖ కేంద్రంగా ప్రారంబించేందుకు అనువైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సులభతరం చేసేందుకు ప్రభుత్వ మద్దతు అవసరం అని వ్యాపారవేత్తలు సూచించారు.

## పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాం..

గత ఐదు సంవత్సరాల్లో పరిశ్రమలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాయని పాలసీ విధానాలు వాటి అభివృద్ధిని అడ్డుకున్నాయని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేలా కొత్త ప్రణాళికలు తీసుకురావాలని పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. నైపుణ్యాభివృద్ధి కోసం మరిన్ని కేంద్రాలు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను విశాఖలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని యువతకు నైపుణ్యాభివృద్ధి ఇక్కడే అందేలా చర్యలు తీసికుంటామని ఎంపీ తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ కల్పన ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్లాలనేదే తమ దృష్టి అని పరిశ్రమల అనుకూల వాతావరణం సృష్టించి మరిన్ని స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి ని ఉద్యోగవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు.

# శ్రీజగన్నాథస్వామి తిరుగు రథయాత్ర మహోత్సవం

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

విశాఖ నగరంలో టర్నర్ చౌల్ట్రీ వద్ద తిరుగు రథయాత్ర మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథంపై ఆసీనులైన జగన్నాధ బలభద్ర, సుభద్రలను కనులారా దర్శించుకుని రథంను కాసేపు లాగారు. స్వామివారి దయతో సుఖ సంతోషాలతో ఉండాలని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఈవో ఆలయకమిటీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వర్షంలోనూ వైభవంగా శ్రీజగన్నాథుని తిరుగు రథయాత్ర

విశాఖపట్నం, జూలై 18, ప్రభాతవార్త

టౌన్ కొత్తరోడ్లోని శ్రీ జగన్నాదస్వామి వారి తిరుగు రథయాత్ర వర్షంలోనూ అత్యంత వైభవంగా జరిగింది. గత పది రోజులుగా శ్రీ జగన్నాధుని దశావతారాల ప్రదర్శన టర్నర్ సత్రం ఆవరణలోని కళ్యాణమండపంలో నేత్రపర్వంగా జరిగాయి. రథోత్సవాలు ముగియడంతో గురువారం సాయంత్రం టర్నరసత్రం నుంచి టౌన్ కొత్తరోడ్డులోని శ్రీజగన్నాధుని స్వామి వారి దేవస్థానం వరకు తిరుగు రథ యాత్ర అత్యంత ఘనంగా జరిగింది. వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్వామివారికి విశేష పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి రథానికి కట్టిన తాడును ముందుకు లాగి తిరుగు రథయాత్రను ప్రారంభించారు అనంతరం శ్రీస్వామివారికి హరినామ కీర్తనలు వేదమంత్రాలతో పరిమళిస్తూ సాగింది. ఫెస్టివల్ ఆఫీసర్ దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కె శిరీష ఆలయ ఎగ్జిక్యూటివ ఆఫీసర్ టి రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఈకార్యక్రమంల నేత్రపరంగా జరిగింది. రథం ముందుకు లాగిన సందర్భంలో రథం సూపర్‌బజార్ వైపు వెళ్లగా దాన్నిసరైన దారిలో పెట్టేందుకు కొంత సమయం పట్టడంతో రథయాత్ర సాగడంలో కొంత జాప్యం జరిగింది. అనంతరం శ్రీజగన్నాధస్వామి బలబద్రుడు, సుభద్రదేవిలను దేవస్థానంలో వేంచేయిస్తారు. ఈ తిరుగు రథయాత్రలో తెలుగుదేశం జనసేన నాయకులు బుచ్చ రామురెడ్డి, వై.ప్రభాకరరావు, వేణు, పిల్లి రమణ, దేవస్థానం అర్చకులు పి.జగన్నాధాచార్యులు, ఏడిద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగనంపూడి వద్ద మళ్ళీ టోల్‌గేట్ ఏర్పాటు..?

ఆగనంపూడి, జూలై 18, ప్రభాతవార్త

అగనంపూడి వద్ద టోల్‌గేట్ మళ్ళీ ప్రారంభించేందుకు నేషనల్ హైవే ఆథారిటీ అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ టోల్‌గేట్‌ని తొలగించాలంటూ స్థానికులు కొన్ని సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. తాజాగా టోల్ వసూలకు టెండర్‌లను ఆహ్వానించడం వివాదాస్పదంగా మారింది ఏడాదికి రూ.81కోట్ల వరకు ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. ఈనిర్ణయంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసులపై వీరంగం సృష్టించిన మందుబాబులపై కేసు..

విశాఖ క్రైమ్, జూలై, 18,, ప్రభాతవార్త

విశాఖ నగరంలో మంత్రిగారి తాలూకా అంటూ హల్ చల్ చేసి ట్రాఫిక్ పోలీసులపై వీరంగం సృష్టించిన మందుబాబులపై పోలీసులు కేసు నమోదు చేసారు.. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేసంలో ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాసరావు వివరాలను తెలియజేసారు.బుధవారం రాత్రి 11. 30 గంటల సమయంలో ఆరిలోవ ట్రాఫిక్ ఎస్సై ఎస్.శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి తెలుగు తల్లి జంక్షన్, మద్దిలపాలెం వద్ద డ్రక్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.. ఆ సమయంలో ఏపీ 30 టిబి 0870 నెంబర్ గల హుండాయ్ కారును ఆపారు .. డ్రైవర్ బొమ్మాలి మురళి అనే వ్యక్తికి డ్రంక్ డ్రైవ్స్ టెస్ట్ నిర్వహించేందుకు పప్రయత్నిస్తుండగా కారులో ఉన్న శ్రీకాకుళం కు చెందిన బొట్టు మల్లేష్ ,పోలాకి ఢిల్లేశ్వరావు ,బల్ల బుజ్జి ,బూరి గిరీష్ అనే వ్యక్తులు వ్%ళి%పోలీసుల విధులకు అడ్డుపడ్డారు. అంతే కాకుండా పోలీసులను కేంద్ర, రాష్ట్ర మంత్రుల పేరుతో బెదిరించారు.ట్రాఫిక్ పోలీసులపై వీరంగం సృష్టించి , మంత్రిగారి తాలూకా అంటూ హల్ చల్ చేసి మద్యం మత్తులో పోలీసుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఎస్ఐ , సీఐ , సీపీ లను వీఆర్ కు పంపిస్తామని వార్నింగ్ ఇచ్చారు.దీంతో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఆయిదుగురిపై 132,351 రెడ్ విత్ 3(5) బిఎన్ఎస్ అండ్ సెక్షన్ 185 ఆఫ్ ఎంవి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .. మొన్న కానిస్టేబుల్ అప్పారావు ఘటన మరువకముందే తాజాగా మంత్రిగారి తాలూకా అంటూ ట్రాఫిక్ పోలీసులపై వీరంగం సృష్టించిన మందుబాబులు తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీ పాలనంతా కుంభకోణాలమయమే!

విశాఖపట్నం, జూలై, 18, ప్రభాతవార్త

వైసీపీ పాలనంతా కుంభకోణాలమయమే అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో గండిబాబ్జి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో యెదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొట్టేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష డెబ్బై ఐదు వేల ఎకరాలు ప్రభుత్వ భూమిని దోచుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు సుమారుగా దీనివల్ల ప్రభుత్వ లెక్కలోనే ముప్పై ఐదు వేల ఐదు వందల కోట్ల రూపాయల పైగా ఉంటుందని అంచనా అని తెలిపారు విశాఖలో కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేశారని ఇళ్ల పట్టాల పేరు మీద పదివేల కోట్ల భూ కుంభకోణం జరిగిందని దుయ్యబట్టారు అధికారులను బెదిరించి భూముల బలవంతంగా బదలాయింపులు చేసుకున్నారు వైకాపా నేతలు సామంత రాజుల మాదిరిగా విశాఖను పంచుకుని దోచుకున్నారు అని అన్నారు ప్రభుత్వ భూములు మాత్రమే కాదు రామానాయుడు స్టూడియో దసపల్లా భూములు సి బి సి ఎం సి, హయగ్రీవ, ఎన్సిసి భూములు సైతం అడ్డదారులో లాగేసుకున్నారు అని చెప్పారు వైకాపా ప్రభుత్వంలో ఎంత భూ అక్రమాలు జరిగాయో తెలియజేసే శ్వేత పత్రం విడుదల చేసాం జరిగిన ఈ భూ అవకతవకల మీద ప్రభుత్వం దృష్టి. పెట్టింది వీటన్నిటి మీద క్షుణ్ణంగా విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటాం ప్రజాస్వామ్యం ఉపయోగకరంగా వాటిని వినియోగిస్తాం. వైసీపీ నేతలు ఇష్టారాజ్యంగా అటు ఉత్తరాంధ్ర ఇటు విశాఖను దారుణంగా దోచుకున్నారు. అందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ దేవాదాయశాఖ అధికారి శాంతి ని విశాఖ భరించలేకపోయింది. ఎంత వీర వీగి పోయారు. విజయ సాయి రెడ్డి కి స్థానిక నేతలు చెప్పినా వినకుండా వత్తాసు పలికారు. చివరికి సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు వస్తే అపుడు విజయవాడ బదిలీ చెయించారు. విశాఖ లో విజయ సాయి రెడ్డి కుమార్తె పెరు మీద భూములు కొన్నారు అని ఆరోపించారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు జిల్లా అధికార ప్రతినిధి యర్నాగుల జగదీశ్వరరావు పాల్గొన్నారు

## అన్ని వ్యవస్థలు సర్వనాశనం : మంత్రి సంధ్యారాణి



సాలూరు, జూలై 18 ప్రభాతవార్త :

గత వైసిపి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్థం చేసి రాష్ట్రానికి సర్వనాశనం చేశారని మహిళా శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మండి పడ్డారు. గురువారం ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలలో తాగునీరు, సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకే సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాలో ఉన్న హిల్‌టాప్ ఏరియల్‌లో ఉన్న గ్రామాలకు 31 వాటర్ స్కీం మంజూరు చేశామన్నారు. అలాగే పారమ్మకొండ దగ్గరకు వెళ్ళడం కోసం కోటి 80 లక్షల రూపాయలతో నూతన రహదారి అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నియోజకవర్గం అభివృద్ధి చేయడం చేతకాక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జైకా నిధులను 200 కోట్లు దారి మళ్లించారని విమర్శించారు.

## న్యాయశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త :



అమరావతిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముస్లిం, మైనారిటీ న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి పరూక్‌ను ఎస్.కోట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముసిం, మైనారిటీల కొన్ని సమస్యలను కోళ్ళ మంత్రి పరూక్ దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సానుకూలంగా స్పందించారని కోళ్ళ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, వెలమ సాధికారి కన్వీనర్ లాలం అర్జునరావు, లక్కవరపుకోట మాజీ జడ్పీటీసీ కె.ఈశ్వరరావు, సర్పంచ్ ఎం.నవీన్‌పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు ధరించండి.. ఆత్మరక్షణ పొందండి



బొబ్బిలి, జూలై 18 ప్రభాతవార్త :

హెల్మెట్లు ధరించండి ఆత్మరక్షణ పొందండి అని బొబ్బిలి మండల న్యాయ సేవా కమిటి సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాస్థానం సిబ్బంది, బొబ్బిలి డివిజినల్ పోలీసు ఆధికారి శ్రీనివాసరావు ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి హెల్మట్‌ధరిం వల్ల వాహనధారునకు ఆత్మ రక్షణ కలుగుతుందని అన్నారు. హెల్మట్ ధరించడంపై ప్రత్యేక శ్రద్దతీసుకొవాలని అన్నారు. దీనివల్ల నీకు నీకుటుంభానికి మేలు జరుగుతుందని ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ లైసెన్స్‌లేనిదే వాహనం నడపరాదన్నారు. మైనర్లు వాహనం నడపరాదని అన్నారు. బ్రహ్మకుమారీ సభ్యులు, రఘుకళాశాల విద్యార్థులు, పోలీసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## సారాతో పట్టుబడిన వ్యక్తి

మక్కువ, జూలై 18 ప్రభాతవార్త :

మండలంలోని ఏ వెంకంపేట గ్రామంలో దాసరి పోలీసు (60) అనే వ్యక్తి ఐదు లీటర్ల నాటుసారాతో పట్టుబడినట్లు ఎస్.ఐ నరిసింహమూర్తి తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు సబ్‌జైలుకు తరలించామని ఆయన తెలియజేశారు.

## నారుశుద్ధి కార్యక్రమం



బాడంగి, జూలై 18 ప్రభాతవార్త :

మండలంలో ముగడ క్లస్టర్‌లో ముగడ గ్రామంలో మత్స సన్నమ్మ నారుమడిలో బీజామృతంతో నారు శుద్ధి చేయడం జరిగింది. నార్కనలు తుంచి నారు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.ఎన్.వై ఈశ్వరరావు, వి.ఎ.ప్రసాద్, ఐసిఆర్‌పిలు టి.కుమారి, అన్నపూర్ణ, భవాని, గౌరమ్మ, మహిళ రైతులు పాల్గొన్నారు.

## చినుకుపడితే చిత్తడే.. చిత్తడి..



పాచిపెంట, జూలై 18 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంట మెయిన్ రోడ్డు చినుకు పడిందంటే చిత్తడే చిత్తడిగా పాత బస్టాండ్ నుంచి చిన్నబజారు సెంటర్ వరకు మెయిన్ రోడ్డు అంతా మధ్య మధ్యలో గుమ్ముల్లో నీరు నిలిచిపోవడంతో పాదచారులకు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు వాపోయారు. నిత్యం ఈ మెయిన్ రోడ్డు గుండా అనేక వాహనాలు, ఆటోలు ద్విచక్ర వాహనాలు వస్తూ పోతుంటాయి. దశాబ్దాలుగా గడచిన రోడ్డుకి నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాచిపెంట మెయిన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గరివిడి, జూలై 18 ప్రభాతవార్త :



వర్షాలు పడుతున్న నేపథ్యంలో వ్యాధు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సంబందిత అధికారులకు సూచించారు. ఎంపిపి మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన గరివిడి మండల సర్వసభ్యసమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యం మెరుగు పరచాలని తెలిపారు. అలాగే వ్యవసాయ, విద్య,వైద్య పంచాయతీరాజ్, నీటిపారుదల, ఉపాధి తదితర శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గవర మధుసూధనరావు,ప్రత్యేక అధికారి డాక్టర్ వై.వి రమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలన

రామభద్రపురం, జూలై 18 ప్రభాతవార్త :

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కొత్తగా ప్రవేశ పెట్టిన గ్రామ సందర్శన ప్రజలకు వినియోగించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు కోరారు. మండల పరిధిలోని కొండ కెంగువ గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పరిష్కరించే సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని తెలిపారు.



## జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం

భోగాపురం, జూలై 18 ప్రభాతవార్త :

స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో రాష్ట్ర జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎమ్మెల్యే లోకం మాధవి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని గత సంవత్సరం నియోజకవర్గంలో ఐదువేలు మందితో సభ్యత్వం నమోదు చేశామని ఈ సంవత్సరం దానికి రెట్టింపు చేస్తామన్నారు. జనసేన పార్టీలోకి చేరి మీ భవిష్యత్‌కి మంచి పునాది వేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం



కురుపాం, జూలై 18 ప్రభాతవార్త :

కురుపాం నియోజకవర్గం పరిధిలో అన్ని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తానని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం కురుపాం మండలంలో కోటి 90 లక్షలు ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రెండు మారుమూల గ్రామాలకు నూతన బిటి రోడ్డును ప్రారంభించారు. మొదటగా మండలంలో తోటపల్లి గుణుపూర్ రహదారి నుంచి సీతంపేట వరకు 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన నీటి రహదారిని ప్రారంభించారు. అనంతరం గుమ్మ పంచాయతీ కొనగూడ గ్రామానికి కోటి 20 లక్ష రూపాయలతో ఉపాది హామీలో నిర్మించిన బిటి రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించి ప్రజలకు కష్టాలు లేకుండా చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎస్ఈ జామి శాంతి, ఎంపిడిఒ అప్పారావు, ఉపాధిహామీ ఏపీఒ బాబాజి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంజిత్‌కుమార్, తెలుగుదేశంపార్టీ యువజన మండల నాయకులు చందాన రామకృష్ణ, గిరిజన మహిళా జిల్లా ప్రతినిధి వెంకటరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి మరో పసి ప్రాణం బలి

శృంగవరపుకోట, జూలై 18 ప్రభాతవార్త :



మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ జిల్లేడు లోవా గిరిజన గ్రామంలో పోతురాజు కుమారుడు ముక్కు పచ్చలారని పసి ప్రాణం మలేరియా జ్వరానికి గురువారం బలైపోయింది. విషజ్వరాలు సీజన్ కావడంతో ప్రతి గిరిజన గ్రామంలోనూ పదుల సంఖ్యలో రోగులు జ్వరంతో బాదపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడలేదని చెప్పేందుకు నిదర్శనం ఆ బాలుడు చావేనని పలువరు గిరిజనులు వాపోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో విషజ్వరాలు ఉన్నప్పటికీ కేవలం సిబ్బందిని మాత్రమే పంపేస్తున్నారే తప్ప అక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. చూస్తే గురువారం పసి బాలుడు మృతి చెందిన సంఘటనే ఇందుకు నిదర్శనం. గత ప్రభుత్వంలో ఇదే పంచాయతీలో చిట్టంపాడు గ్రామానికి చెందిన ముగ్గురు మరణించారు. జరిగిన మరణాలపై వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు కూడా ఆరోపించారు.

## ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలి



చీపురుపల్లి, జూలై 18 ప్రభాతవార్త :

ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన నాణ్యత గల కార్పొరేట్ వైద్యం అందించాలని చీపురుపలి ఏరియా ఆసుపత్రి వైద్యులను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు ఆదేశించారు. గురువారం చీపురుపల్లిలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు పరిశీలించారు. ముఖ్యంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయా? లేదా అని ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిశీలించారు. రోగులకు ఇచ్చే మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, సారిపాక సురేష్, చీపురుపలి బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ, జనసేన పార్టీ నాయకులు విసనిగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలి

### - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి

విజయనగరం, జూలై 18 ప్రభాతవార్త ప్రతినిధి :



జనసేనపార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వినూత్నంగా ఆలోచిస్తారని, ఆ ఆలోచనలో భాగంగానే పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అమలు చేశారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పాలవలస యశస్వి అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె సూచనలు అందించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ కూడా కార్యకర్తలకు అందించిన సౌకర్యం జనసేన పార్టీ కార్యకర్తలకు అందిస్తుందని, పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఇప్పటికే అనేక మంది క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదాలకు గురైతే ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. ఈ నెల 28వ తేదీవరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సభ్యత్వం పొందటం ద్వారా ప్రమాదానికి గురైతే యాభై వేల రూపాయల వరకు మెడికల్ పాసీ, ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమాను అందిస్తున్న ఏకైక పార్టీ జనసేన అన్నారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రౌతు సురేష్, చంద్రినాయుడు, కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సమీక్ష

పార్వతీపురం, జూలై 18 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే విజయచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనదృష్టికి వచ్చిన పలు సమస్యలకు సంబందించి పరిష్కారాన్ని వెంటనే చూపించాలని అధికారులను ఆదేశించారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పేదల భూములకు భద్రత

### - టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బంగార్రాజు



నెల్లిమర్ల,జూలై 18 ప్రభాతవార్త :

పేదల భూములను కొట్టేయాలనే పన్నాగంతో వైసిపి ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జిఒ 512ను తమ కూటమి ప్రభుత్వం రద్దు చేసి పేదలకు మేలు చేసిందని టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు.నెల్లిమర్లలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వివరించేందుకు తమ కూటమి ప్రభుత్వం త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తుందని అన్నారు. వైసిపి పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేత పత్రం ద్వారా బయట పెట్టనున్నట్లు బంగార్రాజు వివరించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని, వాటి విలువ 35,776 కోట్ల రూపాయిల విలువ ఉంటుందని అన్నారు. జగన్ రెడ్డి అమల్లోనికి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్ల చట్టంగా బంగార్రాజు అభివర్ణించారు. ఇళ్ల పట్టాల పేరుతో వైసిపి నాయకులు ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని అన్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండు కొట్టేశారని బంగార్రాజు విమర్శించారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో98 లక్షల టన్నుల ఇసుకను వైసిపి నాయకులు మింగేశారని ఆయన విమర్శించారు.

**ఎంఎల్ఏతో మనస్పర్ధలు లేవు :** నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవితో నియోజక వర్గంలోని టిడిపి నాయకులకు ఎలాంటి మనస్పర్ధలు గాని, భావ సారూప్యత లోపం గాని లేదని బంగార్రాజు స్పష్టం చేశారు. టిడిపి నాయకులను ఎంఎల్ఎ నాగమాధవి పట్టించుకోలేదని, కేవలం జనసేన నాయకులకే పనులు చేయాలని అధికారులను ఆదేశించినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని బంగార్రాజు స్పష్టం చేశారు. ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు తోనూ ఎంఎల్ఎ సత్సంబంధాలు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. తమ టిడిపికి,ఎంఎల్ఎ నాగమాధవికి ఎలాంటి విభేధాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

### - వైసీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం, జూలై 18 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, టీడీపీ నేతలు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, డిప్యూటీ రీజన్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. వినుకొండలో తమపార్టీ కార్యకర్తను అత్యంత పాశవికంగా రాజకీయ హత్య చేసి దానిని వ్యక్తిగత హత్యగా చిత్రీకరించడం పట్ల తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం ఉదయం ఆయన విజయనగరం తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ పుంగనూరులో టీడీపీ దాడిలో గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్ళిన ఎంపి మిధున్ రెడ్డిపై కూడా దాడి చేయడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ రెండు సంఘటలను తీవ్రంగా ఖండించారు. దాడులకు ప్రోత్సహించే నాయకులు నాడు ఎవరూ ఉండరనేది ఆలోచించాని చిన్నశ్రీను హెచ్చరించారు.

## లెప్రసీ కేసులపై ఇంటింటి తనిఖీలు

గజపతినగరం, జూలై 18 ప్రభాతవార్త :



మండలంలోని బూదేదిపేట గ్రామంలో గురువారం జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది లెప్రసీ కేసులు గుర్తించే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి తనఖీ చేశారు. లెప్రసీ లక్షణాలపై అవగాహన కల్పించారు. లక్షణాలు వారిని గుర్తించి మందులు అందజేడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అలాగే 60 సంవత్సరాలు దాటిన వోజనులకు వేసి బిసిజి టీకా కార్యక్రమాన్ని కూడా ఈ సందర్భంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.పైడన్న, జానకి, ఎం.ఎల్‌హెచ్‌సి శిరీష పాల్గొన్నారు.

## వార్డు సందర్శినలో సమస్యలకు ప్రాధాన్యతనివ్వాలి



బొబ్బిలి, జూలై 18 ప్రభాతవార్త :

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు, గ్రామ సందర్శిలనలో సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి బొబ్బిలి మున్సిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి అన్నారు. గురువారం 1వవార్డు సందర్శిన నిర్వహించారు. పాతబొబ్బిలి, ప్రసాదుకాలనీ, పల్లెంవాధి, నాయుడు వీధిలో రెవిన్యూ ,టౌన్‌ప్లానింగ్‌అధికార్లు, ఇంటికివెల్లి సమస్యలు అడిగి తెలుసు కొన్నారు.తాగునీటి పరిశద్ధంగా ఉంచాలని అన్నారు. మంచినీటి బావులను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మైనర్ మేజర్ రోడ్లు నిర్మాణం చేయాలని అన్నారు. పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు, వీదులు పరిశీలన చేసమని అన్ని ఆరోగ్యకంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులవ్వలమాదవరావు, ఉన్నారు. ఈఓపిఆర్డి అల్లు బాస్కరరావు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

దత్తిరాజేరు, జూలై 18 ప్రభాతవార్త :



మండలంలోని విజయరాంపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ రేషన్ డిపో కేంద్రాలను మండల అధికారులైన ఎంపిడివో చంద్ర కుమారి తహశీల్దార్ సుదర్శన్‌రావు వివిధ శాఖ అధికారులు గ్రామ సందర్శనలో భాగంగా గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు హాజరు పిల్లలు చదువులు కోసం ఉపాధ్యాయులుని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజన వంటలను మెనూ ప్రకారం పిల్లలకు వండి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు హాజరు రికార్డులను పరిశీలించారు. టీచర్ కన్నా హెల్ప్ పనితీరు బాగుందన్నారు.



## లోకేష్‌ను కలిసిన కోళ్ల దంపతులు

విజయనగరం, జూలై 18 ప్రభాతవార్త ప్రతినిధి :

ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి గురువారం మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. నియోజకవర్గ అధికారి పలు అభివృద్ధి పనులకు సంబందించిన ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త, టీడీపీ నాయకుడు కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



మక్కువ, జూలై 18 ప్రభాతవార్త :

జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ మార్కొండ పుట్టి పంచాయతీకి పెద్దవలస గ్రామంఓ నిర్మాణంలో ఉన్న పాఠశాల పనులను పర్యవేక్షించారు. నిర్మాణం జరుగుతున్న పాఠశాల భవనం గురించి సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సీతను, పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి 37లక్షల ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో భాగంగా మొదటి విడతగా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చాయని పాఠశాల సిబ్బంది తెలియజేశారు. సిబ్బందితో రిషివర్ధన్ మాట్లాడుతూ మొదటి విడతలో విడుదలైన నిధులతో నిర్మాణ పనులు సాగించాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు వెంపడాపు సుగుణేశ్వరరావు, సీనియర్ నాయకులు చప్ప రమేష్, బీసీ సెల్ కోఆర్డినేటర్ బోను పాపారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీవ వైవిద్యాన్ని కాపాడడం అందరి బాధ్యత

గరుగుబిల్లి, జూలై 18 ప్రభాతవార్త :



ప్రకృతి వ్యవసాయంపై జరుగుతున్న వర్క్‌షాప్‌లో భాగంగా జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన పొలంబడి రచయితల వర్క్‌షాప్‌లో రీజనల్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ జానకీరామ్ పాల్గొని ప్రసంగించారు. జీవ వైవిద్యం కాపాడే వివిధ విధానాలను, ప్రభుత్వ శాఖపరంగా దానికి అందుతున్న సేవలను వివరించారు. చిన్న నాటి నుంచి విద్యార్థులకు జీవవైవిద్యాన్ని కాపాడే వివిధ అంశాలు నేర్పడం ద్వారా భవిష్యత్‌లో ప్రకృతిని సంరక్షించుకుని అలవాట్లు కలుగుతాయని దాని ద్వారా జీవవైవిద్యాన్ని రక్షించవచ్చున్నారు. కార్యక్రమంలో బడి నుంచి పొలంబడికి సిలబస్ కన్సలెంట్ తుంబలి శివాజి, రౌతు వాసుదేవరావు, టి.శివకేశరావు, లంక వెంకటస్వామి, పక్కి రదీంద్రనాద్, బి.వి.పట్నాయక్ పాల్గొన్నారు.

## గ్రామదర్శిని కార్యక్రమానికి వరుణుడు స్వాగతం





**సంతకవిటి, జూలై 18 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన గ్రామదర్శిని కార్యక్రమానికి మొదటి రోజే వరుణుడు స్వాగతం పలికాడు. మండలం తలాడ గ్రామంలో గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావల్సిన గ్రామదర్శిని కార్యక్రమం నోడల్ అధికారి ఇతర మండల అధికారులు పది గంటలకు చేరుకున్నారు. గ్రామ సచివాలయంలో అన్ని విభాగాల్లో పని చేస్తున్న వారితో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. నోడల్ అధికారి, మెప్మా పీడీ బి.సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబోధన తీరు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను పరిశీలించారు. ఈ ఏడాది ఖరీఫ్‌కు రైతులకు సరఫరా చేసిన విత్తనాలు ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తీరు సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అలాగే గ్రామంలో పలువురు పలు సమస్యలపై పత్రాలు అందించారు. ఎంపీడీఓ, వైద్యాధికారి పలు శాఖలకు చెందిన అధికారులతో పాటు మండల టీడీపీ సీనియర్ నాయకులు, బొద్దూరు ఎంపీటీసీ సభ్యుడు వల్లూరు గణేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గట్టి భాను, చిలికాని మహేష్‌కుమార్, తాళాడు ఎంపీటీసీ కనకాల సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై ఎంఇఓలు తనిఖీ

**- ఇకపై పాఠశాల తెరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక**



**కొత్తూరు, జూలై 18 ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం బలద పంచాయతీలో గత కొంత కాలంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓ ఇంటిలో ప్రైవేటు పాఠశాల నడిపిస్తున్నారంటూ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు మండల విద్యాశాఖాధికారులు సి.హెచ్.గోవింద, ఎన్.శ్రీనివాసరావులు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ మేరకు పాఠశాలను తనిఖీ చేయగా ఒకటో తరగతి నుంచి 7వ తరగతి వరకు 36 మంది విద్యార్థులతో పాఠశాలను నడిపిస్తున్నట్లు తనిఖీలో తేలింది. వివరాలు తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు తక్షణమే పాఠశాలను మూసి వేయాలని పాఠశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇక నుంచి పాఠశాలను తెరిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని యాజమాన్యానికి సూచించారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ

**- జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి**




**ఆముదాలవలస, జూలై 18 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణం (హెల్మెట్) వినియోగం తప్పనిసరి అని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. గురువారం హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం దానికి అనువుగా రూపొందించిన నియమాలపై వాహనదారులకు అవగాహన ఉండాలన్నారు. నిబంధనలు పాటించకుంటే వాటి నుంచి ఏర్పడే దుష్ప్రభావాలు, వాటికి పడే శిక్షలు వివరించారు. డబ్ల్యుపిలో హైకోర్టు తీర్పు ప్రకారం ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణం (హెల్మెట్) మోటారు వాహనాల చట్టం రూపొందించి నియమాలు, శిక్షాపరమైన నిబంధనలు వాటి యొక్క దుష్ప్రభావాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ సీపాన గోవిందరావు, పీవీ నరసింహులు, కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నంనాయుడు, సనపల ప్రసాదరావు, జి.ప్రభాకరరావు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్లాకు అధ్యక్షునిగా కొనసాగింపు




**ఇచ్ఛాపురం, జూలై 18 ప్రభాతవార్త :**

లాలాపేట హజరత్ యుసెఫ్ షా టకియా దర్గా మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షునిగా ప్రస్తుత అధ్యక్షులు హెచ్.ఎం.అబ్దుల్లా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగుతారని వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ అబ్దుల్ షాదిక్ షేక్ మరియు రియాజ్‌ఖాన్‌లు తెలిపారు. వీరు రాష్ట్ర వక్ఫ్ బోర్డు తరపున దర్గాను పరిశీలించారు. ప్రస్తుతం కోర్టు స్టే ఉత్తర్వులు కొనసాగుతుండడంతో రాష్ట్ర వక్ఫ్ బోర్డు కొత్త కమిటీని నియమించే వరకు అబ్దుల్లా అధ్యక్షునిగా కొనసాగుతారని చెప్పారు. జూన్ 26తో అబ్దుల్లా పదవీ కాలం ముగిసింది. ఈ సమావేశంలో ముస్లిం పెద్దలు, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిరణ్



**రణస్థలం, జూలై 18ప్రభాత వార్త :**

మండలంలోని రణస్థలం గ్రామానికి చెందిన వైసీపీ యువనాయకుడు పసుపురెడ్డి సురేష్‌ను మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సురేష్ అరోగ్యపరిస్థితిన ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ పిన్నింటి లక్ష్మునాయుడు, నాయకులు డాక్టర్ దురగాశి రామారావు, జోగినాయుడు, గురునాయుడు, వెంకటరమణ, బ్రహ్మాజీ, రాజారావు, ఉమ, సంతోష్, శ్రీను, రాజేష్, గోవింద తదితరులు ఉన్నారు.

## నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు




**జలుమూరు, జూలై 18 ప్రభాతవార్త**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు నరసన్నపేట నియోజకవర్గం బలగ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాలుగో విడత జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వం నమోదు మహాయజ్ఞంలా కార్యక్రమం నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఒక పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ క్రీయాశీలక సభ్యత్వం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి పవన్‌కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి యోగ హరి, వీర మహిళ లావేటి బొజ్జమ్మ, జనసేన క్రీయాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

## జీ తెలుగు వారాంతం వినోదం

**అరసవిల్లి, జూలై 18 ప్రభాతవార్త :**

జీ తెలుగు, జీ సినిమాలు తమ ప్రేక్షకులను అలరించడానికి మరోసారి సిద్ధమయ్యాయని ఈ ఛానల్స్ మరోసారి బ్లాక్‌బస్టర్ సినిమాలతో జూలై 20 శనివారం సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలలో డీడీ రిటర్న్స్ (భూఆల బంగ్లా), జూలై 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో గామి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానున్నాయని మీడియా ప్రతినిధి తెలిపారు. హారర్, కామెడీ సినిమా డీడీ రిటర్న్స్ (భూతాల బంగ్లా) సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందిస్తోంది జీ సినిమాలు. ఈ సినిమా కథ దశాబ్దాల క్రితం పాండిచ్చేరి శివార్లలోని ఒక రాజభవనంలో ప్రారంభమవుతుందని, సంతానం, సురభి, రెడిన్ కింగ్స్లే, మారన్, టైగర్ తంగదురై, ఫెప్సీ విజయన్, ధీనా, దీప వంటి నటులు ప్రముఖ పాత్రలు పోషించారని ఇక వారాంతం వినోదంలో భాగంగా గామి సినిమా ఆదివారం ప్రసారం అవుతుందని, గామి కథ మానవ స్పర్శ కారణంగా మూర్ఛపోయే అరుదైన సమస్యతో బాధ పడుతున్న శంకర్ (విశ్వక్సేన్) అనే అఘోరా చుట్టూ తిరుగుతుందని అన్నారు.

### హలో.. కబ్జా చేసారా..

## చర్యలు తప్పవు : ఎమ్మెల్యే నిమ్మక హెచ్చరిక



**వీరఘట్టం, జూలై 18 ప్రభాతవార్త :**

హలో... కబ్జాలు చేశారా అయితే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ. గురువారం మండలంలోని ౦.రాజపురం గ్రామంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకొండ నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నో కబ్జాలు జరిగాయని వాటిని వెలికి తీయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి తమ గుప్పెట్లో పెట్టుకున్న వారిపై త్వరలో వారికి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా వీరఘట్టం మండలంలోని వండువ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చెరువును కబ్జా చేశారని, దీనిపై ఇప్పటికే నివేదిక ఇమ్మని అధికారులను ఆదేశించినట్టు ఆయన తెలిపారు. అంతే కాకుండా వైకాపా నాయకలు అప్పట్లో ఎన్నో భూకబ్జాలు చేశారని వాటన్నింటిని శ్వేతపత్రం రూపంలో విడుదల చేసి ప్రజలకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఇప్పటికే తాను స్పష్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గర్భాబు సత్తిబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్లా హరిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, చింత ఉమామహేశ్వరరావు, తూముల రమేష్, జనసేన పార్టీ నాయకులు మత్స పుండరీకం, జనసేన జాని పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణానికి హానికరం

**- టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి**



**టెక్కలి, జూలై 18 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులు మరియు వారి వెనుకన కూర్చున్న వారు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్. తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు గురువారం టెక్కలి పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణానికి హానికరం అని, అలాగే ప్రతి ద్విచక్ర వాహనదారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, హెల్మెట్ ధరించక పోవడం వలన తలకు తీవ్రమైన గాయాలు తగిలి మరణాలు సంభవిస్తున్నాయని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సదస్సులో ప్యానెల్ న్యాయ వాది పి.మధుబాబు, న్యాయవాది బి.గణపతి, టెక్కలి మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవ రావు, టెక్కలి టౌన్ ఎస్సై టి.వెంకటేశ్వరరావు, టెక్కలి ఎక్సైజ్ ఎస్సై కె.ఎస్.గణేష్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు రెడ్‌క్రాస్ పురస్కారాలు



**రాజాం, జూలై 18 ప్రభాతవార్త :**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాజాం శాఖ ద్వారా విస్తృతంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజాం రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు కొత్త సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్‌కు సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ మల్లార్పు నవీన్, రాష్ట్ర సొసైటీ వైస్‌చైర్మన్ పి.జగన్మోహన్ రావు చేతుల మీదుగా అవార్డుల ప్రధానం చేశారు. వారితో పాటు జిఎంఆర్ ఐటి, జిసిఎస్.ఆర్ నైరేడు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, జెడ్పీటీసీ బండి నరసింహులు, చిరంజీవి ఫ్యాన్స్ వావిలపల్లి చంద్రశేఖర్, గోక కొండలరావు, శాసపు రమేష్‌కుమార్ తదితరులు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

## నేడు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు రాక

**శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త :**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారని జిల్లాకలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.40 గంటలకు ఇచ్ఛాపురం చేరుకుని స్వేచ్ఛావతి అమ్మవారిని దర్శించుకుని, మున్సిపల్ కార్యాలయంలో 10.30 గంటలకు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కవిటి మండలంలోని రామయ్యపుట్టుగ చేరుకుని స్థానికులను కలుసుకుని మధ్యాహ్న భోజనం అనంతరం అక్కడి నుంచి టెక్కలి జూనియర్ కళాశాల మైదానానికి సాయంత్రం 4 గంటలకు చేరుకుని ర్యాలీలో పాల్గొంటారని అనంతరం రాత్రి 9 గంటలకు శ్రీకాకుళం నగరంలోని తన నివాసానికి చేరుకుంటారని తెలిపారు.

## నాయీబ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షునిగా రమణ



**రణస్థలం, జూలై 18 ప్రభాతవార్త :**

రణస్థలం మండలం నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా వివిఎన్ పురం గ్రామానికి చెందిన కొడమంచిలి రమణ, ఉపాధ్యక్షునిగా పైడిభీమవరానికి చెందిన కాలుకూరు లక్ష్మణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కార్యదర్శిగా కలపర్తి అప్పలకొండ, జాయింట్ సెక్రటరీగా ఇనపకుర్తి అప్పారావు, కోశాధికారిగా కాపరపు శ్రీను, జాయింట్ కోశాధికారిగా కొడమంచిలి శ్రీను ఎన్నికయ్యారు.

## రక్తదానంలో మొదటి స్థానంలో నిలిచిన గ్లో సంస్థ




**శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త :**

శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో ఇటీవల ఎన్‌టిఆర్ జయంతి రోజున జరిగిన బ్లడ్ డోనేషన్ క్యాంపులో పలాస నియోజకవర్గం గ్లో సంస్థ జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నందున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గ్లో సంస్థ తరపున ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై బహుమతి అందుకున్నారు.

### వరినారు ఎదుగుదలకు

## ద్రవ జీవామృతం ఎంతో ఉపయోగకరం



**కొత్తూరు, జూలై 18 ప్రభాతవార్త :**

వారినారు ఎదుగుదలకు ద్రవ జీవామృతం ఎంతో ఉపయోగపడుతుందని ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ అన్నారు. గురువారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ధనుంజయ అనే ఓ రైతుతో 200 లీటర్ల ద్రవజీవామృతం తయారీ చేయడం జరిగింది. ప్రస్తుతం వరి నారుమడులకు ఎదుగుదల లేనందున నారు పెరుగుదల కోసం ద్రవ జీవామృతం ఎంతగానో సహకరిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి ఐసిఆర్‌పిలు రమణమ్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## జిల్లా ప్రగతికి బాటలు వేస్తా..!

**- వేడాదిలో కె.ఆర్.స్టేడియం పనులు పూర్తి**

**- రహదారుల ప్రగతికి బాటలు - మూలపేటలో మినీ ఎయిర్‌పోర్ట్**

**- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త :**

పక్కా ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు ప్రకటించారు. జిల్లాలోని గ్రామాలన్నింటినీ ఐదేళ్ల వ్యవధిలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి స్వయం సమృద్ధిని సాధించే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం పునః నిర్మాణ పనులను ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి గురువారం ఉదయం లాంఛ నంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలిసి కొద్దిసేపు ఆర్‌అండ్‌బి క్రీడాశాఖ, కాంట్రాక్టర్‌లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏళ్ల తరబడి రెండు ప్రధాన సమస్యలు (స్టేడియం, శ్రీకాకుళం– ఆముదాలవలస రహదారి) ఎప్పుడు పరిష్కారం అవుతాయోనని గత ప్రభుత్వం మీద నమ్మకం లేక జిల్లా ప్రజానీకం దేవుడి మీద భారం వేసిందని, ఇప్పుడు వారి ఆశలు నెరవేరే రోజు వచ్చిందని అన్నారు. స్టేడియం పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కి రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని కోరామని, ఏడాదిలోపే పూర్తి చేసి ఇస్తామని అధికారుల సమక్షంలో హామీ లభించిందని అత్యవసరంగా రూ.కోటి నిధులు ఇచ్చామని కొత్త రోడ్డు జంక్షన్ నుంచి వాకలవలస వరకూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామన్నారు. ప్రజా ప్రయోజనమో లక్ష్యంగా పని చేస్తున్నామని, గత ఐదేళ్లలో వంశధార నుంచి చుక్క నీరు పలాస, వజ్రపుకొత్తూరులకు ఇవ్వలేక పోయారని, సిఎం చంద్రబాబు సారథ్యంలో మేము వచ్చీ రాగానే రూ.90 లక్షలతో 1.70 లక్షల ఎకరాలకు నీరివ్వడం ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. మూలపేటలో రైతులు, జిల్లాలోని మత్స్యకారుల సమస్యలు పరిష్కరించి, వలసలు నివారిస్తామని వివరించారు. జిల్లా తలసరి ఆదాయాన్ని పెంచి రాష్ట్రంలో నెంబర్‌వన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్‌అండ్‌బి ఎస్ఈ జాన్ సుధాకర్ డిఎస్డీఓ బి.శ్రీధర్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## వీరమరణం పొందిన మీకు జోహార్లు

**- సైనిక లాంఛనాలతో రాజేష్ అంత్యక్రియలు**

**- జవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ**

**- కొత్తపేట నుంచి భారీ ర్యాలీతో రాజేష్ పార్థివదేహం స్వగ్రామం తరలింపు**







**సంతబొమ్మాళి, జూలై 18 ప్రభాతవార్త :**

భారతదేశం కోసం అసువులు బాసిన వీరుడా నీకు జోహార్లు, భారతమాతకు జై అంటూ జేజేలు పలుకుతూ అశ్రు నయనాలతో వీర జవాన్ దొక్కరి రాజేష్ కన్నీటి వీడ్కోలు పలికారు. సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామంలో ఆర్మీ నాయక్ దొక్కరి రాజేష్ (25) అంత్యక్రియలు అధికార లాంఛనాలతో గురువారం నిర్వహించారు. జమ్మూ సరిహద్దు ప్రాంతంలో సోమవారం జరిగిన ఉగ్రవాదుల దాడిలో రాజేష్ వీరమరణం పొందిన విషయం తెల్సిందే. అక్కడ నుంచి రాజేష్ మృతదేహాన్ని జమ్మూ నుంచి న్యూఢిల్లీ అక్కడ నుంచి విశాఖపట్నం వరకు మృతదేహాన్ని విమానంలో ఆర్మీ అధికారులు తరలించారు. అక్కడ నుంచి ఆర్మీ అధికారులు ప్రత్యేక వాహనంలో తరలించగా కోటబొమ్మాళి మండలం కొత్తపేట నుంచి యువకులు చుట్టుప్రక్కల గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. వీరుడా నీకు వందనం..భారత్ మాతాకి జై అంటూ రాజేష్ మృతదేహాన్ని స్వగ్రామం చెట్ల తాండ్రకు తరలించారు. ప్రజల సందర్శనార్థం కొద్దిసేపు ఇంటి ఆవరణలో మృతదేహాన్ని ఉంచారు. కొడుకు మృతదేహాన్ని తల్లిదండ్రులు చిట్టివాడు, పార్వతి, మృతుడు తమ్ముడు మధుసూదనరావు, బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో గ్రామం విషాదంలో మునిగిపోయింది. ఆర్మీ ఎన్‌సిసి, పోలీస్ అధికారులు రాజేష్ మృతదేహంపై జాతీయ జెండాను కప్పి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం వీర మరణానికి గౌరవ సూచికగా మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి నివాళులు అర్పించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్‌కమల్, తహశీల్దార్ సత్యనారాయణలు చెట్ల తాండ్ర వెళ్లి వీరజవాన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మాజీ సైనిక సంఘ సభ్యులు కూడా నివాళులు అర్పించారు. అనంతరం కొడుకు మృతదేహానికి తండ్రి చిట్టివాడు తలకొరివి పెట్టి నిప్పటించారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, ఇతర అధికారులు, పెద్దఎత్తున యువకులు, చుట్టుప్రక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిక్కోలులో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ అకాడమి!

**కరణం మల్లేశ్వరితో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు స్నేహపూర్వక భేటి**





**శ్రీకాకుళం, జూలై 18 ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రపంచ స్థాయి వసతులు, సౌకర్యాలతో కూడిన అకాడమీ నిర్మించాలని, అందుకు ప్రభుత్వం తరపున శ్రీకాకుళంలో తగిన భూమిని, సదుపాయాలను ఏర్పాటు చేస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఒలింపిక్ పతక విజేత, శ్రీకాకుళం జిల్లా వాసి కరణం మల్లీశ్వరితో అన్నారు. ఢిల్లీలో గురువారం వారిరువురి మధ్య జరిగిన స్నేహపూర్వక భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత మహిళా అథ్లెట్‌గా చరిత్ర సృష్టించిన రోజులు తనకి ఇప్పటికీ గుర్తున్నాయని, తెలుగు వారి ఖ్యాతిని సిక్కోలు గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పిన కరణం మల్లీశ్వరి అంటే జిల్లా ప్రజలు ఎంతగానో ఆరాధిస్తారని రామ్మోహన్‌నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్శిటీ మొదటి వైస్ ఛాన్సలర్‌గా క్రీడాభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే నైపుణ్యాలున్న వారు తెలుగు రాష్ట్రాల్లో మెండుగా ఉన్నారని, వారిని గుర్తించి సానపడితే అద్భుతాలు సృష్టించవచ్చని ఈ సందర్భంగా కరణం మల్లీశ్వరి పేర్కొన్నారు. క్రీడల పట్ల రామ్మోహన్‌నాయుడుకు ఉన్న అసక్తిని, క్రీడాభివృద్ధికి కేంద్ర మంత్రిగా చేస్తున్న ఆలోచనలను ఆమె అభినందించారు. త్వరలోనే శ్రీకాకుళం వస్తానని, క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

19-7pg10exHMNWJQE-final.qxdo/p:19-7pg10exHMNWJQE-final.qxd 1/1/02 5:50 AM Page 1






## ప్రక్షాళన దిశగా పాక్

### వరల్డ్‌కప్ ఘోర ప్రదర్శనతో జట్టులో మార్పులు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో ఘోర ప్రదర్శనతో తీవ్ర అవమానాల పాలైన పాకిస్థాన్ జట్టుకు ఇప్పుడు మరో ఎదురు దెబ్బ ఎదురైంది. పాకిస్థాన్ క్రికెట్ జట్టును ప్రక్షాళన చేసే దిశగా పాక్ క్రికెట్ బోర్డు అడుగులు వేస్తోంది. ఇప్పటిక తమ జట్టు చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్, సెలక్టర్ అబ్దుల్ రజాక్‌పై వేటు వేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తదుపరి ఇప్పుడు జట్టు కెప్టెన్సీ మార్పుపై దృష్టి కేంద్రీకరించింది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు పాకిస్థాన్ జట్టు పగ్గాలను తిరిగి చేపట్టిన బాబర్ అజాం, మరోసారి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీలో జట్టును విజయవంతంగా నడిపించడంలో విఫల్యం చెందాడు. ఈ మెగా టోర్నీ గ్రూప్ స్టేజిలోనే పాక్ ఇంటి ముఖం పట్టింది. ఈ క్రమంలో బాబర్‌ను పాక్ కెప్టెన్సీ నుండి తప్పించాలని పాక్ దేశ మాజీ క్రికెటర్ల నుండి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలోకి తాజాగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సల్మాన్ ఒట్ చేరాడు. పరిమితి ఓవర్లలో పాకిస్థాన్ కెప్టెన్సీ స్టార్ బ్యాటర్ షాన్ మసూద్‌కు అప్పగించాలని ఒట్ ఆదేశ క్రికెట్ బోర్డుకు సూచించాడు కాగా మసూద్ ప్రస్తుతం టెస్టుల్లో పాక్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ కాస్త గందరగోళంలో కొట్టుమిట్లాడుతోంది. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నప్పటకీ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు. బాబర్‌కు కెప్టెన్సీ స్కిల్స్ పెద్దగా లేవు. ఫీల్డ్‌లో వ్యూహాలు రచించడంలో తరచూ విఫలమవుతున్నాడు. పాకిస్థాన్ తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి రావాలంటే జట్టు కెప్టెన్సీని మార్చడం ఒక్కటే మార్గమని చెబుతున్నారు.

# పతకాల వేటలో భారత్ రెజ్లర్స్

### ఒలింపిక్స్ 2008 నుండి పతకాల సందడి

**ఢిల్లీ:** త్వరలో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో రెజర్లు పతకాలను సాధించి పెడతారనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి కూడా మనకు రెజ్లింగ్స్‌తో కచ్చితంగా మెడల్స్ వస్తాయనే భారీ అంచనాలున్న క్రీడల్లో ఒకటిగా ఉంది. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో అమన్ సెహ్రావత్, వినేశ్ ఫోగట్, అంతిమ్ ఫంగల్, అన్షు మాలిక్, నిషా దహియా, రీతికా హుడాతో కూడిన ఆరుగురు రెజ్లర్లు పతకం సాధనకై పట్టుదలతో ఉన్నారు. మరోవైపు గత రెండేళ్లుగా భారత్ రెజ్లింగ్‌లో జరిగిన రచ్చ రెజ్లర్లకు మానసికంగా దెబ్బతీసిన నేపథ్యంలో బాక్సర్లు పతకాలను ఎంత వరకూ సాధిస్తారనేదానిపై ఒకింత అనుమానాలు కూడా ఉన్నాయి. ఇక ఈ ఒపింక్స్‌లో భారత్ నుండి కోటా దక్కించుకున్న ఏకైక పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ 50 కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో బరిలోకి దిగుతున్నాడు. గత ఒలింపిక్స్ మెడలిస్ట్ రవి దహియా స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు. సామర్థ్యం, ఓర్పు కలిగిన అమన్ ఆరు నిముషాల పాటు బౌట్‌లో నిలిచాడంటే అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు. అయితే వ్యూహాల అమలు, టెక్నిక్‌లో లోపంతో కాస్త ఇబ్బంది ఎదుర్కొంటుంటాడు. అలాగే భారత్ అత్యుత్తమ రెజ్లరలలో ఒకరిగా ఉండే వినేశ్ ఫోగట్ బలం ఆమె డిఫెన్స్‌తో పాటు, అంతే సమానంగా దూకుడుగా విరుచుకుపడే తత్వం ఉంది. ఈ ఏడాది ఆమె ఆశర్యకంగా తన బరువు విభాగాన్ని 53 కిలోల నుండి 50 కిలోలకు కుదించుకుంది. ఇది ఆమెకు పెద్ద సవాల్. గత ఏడాది రెజ్లర్ల పోరాటాన్ని ముందుండి నడిపించిన ఫోగట్‌కు తన కెరీర్ ముగింపు దశకు చేరుకుందన్న వార్తలు వినిపించినా, తర్వాత తనకు తాను మెరుగుపరచుకుని ఒలింపిక్స్ కోసం సిద్ధమైంది. అలాగే అన్షు మాలిక్ విషయానికి వస్తే జూనియర్ స్థాయిలో సంచలన విజయాలతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన తర్వాత దానిన్ని కొనసాగించ లేకపోయింది. గాయాలు ఆమెను తరచూ వేధించాయి. బౌట్ మొదలవగానే ప్రత్యర్థులపై దూకుడుగా అటాక్ చేయడం అన్షు బలం. అయితే ఒలింపిక్స్‌కు ముందే ఆమె భుజం గాయంతో బాధపడినట్లు ప్రచారం జరిగినా దాన్ని కొట్టిపారేసింది. ఇక ఫైర్ బ్రాండ్ రెజ్లర్‌గా గుర్తింపు దక్కించుకున్న యువ చిచ్చర పిడుగు అంతిమ్ ఫంగల్ భారత్ నుండి పారిస్ కోటా దక్కించుకున్న తలి రెజ్లర్. అంతిమ్ అతి పెద్ద బలం చుకుకుదనం,



ప్రత్యర్థుల పట్టు నుండి తేలికగా తప్పించుకోవడం, సహజ లక్షణమైన దూకుడు. అయితే గాయం కారణంగా ఆమె ఆసియా క్రీడలతో పాటు, గత ఏడాది ముగిసిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొన లేదు. అలాగే అంచనాలు లేకున్నా నిషా దహియా పారిస్ బెర్తును దక్కించుకుంది. నిషా దూకుడైన ఆట శైలికి పెట్టింది పేరు. బౌట్‌లో బెరుకు లేకుండా ఉండటం కలిసొచ్చిన అంశం.

అయితే భారీ ఈవెంట్స్‌లో మాత్రం నిలకడగా రాణించ లేకపోవడం బలహీనతగా చెప్పవచ్చు. బౌట్ మొదలైనప్పుడు దూకుడుగా ఉండే నిషా ఆ తర్వాత పట్టు కోల్పోతూ గతంలో చాలా మ్యాచ్‌లను చేజార్చుకుంది. బౌట్ చిరికి చేరుకునే సమయానికి ప్రత్యర్థికి పాయింట్లు సమర్పించుకుంటుంది. కాగా ప్రత్యర్థుల ఎత్తును చిత్తు చేస్తూ వారిని ఓడించడం మరో రెజ్లర్ రితికా హుడాకు వెన్నతో పెట్టిన విద్య. అనుభవజ్ఞులైన రెజ్లర్లను సైతం తన పట్టులో బంధిచేస్తుంది. పవర్, టెక్నిక్స్ పుష్కలంగా ఉన్న రితికాకు బౌట్ చివరి నిముషాల్లో పాయింట్లు సాధించే అలవాటు ఉంది.

# ప్రారంభానికి ముందే పారిస్ ఒలింపిక్స్ పోటీలు

**ఢిల్లీ:** ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్-2024లో సత్తా చాటేదుకు భారత్ సిద్ధమైంది. టోక్యో 2020 ఒలింపిక్స్‌తో పోలిస్తే ఈ సారి భారత్ మరిన్ని ఎక్కువ పతకాలను సాధిస్తుందనే ఆశాభావంతో ఉంది. టోక్యో 2020లో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం సహ ఏడు పతకాలతో భారత్ చారిత్రాత్మక మైలు రాయిని సాధించింది. ఇక భారత్ తరపున 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు.



పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పోటీల షెడ్యూల్‌ను తాజాగా ప్రకటించింది. ఈ నెల 26న అధికారికంగా ఒలింపిక్స్ ప్రారంభం కానున్నప్పటికీ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్లలో అర్చర్లు పోటీ పడటంతో భారత్ పోరు ఒక రోజు ముందుగానే ప్రారంభం కానుంది. ఈ నెల 25న అర్చరీ విభాగంలో మహిళ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్, పురుషుల వ్యక్తిగత ర్యాకింగ్ రౌండ్ ప్రారంభం కానుంది. 26వ తేదీన పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు, 27న హాకీలో భారత్-న్యూజిలాండ్ మధ్య పోటీ, అలాగే బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, పురుషుల డబుల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల డబుల్స్ గ్రూప్ స్టేజ్, బాక్సింగ్‌లో ప్రిలిమ్స్ రౌండ్ ఆఫ్ 32 రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స హీట్స్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫై, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మోడల్ మ్యాచ్‌లు, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫై, టేబుల్ టెన్నిస్‌లో పురుషుల, మహిళల సింగిల్స్ ప్రిలిమ్స్, రౌండ్ ఆఫ్ 64 టెన్నిస్-1 రౌండ్ మ్యాచ్‌లు-పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, 28వ తేదీన అర్చరీలో మహిళల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ, రోయింగ్‌లో పురుషుల సింగిల్ స్కల్స్ పెవెచేజ్ రౌండ్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఉమెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల ఫైనల్, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఉమెన్స్ ఫైనల్, స్విమ్మింగ్‌లో పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ హీట్స్, పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ సెమీ ఫైనల్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ హీట్స్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ సెమీ ఫైనల్, ఈనెల 29వ తేదీన అర్చరీ పురుషుల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ ఇలా అగస్టు 11వ తేదీ వరకూ వివిధ పోటీల్లో భారత్ పాల్గొన నుంది.




### ఐసిసి ఉమెన్స్ టి 20ల్లో..

## హార్మన్ ప్రీత్, షెఫాలి మెరుగైన ర్యాంకింగ్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత్ కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్, ఓపెనర్ షెఫాలీ వర్మ ర్యాంకులు మరింత మెరుగయ్యాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ టీ 20 ర్యాంకింగ్స్‌లో హార్మన్ ప్రీత్ 12వ స్థానానికి, షెఫాలీ వర్మ 15వ స్థానానికి చేరుకుంది. హార్మన్ ప్రీత్ కౌర్ 613 రేటింగ్ పాయింట్లు ఉండగా, మూడు స్థానాలు ఎగబాకి 12వ స్థానానికి చేరుకుంది. షెఫాలీ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 605 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కేర్, ఇంగ్లండ్‌కు చెందిన డానీ వ్యాట్‌లతో కలిసి షెఫాలీ 15వ స్థానంలో ఉంది. ఇక టీమిండియా మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన 5వ స్థానంలో కొనసాగుతోంది. టాప్-10 ర్యాంకుల్లో కేవలం టీమిండియా క్రీడాకారిణుల్లో స్మృతి మంధాన ఉన్నది. బౌలర్ల జాబితాలో వెటరన్ దీప్తి శర్మ 3వ స్థానంలో కొనసాగుతోంది. రాధా యాదవ్ 8 స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి, పూజా వస్త్రాకర్ 6 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంక్‌కు, శ్రేయాంక పాటిల్ 9 స్థానాలు ఎగబాకి 60వ ర్యాంక్‌కు చేరుకున్నది. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ సారా గ్లైన్ 768 పాయింట్లతో కెరీర్‌లో 2వ స్థానంలో ఉంది.

## వరల్డ్ కప్‌కు ఇంగ్లండ్ మహిళా టీమ్ రెడీ

### న్యూజిలాండ్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లిషు జట్టు




**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌జట్టు దుమ్ము రేపింది. సొంతగడ్డపై ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ఐదో టీ 20లోనూ విజయం సాధించింది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. తద్వారా 5-0తో వైట్ వాష్ చేసి ఇంగ్లండ్ సత్తా చాటింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆఖరి టీ20లో టాస్‌గెలిచిన న్యూజిలాండ్ మహిళా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. పర్యాటక జట్టు అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. హీదర్ నైట్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ 31 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన కారణంగా ఈ మేరకు స్కోరు చేయగలిగింది. మిగిలిన వాళ్లలో ఇలిస్ కాప్సీ 25 పరుగులు, చార్లీ డీన్ 24 పరుగులతో రాణించారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం లభించ లేదు ఓపెనర్లు సుజీ బేట్స 16 పరుగులు, జార్జియా ప్లిమర్ 8 పరుగులు చేసి విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ అమేలియా కెర్ 42 పరుగుల ఇన్నింగ్స్‌తో చక్కదిద్దగా, బ్రూక్ హాలిడే 25 పరుగులతో ఆమెకు సహకారం అందించింది. అయితే మిగిలిన వాళ్లెవరూ బ్యాట్ ఝుళిపించ లేకపోయారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులకే పరిమితమైన న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్ చేతిలో ఓడి క్వీన్‌స్వీప్‌నకు గురైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, సారా గ్లెన్ ప్లేయర్ ఆఫన ది సిరీస్ అవార్డును అందుకుంది. కాగా ఈ ఏడాది అక్టోబరు నెలలో బంగ్లాదేశ్ వేదికగా ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ టీ 20 వరల్డ్ కప్-2024 జరగనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌పై ఇలాంటి విజయం తమకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందిన ఇంగ్లండ్ జట్టు భావిస్తున్నట్లు ఈ సందర్భంగా కెప్టెన్ నైట్ పేర్కొంది. మెగా టోర్నీకి ముందు అజేయంగా నిలవాలని భావించామని, దూకుడైన ఆటతో ఆ కలను నెరవేర్చుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్‌కు సన్నాహకాల్లో భాగంగా ముందుగా తాము అబుదాబుకి వెళతామని, అక్కడి నుండి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొంది. కాగా గత నెల 26వ తేదీన ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ మహిళా జట్టు వన్డే సిరీస్‌ను కూడా 0-3తో ఆతిథ్య జట్టుకు కోల్పోయింది. అక్కడా కూడా వైట్‌వాష్ ఎదుర్కొంది.

# తగ్గనున్న కీలక వడ్డీరేట్లు!

**వాషింగ్టన్, జులై 18:** బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆగస్టు 1న బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీరేట్లలో కోత విదిస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రెండు శాతం దరిదాపుల్లో స్థిరంగా ఉంటున్న నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 2021 జులైలో బ్రిటన్‌లో చివరిసారిగా ద్రవ్యోల్బణం రెండుశాతంగా నమోదైంది. కానీ క్రమంగా అది పెరుగుతూ 2022 నాటికి 11 శాతానికి చేరింది. దాంతో కీలక వడ్డీరేట్లను పెంచుతూ వచ్చారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో క్రూడాయిల్ ధర పెరగడంతో వడ్డీరేట్లలో మార్పులు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ఖర్చులూ అధికమయ్యాయి. అయితే కొంతకాలం నుంచి క్రమంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతూ వస్తోంది. ప్రస్తుతం బ్రిటన్ ద్రవ్యోల్బణం 2శాతానికి దరిదాపుల్లోకి రావడంతో ఆగస్టు 1న వడ్డీరేట్లను తగ్గిస్తారని నిపుణులు భావిస్తున్నారు. బ్రిటన్‌లో 5.25శాతం వడ్డీరేటు ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు చైర్మన్ జెరోమ్ ఫావెల్ మీడియాతో మాట్లాడుతూ, యుఎస్‌లో కీలకవడ్డీరేట్లను పెంచే పరిస్థితులు కనిపిం చడం లేదన్నారు. అయితే తగ్గిస్తారా? అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వడ్డీ రేట్లను తగ్గించాలంటే మరికొన్ని నివేదికలు అవసరమన్నారు. జులైలో 30-31న జరిగే ఫెడ్ సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని మార్కెట్ భావిస్తుంది.



# తెలంగాణలో విన్‌ఫాస్ట్ కంపెనీ పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, జులై 18:** తెలంగాణలో పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. అనేక సంస్థలతో చర్చలు జరుపుతోంది. సిఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటన సందర్భంగా పలు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. ఆ తర్వాత కూడా చాలా కంపెనీలతో ప్రభుత్వం చర్యలు జరుపుతోంది. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆసక్తి చూపుతోంది. బుధవారం తెలంగాణ సెక్రటేరి యట్‌లో విన్‌ఫాస్ట్ కంపెనీ భారత సిఇఒ ఫామ్ సాన్హ చౌ నేతృత్వం లోని ప్రతినిధుల బృందం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశం అయింది. హైదరాబాద్‌లో పెట్టుబడులపై వారు చర్చించారు. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, అర్బన్ మొబిలిటీలో సొల్యూషన్స్, భవిష్యత్‌లో నగరాల అభివృద్ధిపై



మంత్రి వారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని శ్రీధర్ బాబు అన్నారు. వచ్చే 15 యేళ్లలో తెలంగాణ జనాభాలో సగం జనాభాకు హైదరాబాద్ నిలయంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడా నికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వ సనీయమైన భాగస్వాముల కోసం చూస్తున్నట్లు చెప్పారు. తాము హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు విన్‌ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. విన్‌ఫాస్ట్ ఇటీవలే తమిళనాడు లో ఎలక్ట్రిక్‌వాహనాల ఉత్పత్తి సంస్థను రూ.4వేల కోట్ల పెట్టుబడులతో ప్రారంభించిన విషయం విదితమే. తదుపరి విస్తరణలో భాగంగా తెలంగాణపై సంస్థ దృష్టిసా రించింది.

# 'నజారా'కు రూ.1,120 కోట్ల నోటీసులు!

**ముంబై, జులై 18:** ఇప్పటికే జిఎస్‌టి విధింపుతో గేమింగ్ కంపెనీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా నజారా టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రెండు అనుబంధ సంస్థలు నోటీసులు అందుకున్నాయి. రూ.1,120 కోట్ల జిఎస్‌టి బకాయిల చెల్లింపునకు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జిఎస్‌టి డిమాండ్ నోటీసును స్వీకరించడం గురించి కంపెనీ తెలియ చేసింది. తమ రెండు అనుబంధ సంస్థలైన ఓపెన్ ప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హాలాప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమి టెడ్‌లకు ఈ నోటీసు అందిందని కంపెనీ తెలిపింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇతో రెగ్యులేటరీ ఫైలింగ్‌లలో, కంపెనీ తన అనుబంధ సంస్థ ఓపెన్‌ప్లే టెక్నాలజీస్ 2017-18 నుంచి 2022-23 కాలానికి సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, కోల్‌కతా నుంచి 845.72 కోట్ల రూపా యల జిఎస్‌టి రీఫండ్‌ను అందుకుంది. కంపెనీకి చెందిన ఇతర అనుబంధ సంస్థ హాలాప్లే టెక్నాలజీస్ కూడా అదే కాలానికి రూ.274.21 కోట్ల జిఎస్‌టి బకాయిల కోసం కోల్‌కతాలోని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ నుంచి నోటీసును అందుకుంది. రెండు అనుబంధ సంస్థలు తమ న్యాయ సలహాదారులు, పన్ను సలహాదారులతో భవిష్యత్తు చర్యలకు సంబంధించి నోటీసుపై చర్చిస్తున్నాయని కంపెనీ తన బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలిపింది.




# ఆర్థికవృద్ధికి మేక్ ఇన్ ఇండియా..

**న్యూఢిల్లీ, జులై 18:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మేక్ ఇన్ ఇండియా చొరవ అనన్య సామన్యమని, ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. స్థానిక ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎలా ప్రభావం చూపుతున్నాయో అని చెప్పే విషయాన్ని మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీనిని మోడీ రీ పోస్ట్ చేశారు. మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో ఫోటో షేర్ చేస్తూ, లోకల్ క్రాఫ్ట్ నుంచి గ్లోబల్ ఇంపాక్ట్ వరకు మేడ్ ఇన్ ఇండియా సక్సెస్ స్టోరీ అని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తులు అద్భుతమైన ఆదరణ పొందుతున్నాయి. సైకిల్స్ నుంచి డిజిటల్ చెల్లింపుల వరకు ఇండియా వేగంగా దూసుకెళ్తోంది అంటూ ట్వీట్ చేసింది. మేక్ ఇన్ ఇండియా అనేది భారతదేశంలో ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి, సమీకరించడానికి పెట్టుబడులను ప్రోత్సహించడానికి కంపెనీలను రూపొందించడానికి, ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే ప్రారంభమైన ఓ చొరవ. ఈ కార్యక్రమం ఉద్యోగ కల్ప, నైపుణ్య పెరుగుదల కోసం 25 ఆర్థిక రంగాలను లక్ష్యంగా చేసుకుంది. అంతే కాకుండా భారతదేశాన్ని ప్రపంచ రూపకల్పన, ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రారంభమైంది. 2014లో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా తయారీ రంగం వృద్ధిరేటును సంవత్సరానికి 12 శాతం నుంచి 14శాతానికి పెంచడం. 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో మిలియన్ల అదనపు ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడం వంటి వాటిని లక్ష్యంగా పెట్టుకుంది. అనుకున్న విధంగానే తయారీ రంగంలో భారత్‌వేగంగా దూసుకుపోతోంది. దీన్ని మోడీ ప్రశంసించారు. ఒకప్పుడు ఇండియా 80శాతం మొబైల్ ఫోన్లను ఇతర దేశాల నుంచి దిగుతి చేసుకునేది. ఇప్పుడు 99.9శాతం మన దేశంలోనే తయారవుతున్నాయి. యూకే, ఆస్ట్రేలియా, ఇటలీ, సౌత్ ఆఫ్రికా మొదలైన దేశాలకు మేడ్ ఇన్ ఇండియా ఫోన్స్ ఎగుమతి అవుతున్నాయి. రక్షణ రంగాలకు సంబంధించిన ఉత్పత్తులు, స్పేస్, ఎలక్ట్రిక్ వెహికల్ సెక్టార్, సెమీ కండక్టర్ మొదలైన రంగాలలో గణనీయమైన పెట్టుబడులు సమకూరుతున్నాయి. బీహార్ రాష్ట్రంలో తయారైన బూట్లు, రష్యన్ ఆర్మీ ఉపయోగిస్తోంది. ఇది కూడా మేక్ ఇన్ ఇండియా చొరవతో భాగమే. గతేడాది బీహార్ ఏకంగా 10 లక్షల కంటే ఎక్కువ జతల బూట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.